fb.com/vaartha

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

నిజామాబాద్

29-12-2024 ఆదివారం
సంపుటి: 30 సంచిక: 331
పేజీలు: 8+4 వెల: 8.00

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

epaper.vaartha.com WWW.VAARTHA.COM



# కెటిఆర్‌కు ఇడి నోటీసులు

## జనవరి 7న విచారణకు రావాలని ఆదేశం

### ఫార్ములా' కేసులో అర్వింద్, బిఎల్ఎన్‌కు కూడా నోటీసులు జారీ.. 2, 3న వారి విచారణ

**హైదరాబాద్, డిసెంబర్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈకార్ రేసు కేసులో శనివారం మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఉద ంతంలో మనీలాండరింగ్, ఫెమా సెక్షన్ల కింద నేరుగా కేసు నమోదు చేసిన ఈడీ దీనికి సంబంధించి మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేత కెటిఆర్ సహాసీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్ హెచ్ఎండిఎ విశ్రాంత అధికారి బిఎల్ఎన్ రెడ్డిలకు నోటీసులు జారీ చేసింది. ఇందులో జనవరి ఏడవ తేదీన కెటిఆర్, రెండవ తేదీన అర్వింద్ కుమార్, 3వ తేదీన బిఎల్ఎన్ రెడ్డిలు విచారణకు రావాలని ఈడీ అధికారులు ఆదేశించారు. మరోవైపు ఫార్ములా ఈకార్ రేసు కేసుకు సంబంధించి తమ విచారణలో వెలుగుచూసిన అన్ని వివరాలను ఎసిబి అధికారులు ఈడీ అధికారులకు శనివారం అందజేశారు. రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫార్ములా ఈ కార్ రేసు కేసుపై ఓవైపు ఎసిబి విచారణ సాగుతుండగానే దీనిపై ఈడీ >>2

## రేపు ప్రత్యేక అసెంబ్లీ భేటీ: మన్మోహన్‌కు సంతాపం 2



2

**నితీశ్‌రెడ్డి సిక్సర్ల రికార్డు..**
ఆస్ట్రేలియాలో అదరగొట్టిన తొలి తెలుగు బ్యాటర్..




శనివారం న్యూఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో మన్మోహన్ పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి

# మన్మోహన్‌కు కన్నీటి వీడ్కోలు

న్యూఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు 2




ఎఐసిసి కార్యాలయంలో మన్మోహన్‌కు నివాళులర్పిస్తున్న సోనియా, ఖర్గే తదితరులు


మన్మోహన్ పాడె మోస్తున్న రాహుల్ గాంధీ

# మన్మోహన్‌కు కన్నీటి వీడ్కోలు

## న్యూఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

### కడసారి భౌతికకాయాన్ని దర్శించి నివాళులర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు, ఖర్గే, సోనియా, రాహుల్, సిఎం రేవంత్ తదితర ప్రముఖ నేతలు

### భూటాన్ రాజు వాంగ్చుక్, మారిషస్ విదేశాంగ మంత్రి తదితర విదేశీ ప్రముఖులు హాజరు

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పార్థివదేహానికి లక్షలాది మంది కన్నీటి వీడ్కోలు మధ్య అంత్యక్రియలు ముగిశాయి. ఎఐసిసి ప్రధాన కార్యాలయం నుంచి ఆర్మీ ఫిరంగిరైలులో పార్థివదేహాన్ని ఉంచిన అంతిమయాత్ర ఊరేగింపుగా సాగిన తర్వాత ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ అధికార లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. మన్మోహన్‌సింగ్ చితికి ఆయన పెద్ద కుమార్తె ఉపిందం సింగ్ నిప్పంటించారు. మన్మోహన్‌సింగ్‌ను గురుతుల్యుడుగా భావించే కాంగ్రెస్ ఎంపి రాహుల్ పాడె మోశారు. రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, జెపి నడ్డా, కిరణ్‌రిజిజు, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా హాజరై మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు తుది వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. ఆ సమయంలో మూడు సైన్యాలు మాజీ ప్రధానికి సెల్యూట్ చేశాయి. ఈ క్రమంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పార్థివదేహాన్ని త్రివర్ణ పతాకంతో కప్పి ఉంచారు. అంత్యక్రియలకు ఢిల్లీ సిఎం ఆతిశీ, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, బిఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్, మారిషస్ విదేశాంగమంత్రి, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు సందర్శనార్థం శనివారం ఉదయం ఎఐసిసి ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్, సోనియా, ప్రియాంకగాంధీ, తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, ఎంపి మల్లు రవి తదితరులు నివాళులర్పించారు. తర్వాత అక్కడి నుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ సమయంలో రాహుల్.. మన్మోహన్ కుటుంబం వెన్నంటే ఉన్నారు. 92 యేళ్ల మన్మోహన్ అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటి వద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆస్పత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్లపాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందుఆర్‌బిఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పివి నరసింహారావుహయాంలోఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు.

**అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంతాపం..**

అంతకుముందు మన్మోహన్‌సింగ్ మరణానికి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్‌సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ మేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.

# రేపు ప్రత్యేక అసెంబ్లీ భేటీ: మన్మోహన్‌కు సంతాపం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు28:** ఈనెల 30వ తేదీన తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కానుంది. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ మృతికి శాసనసభ సంతాపం తెలపనుంది. ఆయన మృతికి ఏడు రోజులు సంతాప దినాలు జరపనున్నట్లు కేంద్రం ప్రకటించిన సంగత తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం కూడా 7రోజుల పాటు సంతాపదినాలు ప్రకటించింది. ఈ క్రమంలో సోమవారం ఉదయం 10 గంటలకు శాసనసభ ప్రత్యేక సమావేశం కానుంది. ఈసందర్భంగా సభ్యులందరూ మన్మోహన్‌సింగ్ కు నివాళులర్పించనున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యేలకు అధికారులు సమాచారం పంపించినట్లు తెలుస్తోంది. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ గురువారం రాత్రి తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే. భారత దేశానికి 10 ఏళ్ల పాటు ప్రధానిగా పనిచేసిన డాక్టర్ మన్మోహన్‌సింగ్‌కు వయస్సు 92 ఏళ్లు, ప్రధాని మోడీ, రాహుల్‌గాంధీ, హోం మంత్రి అమిత్‌షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,. ఇతర నేతలు, బంధువులు ఆయనకు నివాళులు అర్పించారు. కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో మన్మోహన్‌సింగ్‌కు నివాళులు అర్పించారు. ప్రభుత్వ లాంఛనాలతో సిక్కు సంప్రదాయాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 28/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 539295
2nd Prize Rs.7000/- 87356
3rd Prize Rs.3500/-
36020 43097 43458 53659 57872
59876 64967 67835 78321 99806
4th Prize Rs.200/-
1257 1448 1709 2365 3022
3313 4120 4776 4876 7242
5th Prize Rs.100/-
0529 0700 1347 2155 3244
4008 4612 5406 7451 7723
6th Prize Rs.50/-
0106 1930 3847 5793 7307 8782
0322 2000 3881 5890 7459 8783
0481 2049 3906 6265 7540 8902
0629 2126 3935 6308 7690 8911
0680 2226 4001 6313 7696 8963
0745 2396 4081 6497 7721 9067
0759 2448 4242 6517 7804 9107
0841 2620 4402 6549 7853 9215
0907 2667 4716 6582 7894 9416
0933 2693 4947 6594 8047 9457
0954 2770 5254 6641 8066 9542
1096 3224 5275 6748 8135 9621
1178 3483 5319 6915 8379 9771
1364 3489 5390 6991 8407 9778
1658 3522 5416 7066 8505 9885
1774 3641 5494 7097 8670
1908 3724 5618 7190 8700

SINGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 893644
2nd Prize Rs.7000/- 60152
3rd Prize Rs.3500/-
01019 23961 35313 54708 61616
70069 75408 87257 89014 93318
4th Prize Rs.200/-
0027 0960 1004 1718 2213
3403 4897 7052 8078 8444
5th Prize Rs.100/-
0881 4118 4409 5464 5590
7136 7994 8038 8099 9319
6th Prize Rs.50/-
0126 1892 3372 5033 6391 8527
0147 2058 3467 5108 6590 8543
0174 2075 3659 5138 6602 8551
0350 2108 3807 5477 6903 8569
0448 2114 3906 5508 7039 8790
0718 2151 3942 5703 7151 9104
0749 2329 4053 5715 7490 9130
0783 2340 4176 5742 7686 9237
0847 2363 4198 5888 7747 9331
0917 2472 4209 5908 7757 9368
0984 2743 4251 5935 7786 9732
1013 3023 4432 5971 7871 9733
1027 3026 4470 6045 7977 9824
1028 3072 4608 6262 7986 9934
1416 3240 4721 6331 8207 9944
1480 3339 4727 6338 8320
1675 3345 4731 6343 8333

DEAR SERIES Dr No:26
1st Prize Rs.100000/- 982690
2nd Prize Rs.7000/- 10764
3rd Prize Rs.3500/-
01293 09616 15369 39233 64204
67663 71620 81118 81396 88789
4th Prize Rs.200/-
0411 1587 1843 2992 3103
3217 3663 3869 4782 8957
5th Prize Rs.100/-
1067 4360 5215 5519 6702
7042 8005 8094 8175 9542
6th Prize Rs.50/-
0049 1666 3274 4777 7062 9081
0141 1757 3345 5043 7126 9119
0150 1821 3376 5044 7188 9144
0400 1936 3404 5259 7457 9207
0550 1962 3443 5329 7707 9369
0662 2044 3552 5454 7734 9379
0737 2598 3691 5502 7757 9410
0791 2630 3704 5666 7793 9493
0849 2646 3814 5902 7896 9509
0928 2772 3890 5986 7915 9655
1070 2927 3942 5996 8406 9660
1122 3039 3970 6017 8532 9770
1141 3047 3974 6058 8640 9826
1261 3054 4197 6092 8660 9852
1391 3099 4271 6207 8771 9943
1414 3143 4533 6332 8828
1465 3224 4598 6780 9041

THANGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 378175
2nd Prize Rs.7000/- 77153
3rd Prize Rs.3500/-
35162 38039 39686 46896 55732
72162 86552 92344 94653 97166
4th Prize Rs.200/-
0777 2110 2705 5444 6467
7155 7434 8285 8388 8438
5th Prize Rs.100/-
0565 1792 3295 3520 5103
5489 5826 6048 9058 9146
6th Prize Rs.50/-
0141 2174 3749 5120 6369 8073
0161 2184 3781 5171 6378 8219
0193 2198 3794 5370 6398 8327
0389 2384 3974 5425 6419 8348
0593 2394 4060 5448 6572 8489
0747 2407 4079 5556 6671 8647
0801 2410 4146 5647 6702 8917
0850 2564 4306 5664 6951 8962
1073 2751 4316 5894 7061 9011
1298 2921 4323 5918 7226 9328
1343 2943 4450 5942 7351 9359
1553 3036 4542 6003 7369 9685
1726 3344 4680 6028 7480 9691
1810 3434 4729 6079 7534 9789
1937 3473 4886 6151 7569 9923
1956 3524 4983 6258 7841
2142 3592 4992 6363 7878

KUIL SERIES Dr No:26
1st Prize Rs.100000/- 512139
2nd Prize Rs.7000/- 45792
3rd Prize Rs.3500/-
18231 26859 31383 36010 46575
46779 48671 69051 75624 98514
4th Prize Rs.200/-
0096 0905 1723 3117 5465
5524 6582 7655 9224 9717
5th Prize Rs.100/-
0766 1871 3751 3937 4457
5126 5533 6188 7979 9387
6th Prize Rs.50/-
0093 1575 3520 4550 6116 8726
0246 1623 3528 4678 6282 8942
0278 1773 3601 4791 6392 8958
0305 1799 3669 4811 6485 9152
0365 1980 3758 4872 6684 9296
0491 2030 3903 5057 6919 9392
0666 2445 4022 5069 6953 9511
0791 2588 4057 5108 7166 9544
0804 2631 4071 5129 7654 9618
0839 2971 4203 5221 7901 9668
1115 2991 4278 5320 7983 9710
1138 2993 4299 5479 8079 9756
1207 3126 4381 5799 8125 9771
1314 3226 4435 5821 8161 9808
1330 3345 4495 5891 8238 9849
1458 3396 4542 5927 8473
1540 3482 4548 6049 8537

ROSA SERIES Dr No:26
1st Prize Rs.100000/- 477333
2nd Prize Rs.7000/- 56917
3rd Prize Rs.3500/-
15954 18628 22083 28468 41180
57990 77448 83632 92976 97142
4th Prize Rs.200/-
0073 0541 0792 1905 2679
2735 2783 4387 4598 7605
5th Prize Rs.100/-
1046 1910 2042 2250 2935
5979 6153 6910 7552 9680
6th Prize Rs.50/-
0042 2091 3202 4792 6995 9016
0489 2125 3436 4811 7020 9084
0538 2320 3587 5056 7091 9192
0691 2469 3597 5060 7137 9349
0754 2472 3648 5130 7145 9374
0939 2492 3651 5221 7253 9390
1089 2552 3696 5351 7449 9440
1144 2576 3710 5552 7510 9445
1198 2695 3749 5924 7683 9527
1333 2720 3975 6002 7776 9762
1341 2846 3988 6199 8056 9796
1343 2857 4318 6628 8125 9816
1534 2886 4345 6657 8346 9821
1731 2924 4401 6706 8403 9885
1739 2982 4545 6840 8780 9918
1918 3069 4567 6948 8956
2063 3107 4694 6991 8986

ABBLE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 764302
2nd Prize Rs.7000/- 15646
3rd Prize Rs.3500/-
03246 03508 18933 27511 31797
41157 49586 57450 65959 72110
4th Prize Rs.200/-
1750 2886 3087 3412 3902
5517 6383 6611 8612 9441
5th Prize Rs.100/-
0095 0588 2997 3065 5302
5363 7121 8707 9069 9639
6th Prize Rs.50/-
0487 2275 3363 5561 7128 8941
0511 2383 3469 5648 7182 8945
0708 2534 3772 5758 7467 8980
0840 2548 4091 5798 7486 9088
0969 2670 4214 5824 7519 9156
1064 2752 4323 5842 7647 9176
1092 2783 4329 5915 7939 9204
1146 2826 4355 6005 7983 9385
1281 2827 4434 6159 8170 9424
1346 2862 4609 6309 8184 9685
1466 2869 4680 6617 8209 9757
1541 2957 4748 6643 8279 9839
1605 2970 4773 6769 8565 9900
1653 3031 4790 6848 8646 9908
1762 3139 4817 6914 8752 9974
2218 3225 4933 6958 8861
2225 3357 5052 7102 8915

NALLANERAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 635760
2nd Prize Rs.7000/- 59686
3rd Prize Rs.3500/-
02649 19916 20642 66019 68711
70335 71107 71862 72961 94872
4th Prize Rs.200/-
2623 2906 3126 4452 5114
5278 6380 7523 8212 8775
5th Prize Rs.100/-
0914 1725 1792 2077 3748
5881 6618 7550 8666 9066
6th Prize Rs.50/-
0358 2003 3957 5038 6621 8466
0378 2033 3983 5096 6716 8720
0632 2087 4015 5154 6747 8758
0688 2207 4038 5169 6907 8891
0702 2226 4075 5449 6946 9068
0741 2291 4154 5557 6962 9140
0743 2348 4231 5568 6993 9158
0847 2442 4429 5755 7131 9302
0956 2630 4581 5799 7426 9539
1003 2941 4738 5858 7499 9728
1157 2976 4792 5950 7560 9761
1293 2991 4861 6014 7692 9852
1312 3080 4867 6486 7850 9971
1390 3113 4881 6501 7856 9984
1453 3253 4897 6520 7936 9987
1822 3449 4924 6529 8300
1852 3722 5014 6619 8336

KUMARAN SERIES Dr No:26
1st Prize Rs.100000/- 824939
2nd Prize Rs.7000/- 52816
3rd Prize Rs.3500/-
42573 43550 56383 56865 58362
62376 64854 73337 84817 93462
4th Prize Rs.200/-
1703 1708 2972 4225 5465
5979 8015 8266 8740 8971
5th Prize Rs.100/-
1276 3016 4641 6851 7566
7846 9022 9427 9766 9891
6th Prize Rs.50/-
0208 1269 2413 4921 6663 8466
0212 1454 2627 4928 6911 8709
0299 1469 2817 4982 6980 8823
0373 1504 3079 5012 7148 8899
0605 1564 3117 5088 7189 8929
0633 1668 3254 5215 7207 8951
0761 1679 3372 5336 7398 8970
0899 1797 3525 5368 7433 8979
0921 1825 3599 5445 7444 9273
0937 2043 3799 5803 7521 9366
0945 2070 4139 5934 7775 9437
1016 2073 4150 5971 7798 9473
1062 2099 4712 6223 7860 9529
1118 2217 4734 6380 8038 9621
1211 2241 4792 6390 8133 9947
1229 2285 4805 6636 8253
1240 2405 4919 6657 8389

VISHNU SERIES Dr No:26
1st Prize Rs.100000/- 136798
2nd Prize Rs.7000/- 48252
3rd Prize Rs.3500/-
10398 27423 28094 28474 30534
30535 49815 68873 79472 85548
4th Prize Rs.200/-
0889 3129 4270 4423 4781
4907 5202 5833 5948 8343
5th Prize Rs.100/-
1714 2232 4594 5792 6623
6975 8280 8296 8560 9642
6th Prize Rs.50/-
0240 2109 3896 5409 7284 8583
0337 2144 4017 5442 7364 8783
0338 2216 4075 5589 7383 8832
0543 2245 4137 5699 7421 8835
0710 2289 4208 5719 7467 8880
1237 2424 4297 5728 7478 8948
1362 2507 4347 6015 7509 8980
1431 2672 4852 6130 7566 9223
1448 2741 4878 6386 7683 9279
1494 2799 4969 6392 7727 9355
1509 2915 4990 6420 7942 9384
1575 3108 5175 6589 8062 9438
1577 3332 5196 6590 8097 9519
1719 3485 5216 6789 8105 9783
1760 3531 5286 6826 8150 9801
1923 3589 5333 6927 8154
1972 3731 5381 7116 8430

SWARNALAXMI SERIES Dr No:26
1st Prize Rs.100000/- 527319
2nd Prize Rs.7000/- 62434
3rd Prize Rs.3500/-
16474 27485 38256 49195 51133
51516 62190 73166 84504 95202
4th Prize Rs.200/-
0048 1773 4117 5547 5740
5858 6884 7505 7685 7698
5th Prize Rs.100/-
0933 0975 1542 2391 3018
4926 5685 6946 8729 8866
6th Prize Rs.50/-
0003 1718 3570 5428 7384 8493
0058 1858 3716 5702 7467 8549
0210 1986 3753 5741 7563 8603
0338 2002 3764 5778 7579 8682
0394 2044 3774 6172 7599 9188
0462 2221 3899 6289 7647 9237
0464 2403 3932 6480 7711 9278
0519 2427 3942 6655 8094 9284
0579 2475 4013 6694 8109 9330
0640 2485 4067 6755 8111 9430
0757 2592 4074 6855 8187 9450
0773 2758 4105 6956 8210 9593
0811 2846 4904 6975 8311 9675
1005 2964 5010 7008 8329 9796
1197 2987 5197 7020 8360 9862
1400 3111 5214 7153 8401
1539 3186 5384 7237 8434

LION SERIES Dr No:26
1st Prize Rs.100000/- 237858
2nd Prize Rs.7000/- 72729
3rd Prize Rs.3500/-
15308 26901 37334 48525 48874
59429 61430 61911 72346 83379
4th Prize Rs.200/-
1243 1728 4398 5690 6001
6540 7184 7528 8702 8830
5th Prize Rs.100/-
0223 0934 1636 3836 4329
4591 5222 6576 8196 9474
6th Prize Rs.50/-
0187 2427 3522 4627 6767 8782
0351 2592 3526 4650 6793 8783
0398 2627 3599 4922 6863 8804
0560 2633 3631 5152 6898 8844
0607 2658 3640 5160 6955 8917
0823 2670 3689 5301 7272 9454
0875 2979 3863 5313 7296 9517
0939 2988 3891 6085 7415 9560
1051 3158 3952 6096 7443 9634
1212 3204 4036 6098 7502 9659
1353 3254 4117 6105 7670 9689
1626 3267 4156 6131 8016 9732
1679 3297 4159 6224 8071 9780
1797 3405 4344 6501 8290 9878
2079 3417 4400 6579 8556 9953
2185 3445 4482 6731 8562
2360 3457 4565 6742 8563

# కెటిఆర్‌కు ఇడి నోటీసులు

>> అధికారులు స్పీడు పెంచారు. మొద ట దీనిపై ఎసిబి అధికారులు కేసు నమోదు చేయడం తెలిసిందే. ఇందులో నిందితులుగా కెటిఆర్, అర్వింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డిలను ఎసిబి చేర్చింది. వీరిపై అవి నీతి నిరోధక చట్టంలోని 13 (1) (ఎ), 13 (2), బిఎన్ఎస్ సెక్షన్ 409, 120 బి సెక్షన్ల కింద కేసు నమోదు చేసింది. ఇక ఈ కేసులో ఈ కేసులో నాటి మంత్రి కెటి ఆర్‌పై ఎసిబి తీవ్రమైన అభియోగాలు మోపింది. కేబినెట్‌తో పాటు ఆర్థిక శాఖ అనుమతి లేకుండా 55 కోట్ల రూపాయలను చెల్లించడం. ఇందులో 45 కోట్ల రూపాయ లను విదేశీ సంస్థకు విదేశీ కరెన్సీ రూపంలో చెల్లించడం వల్ల ప్రజాధనం దుర్వినియోగం అయ్యింది. కేవలం మౌఖిక ఆదేశాల ప్రకారం ఆర్‌బిఐ నిబంధనలను పాటిం చకుండా నగదును బదిలీ చేశారని, దీనివల్ల హెచ్ఎండిఎకు మరో ఎనిమిది కోట్ల రూపాయలు నష్టం వాటిల్లింది. ఇక హెచ్ఎండిఎ నాటి బాస్‌గా వున్న సీనియర్ ఐఎ ఎస్ అధికారి అర్వింద్ కుమార్, విశ్రాంత ఈఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డిలు రూల్ బుక్‌ను అమలు చేయకుండా కెటిఆర్ చెప్పినదానికి గుడ్డిగా సంతకం పెట్టారని ఎసిబి అభియోగాలు మోపింది. ఈ కేసులో ఫిర్యాదిదారుగా వున్న సీనియర్ ఐఎఎస్ అధికారి మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ దానకిషోర్ వాంగ్మూలాన్ని ఎసిబి అధికారులు ఇది వరకే నమోదు చేశారు. దాన కిషోర్ వాంగ్మూలం తరువాత కెటిఆర్ సహా అర్వింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డిలను విచారించేందుకు ఓవైపు ఎసిబి సన్నాహాలు చేస్తుండ గా శనివారం అనూహ్యంగా ఈడీ రంగంలో దిగి కెటిఆర్. అర్వింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డిలకు నోటీసులు ఇచ్చి విచారణకు రావాలని కోరింది. ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించిన కేసులో హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో గల ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు నుంచి బ్రిటన్‌లోని ప్రైవేటు సంస్థకు జరిగిన 45 కోట్ల రూపా యల విదేశీ కరెన్సీ అంతా అడ్డగోలుగా జరిగిందని ఈడీ విచారణలో ఇదివరకే తేలింది. ఇదే విషయాన్ని ఎసిబి సైతం తేల్చడం తెలిసిందే. ఇదంతా మనీలాండరింగ్, ఫెమా ఉల్లంఘటన చట్టం కిందకు వస్తుందని ఈడీ నిర్ధారించింది. ఆర్‌బిఐ నిబంధనలకు విరుద్దంగా జరిగిన విదేశీ కరెన్సీ చెల్లింపులు కచ్చితంగా పిఎంఎల్ఎ (మనీలాం డరింగ్ చట్టం ఉల్లంఘన) ఫెమా ఉల్లంఘన కిందకు వస్తుందని ఈడీ నిర్ధారించింది. ఫార్ములా ఈ కార్ రేసులో అక్రమాలు జరిగాయని. ఈ గోల్‌మాల్‌లో 55 కోట్ల రూపాయల చెల్లింపులు జరగగా మరో 545 కోట్ల రూపాయల చెల్లింపులు జరగాల్సి వుందని ఎసిబి గుర్తించగా ఈ వివరాలను ఎసిబి అధికారులు ఈడీ అధికారులకు సమర్పించారు. దీంతో పాటు ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు జరిగిన విచారణలో వెలుగుచూసిన అంశాలను కూడా ఎసిబి అధికారులు ఈడీకి అందించారు. ఈ వివరాల ఆధారంగానే ఈడీ అధికారులు కెటిఆర్, అర్వింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డిలకు నోటీసులు ఇచ్చినట్లు తెలిసింది.

# సచివాలయ సమీపంలో మన్మోహన్ విగ్రహం?

## కొత్త పథకానికి ఆయన పేరు పెట్టాలని యోచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు28:** దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు స్మృతిగా తెలంగాణ సచివాలయం సమీపంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రేవంత్‌రెడ్డి సర్కార్ భావిస్తున్నట్లు సమాచారం. ఆయన విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు కొత్త పథకానికి ఆయన పేరు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలో జరిగిన అంత్యక్రియలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, పొన్నం ప్రభాకర్ తదితరులు హాజరయ్యారు. వారంతా తిరిగి హైదరాబాద్‌కు వచ్చేశారు. కాగా, మన్మోహన్ మృతికి సంతాపం తెలిపేందుకు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 30న ప్రత్యేకంగా జరగనున్నట్లు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సూచన మేరకు అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నర్సింహాచార్యులు సభ్యులందరికీ సమాచారం ఇచ్చారు. ఇదిలా ఉండగా, ఇప్పటికే అసెంబ్లీ ఎదురుగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం, మరికొద్ది దూరంలో ఇందిరా గాంధీ విగ్రహం ఉన్నాయి. ఆ తరహాలోనే మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని ప్రతిష్టించాలనే తీర్మానానికి అసెంబ్లీలో ఆమోదం లభిస్తే దానికి అనువైన స్థలాన్ని గుర్తించే కసరత్తు మొదలవుతుంది. కాగా, మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో కొంతకాలం కేంద్ర మంత్రిగా, ఆ తర్వాత ఎంపీగా ఉన్న కేసీఆర్ ఇప్పుడు ప్రత్యేక సెషన్‌కు హాజరవుతారా అనే చర్చ మొదలైంది. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించిన బిల్లు పార్లమెంటులో చర్చకు రావడం, ఆమోదం పొందిందనే అంశాన్ని బీఆర్ఎస్ నేతలే ప్రస్తావించారు. ఆయనతో కేసీఆర్‌కు ఉన్న అనుబంధాన్ని వివరించడానికి కేసీఆర్ ఈ ప్రత్యేక అసెంబ్లీ సెషన్‌కు హాజరు కావచ్చనే రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. బడ్జెట్ ప్రసంగం రోజు మినహా తర్వాత జరిగిన అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజరు కాలేదు. కానీ, ఇప్పుడు మన్మోహన్ సింగ్‌కు సంతాపం తెలిపేందుకు ప్రత్యేక సెషన్ జరుగుతున్నందున గత జ్ఞాపకాలను గుర్తుచేసుకునేందుకు కేసీఆర్‌కు ఇది ఒక మంచి అవకాశమనే వాదనలు తెరపైకి వచ్చాయి. మన్మోహన్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడినందున తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో అన్ని పార్టీల నేతలు గుర్తు చేసుకునే అవకాశం ఉంది. రాష్ట్రంతో మన్మోహన్ సింగ్‌కు ఉన్న అనుబంధంతో పాటు ఆర్థిక వేత్తగా ప్రధాని హోదాలో 2004 - 14 మధ్యకాలంలో, దానికి ముందు 1991 - 96 మధ్యకాలంలో ఆర్థిక మంత్రిగా తీసుకున్న నిర్ణయాలు, దేశంలో ప్రవేశపెట్టిన సంస్కరణలను ఈ సమావేశాల్లో సభ్యులు ప్రస్తావించనున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే తీర్మానంలో ఆయన దూరదృష్టిని, నిరాడంబరతను, మాటలు తక్కువ, చేతలెక్కువ తరహాలో స్టేట్మెంట్‌ను సభ ముందు ఉంచే అవకాశమున్నది. అన్ని పార్టీల సభ్యులకు ఆయన గురించి మాట్లాడే అవకాశం దక్కనున్నది. ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ, వామపక్ష పార్టీలు సైతం మన్మోహన్ సింగ్ పట్ల సానుకూలంగా ఉన్నందున ప్రభుత్వం ప్రవేశపెట్టే తీర్మానానికి మద్దతు తెలపడంతో పాటు, దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడంలో ఆయన పోషించిన పాత్రను ప్రస్తావించే అవకాశమున్నది.



# నితీశ్‌రెడ్డి సిక్సర్ల రికార్డు..

## ఆస్ట్రేలియాలో అదరగొట్టిన తొలి తెలుగు బ్యాటర్..

**మెల్‌బోర్న్, డిసెంబర్ 28:** బాక్సింగ్‌డే టెస్టులో యువ ఆటగాడు నితీష్‌కుమార్‌రెడ్డి తన మొదటి హాఫ్ సెంచరీ సాధించి 'పుష్ప' తరహాలో సంబరాలు చేసుకున్న తర్వాత, సెంచరీ చేయడం విశేషం. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024,25 నాలుగో టెస్ట్ మ్యాచ్ మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతోంది. ఇప్పటివరకు నాలుగో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో భారత్, ఆస్ట్రేలియా జట్లు అయిదు హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ నమోదు చేశాయి. ఇందులో ఆస్ట్రేలియ్ యువ ఆటగాడు సామ్ కాన్‌స్టాన్స్ హాఫ్ సెంచరీతో హెడ్‌లైన్స్‌లో నిలిచాడు. ఇదే సమయంలో తాజాగా భారత యువ ఆటగాడు నితీశ్‌కుమార్ రెడ్డి సెంచరీ చేయడం చర్చనీయాంశంగా మారింది. నితీష్‌కుమార్‌కి ఇదే తొలి టెస్టు సెంచరీ కాగా, అభిమానులు సోషల్ మీడియా వేదికగా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. సూపర్, గ్రేట్ అని మెచ్చుకుంటూ కామెట్లు చేస్తున్నారు. ఆస్ట్రేలియాపై నితీష్ కుమార్‌రెడ్డి తన టెస్టు కెరీర్‌లో తొలి అర్ధసెంచరీని నమోదు చేసి, తాజాగా సెంచరీ కూడా పూర్తి చేశాడు. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతున్న తన టెస్ట్ కెరీర్‌లో మూడో మ్యాచ్‌లో ఆరో ఇన్నింగ్స్‌లో ఆయన ఈ అర్ధసెంచరీని సాధించాడు. నాలుగో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో నితీశ్‌కుమార్ 82.3 ఓవర్లలో అర్ధసెంచరీ సాధించాడు.

మిచెల్ స్టార్క్ వేసిన బంతిని నితీశ్‌కుమార్‌రెడ్డి ఎదుర్కొన్నాడు, మిచెల్ వైడ్ డెలివరీలో నితీష్ బంతిని ఆఫ్ సైడ్‌లోకి ముందుకు పంపించాడు. ఆ క్రమంలో నితీష్ మొదటి టెస్ట్ హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. ఈ అద్భుతమైన షాట్ తర్వాత నితీష్ టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ పుష్ప సినిమా స్టైల్‌లో తన క్రికెట్ బ్యాట్‌ను తగ్గేదేలే అంటూ ఒక స్టిల్ ఇచ్చాడు. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బోర్డర్, గవాస్కర్ ట్రోఫీ 2024,25లో నితీష్‌కుమార్ భారత్ తరఫున టెస్టు క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఇప్పటి వరకు ఆడిన మూడు టెస్టు మ్యాచ్‌ల్లో 11 మ్యాచ్‌ల్లో నితీష్‌కు చోటు దక్కింది. ఇప్పటి వరకు ఆడిన ప్రతి టెస్టు మ్యాచ్‌లో నితీష్ 40కి పైగా పరుగులు చేశాడు. పెర్త్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో నితీష్ 59 బంతుల్లో 41 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో 27 బంతుల్లో 38 పరుగులు చేశాడు. అడిలైట్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో నితీష్ 54 బంతుల్లో 42 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో 47 బంతుల్లో 42 పరుగులు చేశాడు. బ్రిస్బేన్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో నితీష్‌కుమార్ 11 బంతుల్లో 1 పరుగు చేసి ఔటయ్యాడు.

## వారం - వర్జ్యం

తేది : 29-12-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
చతుర్దశి తె.4.02
జ్యేష్ఠ రా.11.21
వర్జ్యం : తె.4.04-5.45
దు.సా.4.18-5.02
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామి నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. మిత్రుల పరిచయాలు.

**వృషభం:** పనులన్నీ ఆశావహంగా పూర్తికాగలవు. ప్రయత్నాలలో పురోగతిని సాధిస్తారు.

**మిథునం:** దూరప్రాంతాల నుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. ధనలాభం కలుగుతుంది.

**కర్కాటకం :** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. నూతన విషయాలు గ్రహిస్తారు.

**సింహం:** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలు చర్చిస్తారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**కన్య :** దీర్ఘకాలిక సమస్యలు తీరుతాయి. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**తుల :** వ్యతిరేక వాతావరణంలోను అనుకూల ఫలితాలను సాధిస్తారు. పలుకుబడి పెరుగుతుంది.

**వృశ్చికం:** స్వంత మనుషులు ఆత్మీయులని భావించిన వారి కోసం మీ పరపతిని ఉపయోగిస్తారు.

**ధనుస్సు:** జీవితసారం ఏమిటి అనే వైరాగ్యధోరణిని కనబరుస్తారు. ఇందుకు ప్రత్యేక కారణాలు ఉండవు.

**మకరం:** ప్రత్యర్థుల నుండి గట్టిపోటీని ఎదుర్కొంటారు. అయినా నిలబడతారు.

**కుంభం:** విదేశీయాన ప్రయత్నాలు సానుకూలపడతాయి. ముందుచూపుతో వ్యవహరించగలుగుతారు.

**మీనం :** స్వయంకృతాపరాధాలు చోటు చేసుకోకుండా జాగ్రత్త పడగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 2025-26 బడ్జెట్‌లో తెలంగాణకు రూ.1.63 లక్షల కోట్లు ఇవ్వండి

## కేంద్రానికి రాష్ట్రం ప్రతిపాదనలు

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** నిధులు, వివిధ ప్రాజెక్టుల మంజూరులో తెలంగాణకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర సర్కార్ విజ్ఞప్తి చేసింది. వీటికి సంబంధించి వచ్చే ఫిబ్రవరిలో ప్రవేశపెట్టే 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టే వార్షిక అంచనా బడ్జెట్‌లో మొత్తం 1.63 లక్షల కోట్ల రూపాయలను కేటాయించాలని ప్రతిపాదించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి కొత్త బడ్జెట్‌లో రాష్ట్ర ప్రధాన్యతలను వివరిస్తూ అందుకు అనుగుణంగా నిధులు కేటాయించాలని సూచించింది. పునర్విభజన చట్టం-2014లో ఇచ్చిన హామీల మేరకు రాష్ట్రానికి కాజీపేట్‌లో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కువ కర్మాగారం మంజూరు చేయాలని పేర్కొంది. వరంగల్ జిల్లా మామునూరు, ఖమ్మం జిల్లా పాల్వంచ, పెద్దపల్లి జిల్లా అంతర్గావ్, ఆదిలాబాద్‌లో విమానాశ్రయాలను ఏర్పాటు చేయాలని తెలిపింది. ఇక హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ రెండో దశ పనుల నిమిత్తం కేంద్ర వాటాగా 24,269 కోట్ల రూపాచలే. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు 14,100 కోట్ల రూపాయలు, రీజినల్ రింగ్ రోడ్డుకు 34,376 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని సూచించింది. ఇక ఎపి నుండిరాష్ట్రానికి రావాల్సి న 2,547.07 కోట్ల రూపాయలు ఇప్పించడంతో పాటు, కేంద్రం నుండి రావాల్సి న గ్రాంట్లకు సంబంధించిన పెండింగ్ బకాయిలు 1,800 కోట్ల రూపాయలు విడుదల చేయాలని కోరింది.

# నితీష్‌కు ఎసిఎ రూ.25 లక్షల నజరానా

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** నితీశ్‌కు రూ.25 లక్షలు నగదు ప్రోత్సాహం: ఏసీఏ తరఫున క్రికెటర్ నితీశ్‌కు రూ.25 లక్షలు నగదు ప్రోత్సాహకాన్ని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంపీ కేశినేని శివనాథ్ ప్రకటించారు. నితీశ్‌కు అభినందనలు తెలిపిన శివనాథ్, త్వరలోనే సీఎం చేతుల మీదుగా నగదు బహుమతిని అందిస్తామని అన్నారు. దేశంలోనే అత్యాధునిక వసతులతో స్టేడియాన్ని అమరావతిలో నిర్మిస్తామని, ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడేలా విశాఖ స్టేడియం సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. ఏపీకి కూడా ఐపీఎల్ టీమ్ ఉండేలా ఏసీఏ ఆలోచన చేస్తోందని వెల్లడించారు.

## తండ్రి కోసం పాట పాడిన హిమాన్షు

### గర్వంగా ఉందంటూ కెటిఆర్ ప్రశంసలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 28:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మనుమడు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుమారుడు హిమాన్షు వివిధ రంగాల్లో తనకు ఉన్న ప్రతిభను ఇప్పటికే చాటుకున్నాడు. అప్పుడప్పుడు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్న హిమాన్షు.. గత ఏడాది ఓ ఇంగ్లిష్ సాంగ్ ( గోల్డెన్ అవర్) ఆలపించి అందర్నీ మెప్పించాడు. తాజాగా తన తండ్రి పట్ల తనకు ఉన్న ప్రేమ, అభిమానాలను చాటుతూ హిమాన్షు రావు ఒక పాటను పాడాడు. నిజానికి కేటీఆర్ బర్త్ డే కానుకగా జులైలోనే హిమాన్షు ఓ పాటను పాడాడు. యానిమల్ మూవీలోని 'ఓ నాన్న నువ్వు నా ప్రాణం' అనే పాటను రికార్డు చేశాడు. అయితే ఆ పాటను తాజాగా కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా పంచుకున్నారు. తన బర్త్ డే కానుకగా తన కొడుకు హిమాన్షు రావు ఈ పాటను పాడాడని పేర్కొన్నారు. కానీ అది సంతృప్తికరంగా రాలేదని భావించి విడుదల చేయలేదని చెప్పారు. అయితే ఆ పాటను తాను వారం క్రితం మొదటిసారి విన్నానని, హిమాన్షు గానం, పాటలోని సాహిత్యం అద్భుతంగా ఉందని తెలిపారు. ఈ కష్టతరమైన సంవత్సరంలో నాకు దక్కిన ఉత్తమ బహుమతి అని కేటీఆర్ హిమాన్షు పాడిన పాటను ప్రశంసించారు. తన గాత్రంతో ఉత్తమ బహుమతి అందించిన బింకు(హిమాన్షు)కి ధన్యవాదాలు తెలిపారు. ఓ తండ్రిగా గర్వపడుతున్నానని పేర్కొన్నారు.

## ఎసిబి వలలో శంకరపట్నం డిప్యూటీ తహశీల్దార్

**శంకరపట్నం, ప్రభాతవార్త:** ఎసిబి వలలో డిప్యూటీ తహసీల్దార్.. ఆరు వేలు లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా ఏసీబీ అధికారులకు చిక్కిన ఓ డిప్యూటీ తహసీల్దారును శనివారం కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల రెవెన్యూ కార్యాలయంలో పోటువేసుకుంది. వివరాల్లోకి వెళితే.. శంకరపట్నం మండల రెవెన్యూ కార్యాలయంలో ఇంఛార్జ్ మల్లేశం అనే వ్యక్తి డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ క్రమంలోనే మండలంలోని ఎరడపల్లి గ్రామానికి చెందిన కల్వకుంట్ల నవీన్ రావ్ గత కొద్ది రోజుల నుండి తన పని కొరకు తాసిల్దార్ కార్యాలయం తిరుగుతు తనకున్న 2.25 గుంటల భూమిని నాలా కన్వర్షన్ కొరకు 23 12 2024 రోజున తాసిల్దార్ కార్యాలయానికి వచ్చి డిప్యూటీ తహసీల్దార్ తో నాలా కన్వర్షన్ గురించి మాట్లాడితే డిప్యూటీ తహసీల్దార్ 10 వేల రూపాయలు డిమాండ్ చేశారు రైతు ఆరువేల రూపాయలు ఇస్తానని చెప్పడంతో డిప్యూటీ తాసిల్దారు ఒప్పుకున్నారు సదరు రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శనివారం రైతు నవీన్‌రావ్, రూ.6 వేలు నగదు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని అదుపులోకి తీసుకొని విచారించి అనంతరం ఏసీబీ కోర్టుకు తరలించినట్లు అధికారులు తెలిపారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ మరణం

# దేశానికి తీరనిలోటు

### బిసి కమిషన్ ఛైర్మన్ నిరంజన్

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరనిలోటని తెలంగాణ బిసి కమిషన్ ఛైర్మన్ జి నిరంజన్ అన్నారు. శనివారం ఖైరతాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతి పట్ల కమిషన్ ఛైర్మన్ నిరంజన్‌తోపాటు సభ్యులు సంతాపం తెలియజేశారు. మన్మోహన్ సింగ్ చేసిన ఆర్థిక సంస్కరణలు దేశ ప్రగతికి బాటలు వేశాయని, ఆర్‌బీఐ గవర్నర్‌గా, ఆర్థిక సలహాదారుగా, దేశ ఆర్థిక మంత్రిగా దేశాన్ని ఆర్థిక స్థిరత్వం వైపు నడిపించడంలో మన్మోహన్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు ఇవ్వడం, వారి హయాంలోనే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడం జరిగిందని గుర్తు చేశారు. బీసీలకు 27 శాతం రిజర్వేషన్ ఇవ్వడంలో మన్మోహన్‌సింగ్ పాత్ర మరువలేనిదన్నారు.

## రైతు భరోసాకు రూ.6 వేల కోట్లు

### నిధుల సమీకరణపై ఆర్థిక శాఖ దృష్టి

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** రైతు భరోసా నిధుల కోసం సర్కారు కసరత్తు ప్రారంభించింది. ఈ పథకం కోసం రూ. 6 వేల కోట్లు అవసరమని ఆర్థిక శాఖ అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) రాష్ట్ర బడ్జెట్లో రైతుభరోసా పథకానికి రూ.15 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని ఏడు ఎకరాల వరకు ఉన్న రైతులకు ఈ పథకాన్ని వర్తింప చేయాలని భావిస్తోంది. ఐటీ, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులకు ఈ పథకం అమలు కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. కుటుంబంలో ఎంతమంది పేరిట భూమి ఉన్నా అందరినీ ఒకే రేషన్ కట్టి కుటుంబం యూనిట్ లాగా తీసుకుని గరిష్ఠంగా ఏడెకరాల వరకే రైతు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. దీనికి అర్హులైన రైతుల గుర్తింపునకు కొత్త మార్గదర్శకాలను త్వరలో విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. అనర్హుల తొలగింపుపై మంత్రివర్గ ఉపసంఘం ఇప్పటికే పలు వర్గాలతో చర్చించింది. గతంలో రైతుబంధు పథకం కింద పంట సాగుచేయని భూముల యజమానులకు రూ.21 వేల కోట్లకు పైగా ఇచ్చారని ప్రకటించిన ప్రభుత్వం రైతుభరోసా పథకాన్ని వాస్తవంగా సాగుచేసే నిజమైన రైతులందరికీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే నెల 14న సంక్రాంతి పండగ నుంచి రైతుభరోసా పథకం కింద రైతుల ఖాతాల్లో సొమ్ము వేస్తామని సీఎం, మంత్రులు ఇప్పటికే పలుమార్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో రైతుభరోసా పథకానికి నిధుల సమీకరణపై ఆర్థికశాఖ దృష్టి పెట్టనుంది.


**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II**
**AT: Triveni Complex, 1st Floor, Abids, Hyderabad**
**O. A. No. 409 of 2024**

Between:
YES Bank Ltd., ...Applicant
And
M/s. Naveen Krishna Pratap Goud Agencies & Ors ... Defendants

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. M/s. Naveen Krishna Pratap Goud Agencies Rep. by its Proprietor Mr. A Naveen Kumar Office at # 6-2-976/2/GF, Ground Floor, Near Indira Park, Raj Bhavan Road, Khairatabad, Hyderabad-500004
Also at:
M/s. Naveen Krishna Pratap Goud Agencies Rep. by its Proprietor Mr. A Naveen Kumar at: # 45-130/1, Basavanna Gadda, Sawaigudem, Wanaparthy, Mahabub Nagar District - 509103. (Defendant No.1)
2. Mr. A Naveen Kumar, S/o. A Pratap Goud Aged about 34 years, Occ: Prop. of M/s. Naveen Krishna Pratap Goud Agencies at # 6-2-976/2/GF, Ground Floor, Near Indira Park, Raj Bhavan Road, Khairatabad, Hyderabad-500004.
Also at:
Mr. A Naveen Kumar
# 45-130/1, Basavanna Gadda, Sawaigudem, Wanaparthy, Mahabub Nagar District - 509103. (Defendant No.2)
....Defendant/s

Please take the summons in the above O.A. No. 409/2024 filed by the applicant for recovery of money of Rs. 54,16,992.93/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 30/01/2025.

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; (i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application; (iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties; (iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on 31/01/2025 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.

Take Notice that in case of default the application will be heard and determined in your absence.

Given under my hand and seal of this Tribunal on this day 24th of December, 2024.

(By order of the Court)
Signature of the Officer Authorised to issue Summons


# దూకుడు తగ్గలేదు.. కూల్చివేతలు ఆగలేదు

### చెరువుల హద్దుపై గ్రౌండ్‌వర్క్.. స్పష్టత రాగానే యాక్టివ్
### ఎఫ్‌టిఎల్ పారదర్శకంగా నిర్ధారించడం మా బాధ్యత
### ఫిర్యాదుల స్వీకరణకు ప్రతి సోమవారం 'ప్రజావాణి'
### మరికొద్దిరోజులలోనే పోలీస్‌స్టేషన్, ఎఫ్‌ఎం రేడియో ఏర్పాటు
### హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్ వెల్లడి




శనివారం బుద్ధభవన్‌లోని హైడ్రా ప్రధాన కార్యాలయంలో 5 నెలల పని తీరును వివరిస్తున్న హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** కొత్త సంవత్సరంలో హైడ్రా మరింత దూకుడు పెంచుతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. కూల్చివేతలు ఆగలేదు.. ఇంకా ఉంటాయని స్పష్టం చేశారు. చెరువుల హద్దులపై గ్రౌండ్ వర్క్ జరుగుతోందని అన్నారు. స్పష్టత రాగానే హైడ్రా యాక్టివ్‌గా ఉంటుందని తెలిపారు. చెరువులను అభివృద్ధి చేస్తూ.. అక్రమ నిర్మాణాలు కూల్చేస్తామని స్పష్టం చేశారు. ఎఫ్‌టిఎల్ నిర్ధారణ అనంతరం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని చెప్పారు. ఇందుకోసం 15 హైడ్రా బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుందని అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. ఈ మేరకు శనివారం బుద్ధభవన్‌లోని హైడ్రా ప్రధాన కార్యాలయంలో హైడ్రా 5 నెలల పని తీరుపై వివరించారు. 2024 జులై 19న హైడ్రా ఆవిర్భవించిందని 2,050 కిలోమీటర్ల పరిధి ఉందని తెలంగాణలో 33 శాతం హైడ్రా పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటికే 200 ఎకరాల భూమిని కాపాడిందని గుర్తుచేశారు. ఇప్పటివరకు 8 చెరువులు, 12 పార్కులను కాపాడామని ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లపై ప్రజల్లో అవగాహన పెరిగిందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలో హైడ్రా పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా 1,025 చెరువుల హద్దులను ఏర్పాటు చేస్తున్నామని హైదరాబాద్‌లో హైడ్రా సమాచారం చేరవేయడం కోసం ఎఫ్‌ఎం రేడియో ప్రారంభిస్తామన్నారు. జూలై 19వరకు ముందు.. తర్వాత అక్రమ కట్టడాలను శాటిలైట్ ఇమేజ్ ద్వారా గుర్తిస్తున్నామని తెలిపారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేయడమే హైడ్రా పని కాదని.. చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం చేస్తున్నామని చెప్పారు. డీఆర్‌ఎఫ్‌లో 72 టీమ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కొంత మంది హైడ్రాపై అసత్య ప్రచారం చేస్తున్నారని దానిని ఖండిస్తున్నామని రంగనాథ్ అన్నారు.

**ఎఫ్‌టిఎల్ నిర్ధారణ..**

హైడ్రా ఏర్పడి దాదాపు 5 నెలలు దాటింది. ఐదు నెలల అనుభవాలు, వచ్చే ఏడాది రూట్ మ్యాప్ సిద్ధం చేశాం. ఓఆర్ఆర్ వరకు హైడ్రా పరిధి ఉంది. జీహెచ్ఎంసీ చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అధికారులను కేటాయించింది. 200 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాం. 12 చెరువులు, 8 పార్కులను అన్యాక్రాంతం కాకుండా కాపాడాం. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై ప్రజల్లో అవగాహన పెరిగింది. 1095 చెరువుల్లో వచ్చే ఏడాది ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. సాంకేతిక పరిజ్ఞానం, డాటాతో ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. ఎఫ్‌టీఎల్‌ను పారదర్శకంగా చేయడం మా బాధ్యత. శాటిలైట్ ఇమేజ్‌తో అత్యంత రెజల్యూషన్ ఉన్న డేటా తీసుకుంటున్నాం. 2006 నుంచి 2023 వరకు ఏరియల్ డ్రోన్స్‌తో తీసిన ఫొటోలను కూడా ఎఫ్‌టీఎల్ నిర్ధారణ కోసం తీసుకుంటున్నాం. ఎఫ్‌టీఎల్ మారడానికి గల కారణాలు స్పష్టంగా తెలుస్తుంది. శాస్త్రీయమైన పద్ధతుల్లోనే ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతుంది. నాలాలపై కిర్లోస్కర్ కంపెనీ చేసిన స్టడీని తీసుకుంటున్నాం. 5800 ఫిర్యాదులు హైడ్రాకు అందాయి. అనధికారిక నిర్మాణాలకు సంబంధించి 27 పురపాలక సంఘాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయిని రంగనాథ్ పేర్కొన్నారు.

**ఆక్రమణలపై చర్యలు..**

27 పురపాలక సంఘాలపై కూడా మాకు అధికారం ఉంది. శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా ఆక్రమణలను గుర్తిస్తున్నాం. భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్‌పై కూడా దృష్టి పెట్టాం. 2025లో జియో ఫెన్సింగ్ సర్వే చేస్తాం. 12 చెరువుల పునరుద్ధరణకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. త్వరలోనే 72 డీఆర్ ఎఫ్ బృందాలు అందుబాటులోకి వస్తాయి. నాగోల్‌లో ఉన్న డీఆర్‌ఎఫ్ కేంద్రాన్ని బలోపేతం చేస్తాం. త్వరలోనే నగరంలో మరో డాప్లర్ వెదర్ రాడార్ రాబోతుంది. వెదర్ డాటాను విశ్లేషించేందుకు హైడ్రాలో ఒక టీంను ఏర్పాటు చేస్తున్నాం. హైడ్రా వల్ల ప్రజల్లో భూములు, ఇల్లు క్రయవిక్రయాలపై అవగాహన పెరుగుతుంది. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చి వేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుం రంగనాథ్ వెల్లడించారు.

# 'ఫార్ములా' : హైకోర్టులో ఎసిబి కౌంటర్ దాఖలు

### సూత్రధారి కెటిఆర్ అని వెల్లడి
### డబ్బుల చెల్లింపులో తనకు ఎలాంటి సంబంధం లేదన్న కెటిఆర్

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించి ఎసిబి అధికారులు హైకోర్టులో కౌంటర్ దాఖలు చేశా రు. ఈ కేసును క్వాష్ చేయాలని కెటిఆర్ దాఖలు చేసిన పిటిషన్‌కు ప్రతిగా ఎసిబి అధికారులు ఈ కౌంటర్ దాఖలు చేశారు. మరోవైపు ఎసిబి దాఖలు చేసిన కౌంటర్ కు ప్రతిగా కెటిఆర్ కూడా మరో కౌంటర్ దాఖలు చేశారు. ఎసిబి దాఖలు చేసిన కౌంటర్‌లో కెటిఆర్‌పై తీవ్ర ఆరోపణలు చేయగా, కెటిఆర్ దాఖలు చేసిన కౌంటర్‌లో ప్రభుత్వం తనపై అన్యాయంగా కేసు నమోదు చేసిందని, డబ్బుల చెల్లింపులో తనకు ఎలాంటి సంబంధం లేదని కెటిఆర్ పేర్కొన్నారు.

రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపిన ఫార్ములా ఈ కార్ రేసుపై ఎసిబి విచారణ వేగం పుంజుకుంది. దీనిపై రెండు వారాల క్రితం కేసు నమోదు చేసిన ఎసిబి ఇదే విషయమై తాజాగా హైకోర్టులో కెటిఆర్‌పై తీవ్రమైన అభియోగాలు చేస్తూ కౌంటర్ పిటిషన్ దాఖలు చేసింది. తనపై నమోదు చేసిన కేసును కొట్టి వేయాలని కెటిఆర్ దాఖలు చేసిన కౌంటర్‌కు ప్రతిగా ఎసిబి ఈ కౌంటర్ దాఖలు చేసింది. ఎసిబి దాఖలు చేసిన కౌంటర్‌లోని అంశాలను పరిశీలిస్తే 2022 అక్టోబర్‌లో హైదరాబాద్‌లో ఫార్ములా వన్ కార్ రేస్‌లో భాగంగా మొదటగా ఫార్ములా ఈ కార్ రేస్‌ను నిర్వహించేందుకు నాటి బిఆర్ఎస్ సర్కారు నిర్ణయించిందని, ఇందుకుగానూ ఫియో ఎస్ నె క్స్ట్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థతో ఒప్పందం కుదుర్చుకుందని పేర్కొంది. ఇందులో భాగంగా 2023 ఫిబ్రవరి 10, 11వ తేదీలలో హైదరాబాద్‌లో ఈ రేస్ నిర్వహించారని, అయితే ఈ రేస్‌కు ఆదరణ లభించినా ఆదాయం ఆశించినంతగా రాలేదని రేస్ నిర్వహించిన సంస్థ పేర్కొనడంతో పాటు తాము రెండవ దఫా రేస్ నుంచి వైదొలగినట్లు పేర్కొందని, రెండవ దఫా రేస్‌ను సర్కారు నిర్వహించేందుకు ముందుకు వచ్చి స్పాన్సర్ కోసం వెతికగా ఆ తరువాత అనూహ్యంగా ఇందులో అవకతవక లు వుందని నిర్ధారించిన సర్కారు రద్దు చేసిందని ఎసిబి పేర్కొంది. అయితే తమకు చెప్పకుండా ఫార్ములా ఈ కార్ రేస్ రద్దు చేయడంతో పాటు మొదటి దఫా రేస్‌లో తమకు జరిగిన నష్టం కలిపి 250 కోట్ల రూపాయలను ప్రభుత్వం చెల్లించాలని మొదట స్పాన్సర్‌గా వున్న సంస్థ డిమాండ్ చేసిందని, అక్రమాలు వెలుగు చూడడంతో నయాపైసా ఇచ్చేది లేదని ప్రభుత్వం తేల్చిచెప్పిందని ఎసిబి దాఖలు చేసిన కౌంటర్‌లో వుంది. అంతకు ముందు ఈ రేస్ కోసం నోడల్ ఏజెన్సీగా వున్న హెచ్ ఎండిఎ ఫియో ఎస్ నెక్స్ట్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్ 55 కోట్ల రూపాయలను అక్రమంగా చెల్లించిందని, ఇందులో 45 కోట్ల రూపాయలు డాలర్ల రూపంలో చెల్లించిందని ఎసిబి పేర్కొంది. నిబంధనల ప్రకారం ఈ తరహా చెల్లింపులకు కేబినెట్ అనుమతి తప్పనిసరి కాగా కేబినెట్‌లో చర్చించకుండా నాటి మంత్రి కెటిఆర్ ఒత్తిడి తెచ్చి హెచ్ ఎండిఎ అధికారులచేత బలవంతంగా నిధులను ప్రైవేటు సంస్థకు చెల్లింపులు జరిగేలా చూశారని ఎసిబి వెల్లడించింది. ఈ గోల్‌మాల్ వ్యవహారంలో కెటిఆర్ అసలు సూత్రధారిగా ఎసిబి పేర్కొంది. ఈ కేసును క్వాష్ చేయాలని కెటిఆర్ కోరడంలో అర్థం లేదని, ఇది దర్యాప్తును అడ్డుకోవడమేనని ఎసిబి పేర్కొంది. ఇందులో నేరపూరిత కుట్ర దాగి వుందని, కెటిఆర్ తన వ్యక్తిగత స్వార్థం కోసం ప్రభుత్వ నిధులను ప్రైవేటు సంస్థకు అంటగట్టారని ఎసిబి ఆరోపించింది. కెటిఆర్ వేసిన క్వాష్ పిటిషన్ విచారణకు అర్హత లేదని ఎసిబి వెల్లడించింది. తీవ్రమైన అభియోగాలు వున్నపుడు ప్రాథమిక విచారణ లేకుండానే కేసు నమోదు చేయవచ్చని సుప్రీం కోర్టు ఆదేశాలు వున్నాయని ఎసిబి హైకోర్టు దృష్టికి తెచ్చింది. మరోవైపు కెటిఆర్ దాఖలు చేసిన కౌంటర్‌లో ఎసిబి తనపై చేసిన ఆరోపణలన్నీ అవాస్తవమైనవని తెలిపారు. ఫార్ములా ఈ కార్ రేసు నిర్వహణ కోసం 55 కోట్ల రూపాయలను హెచ్ఎండిఎ నుంచి ప్రైవేటు సంస్థకు చెల్లింపులు జరిపేందుకు ప్రభుత్వ అనుమతి అవసరం లేదని, హెచ్ఎండిఎ, జిహెచ్ఎంసిల మధ్య నిధుల సర్దుబాటు జరగడం సాధారణ మేనని కెటిఆర్ తెలిపారు. దీనిపై విచారణ వాయిదా పడింది.


**సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ T.G. లిమిటెడ్**
ఆపరేషన్ బంజారా హిల్స్ సర్కిల్
టెండర్ ప్రకటన: 11/2024-25 (పత్రికా ప్రకటన)

TGSPDCL i) CBD B హిల్స్‌లో ఇంటర్ లింకింగ్ లైన్ 11KV లక్ష్మీనగర్ & CTI&AG కాలనీ ఫీడర్. 2) IOCL కు 1 No నాన్ డొమెస్టిక్ లోడ్‌కు సరఫరా (3వ విస్తరణ జనరల్). 3) బేగంపేట వద్ద విజయ బంజారా సంక్షేమ సంఘానికి 63 KVA DTR యొక్క స్థాపన. 4) 11KV పద్మాలయా ఫీడర్ విభజన పనుల కొరకు అనుభవం గల వివిధ కాంట్రాక్టరుల నుండి సీల్డ్ బిడ్స్ కోరుతున్నది మరియు టెండర్‌లు ఫ్లోట్ చేయాలని ఉద్దేశిస్తోంది. తదుపరి వివరాలకు దయచేసి www.tgsouthernpower.org వీక్షించండి.

సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ బంజారాహిల్స్ సర్కిల్.
DIPR.NO. 8370-PP/CL/ADVT/1/2024-25 తేదీ: 28.12.2024


# మద్దతు ధరపై రూ.400బోనస్ ఇచ్చి కంది రైతులను ఆదుకోవాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి బిఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు బహిరంగ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 28:** రాష్ట్రంలో కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత,మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మద్దతు ధరపై 400 రూపాయల బోనస్ ఇచ్చి కంది రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు శనివారం బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో సుమారు 6 లక్షల ఎకరాల్లో 2.5లక్షల మెట్రిక్ టన్నుల కందులు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో, వరంగల్ రైతు డిక్లరేషన్‌లో భాగంగా కందులకు మద్దతు ధరతో పాటు అదనంగా 400 రూపాయల బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చి రైతులను నమ్మించారని అన్నారు. కానీ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బహిరంగ మార్కెట్‌లో రైతులు కనీస మద్దతు ధర పొందే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కందులకు మద్దతు ధర రూ.7,550 ఉంది కానీ బహిరంగ మార్కెట్‌లో రూ.6500 నుంచి రూ.6800 మించి క్వింటాలుకు చెల్లింపు జరగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. ప్రతి క్వింటాలు పైన మద్దతు ధరతో పోలిస్తే రైతులు 800 రూపాయలు నష్టపోతున్నారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే రైతులు మరింత నష్టపోయే అవకాశం ఉన్నట్టు కనిపిస్తున్నదని అన్నారు.

# కొత్త సంవత్సర వేడుకలకు గోవా మద్యం!



స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

### వాస్కోడిగామా రైల్లో పట్టుబడిన అక్రమమద్యం బాటిళ్లు
### లక్ష విలువైన 95 మద్యం బాటిళ్లు స్వాధీనం

**వికారాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** కొత్త సంవత్సరం వేడుకలకు గోవా మద్యం బాటిళ్లతో మజా చేద్దామనుకున్నారు. ఎక్సైజ్ పోలీసులు రంగంలోకి దిగడంతో అక్రమ మద్యానికి అడ్డుకట్ట పడింది. ఈ సంఘ టనకు సంబంధించి ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నూతన సంవత్సరం వేడుకల కోసం నగరానికి చెందిన కొందరు యువ కులు గోవా నుంచి పెద్ద మొత్తంలో మద్యం బాటిళ్లను తీసుకువెళుతున్నారనే సమాచారం మేరకు వికారాబాద్ ఎక్సైజ్, టాస్క్‌ఫోర్స్ పోలీసులు, రైల్వే పోలీసులు వాస్కోడిగామా రైల్లో శనివారం తెల్లవారుజామున దాడులు నిర్వహించారు. నాలుగు బోగీల్లో దాడులు నిర్వహించి సుమారు రూ.లక్ష విలువ చేసే 95 మద్యం మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దాడుల్లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్‌రెడ్డి, డిటిఎఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎక్సైజ్ ఎస్సైలు ప్రేమ్ కుమార్‌రెడ్డి, వీరాంజనేయులు, ఆర్పీఎఫ్ సీఐ రాజేంద్ర ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేపు నల్లగొండలో సిపిఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభ

### హాజరుకానున్న జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా
### జాతీయ కార్యదర్శి అజీజ్‌పాష

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల్లో రేపు(సోమవారం 30న) నల్లగొండలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు జాతీయ కార్యదర్శి అజీజ్ పాష తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కేంద్రబిందువైన ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఉత్సవాల ప్రారంభ సభకు ప్రధాన వక్తలుగా పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి డి రాజా, మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులు హాజరవుతారని తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను శనివారం హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్‌లో జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాష, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహా, ఎం. బాలనరసింహాలు మాట్లాడారు. మాజీ ప్రధాన మంత్రి మన్ మోహన్ సింగ్, ప్రముఖ సినీ దర్శకులు శ్యామ్ బెనగల్ మరణం పట్ల నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ .. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశానికి ఏనలేని సేవలందించిన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను బోద్ ఘాట్ నిర్వహించడం ఆక్షేపనీయమని, ఆయన మరణాంతరం ఆయనకు కేంద్ర ప్రభుత్వం సముచితస్థానం కల్పించకపోవడం విచారకరమని సీపీఐ జాతీయ కార్యదర్శి అజీజ్ పాష ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ ఆవిర్భవించిన 100 ఏళ్లలో కమ్యూనిస్టు పార్టీల నాయకుల చరిత్ర పూర్తిగా త్యాగాల మయమని తెలిపారు. నాడు సంపూర్ణ స్వాతంత్ర్యమే లక్ష్యంగా అనేక సమరశీల పోరాటాలు నిర్వహించిందని, స్వాతంత్ర అనంతరం దేశ ప్రజల అభ్యున్నతికి నేటికి పోరాటాలను కొనసాగిస్తునే ఉందన్నారు. కేంద్ర మాజీ హోంమంత్రి ఇంద్రజిత్ గుప్తా, ఎస్ఎ డాంగే లాంటి నేతల విగ్రహాలు పార్లమెంట్ ఉన్నాయని తెలిపారు. శతాబ్ది ఉత్సవాలు ఈ నెల 30న నల్గొండలో ప్రారంభం కానుండగా .. 2025 డిసెంబర్ 26 జాతీయస్థాయి ఉత్సవాలు ఖమ్మంలో జరిగే బహిరంగ సభ ద్వారా ముగియనున్నాయని తెలిపారు. ఈ నెల 30న నల్లగొండలో ప్రారంభం సందర్భంగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని చాడ వెంకటరెడ్డి తెలిపారు. బహిరంగ సభలో జాతీయ చలనచిత్ర అవార్డు గ్రహీత సుద్దాల అశోక్‌తేజ పాల్గొంటారని తెలిపారు.


BAJAJ FINSERV

**బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన**
**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035**

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్‌జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.
(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.
(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-01-25) అదిలాబాద్ - ద్వారకా నగర్; PEK4SGL9523246, 9744072, 9744881, 9831982. ఆర్మూర్ - అంబేద్కర్ చౌరస్తా; PB56SGL9521584, 9575217, 9711082, 9757463, 9774607, 9776000. బాన్సువాడ - బస్ స్టాండ్; PCV9SGL9534264, 9645027, 9684012. భద్రాచలం - ఆర్‌టిసి బస్ స్టాండ్; PEK5SGL9559453, 9621726, 9653152, 9680128, 9700014, 9752684, 9778924, 9793141, 9809315, బోధన్ - నాందేడ్ మెయిన్ రోడ్; PEJ7SGL9533278, 9590242, 9601021. భూపాల్‌పల్లి - మెయిన్ రోడ్; PCW2SGL9332133, 9646658, 9694170, 9774168. గద్వాల్ - రాజీవ్ మార్గ్; PCW4SGL9533956, 9621677, 9631097. గజ్వేల్ - పిడ్చేడ్; PEJ6SGL9557463, 9621833. (16-01-25): గోదావరిఖని - కల్యాణ్ నగర్; PEK6SGL9784320. హాలియా - దేవరకొండ మెయిన్ రోడ్; PGC7SGL9526021, 9520558, 9537566, 9558611, 9591357, 9623248, 9636271, 9700560, 9743344, 9796588, 9817140. హుస్నాబాద్ - అక్కన్నపేట చౌరస్తా; PCW5SGL9643260, 9666388, 9677106, 9691225, 9693462, 9741444, 9767448, 9809202. ఇబ్రహింపట్నం-బిజిఎల్; P19WSGL9557564, 9784227. కాగజ్‌నగర్ - పటేల్ రోడ్; PGM7SGL9723808, 9786299, 9806070, 9822013. కామారెడ్డి - నిజాంసాగర్ రోడ్; P86QSGL9191827, 9525562, 9523610, 9518959, 9558252, 9579950, 9600995, 9620485, 9619038, 9619149, 9666497, 9694592, 9696859, 9708863, 9713193, 9710695, 9785354, 9792570, 9811013, 9827479, 9830745. కరీంనగర్ - సివిఆర్ఎస్ రోడ్; PCW8SGL9564381, 9648938, 9770484. ఖమ్మం - గాంధీ చౌక్; PB54SGL8198989, 9257787, 9254138, 9568211, 9577215, 9646519, 9707314, 9776148. (17-01-25) ఖమ్మం - జమ్మిబండ రోడ్; P546SGL6155840, 8972951, 9533836, 9578560, 9631422, 9646013, 9754543, 9767465. కోరుట్ల-బిజిఎల్; PV44SGL9535899, 9678345, 9677277, 9795127, 9816306. కొత్తగూడెం - మధురా బస్తీ; PEJ5SGL9595138, 9601421, 9787751. మంచెరియాల్ - హైదరాబాద్ రోడ్; PCW9SGL9742707, 9809610. మనుగూరు - అశోక్ నగర్; PCX1SGL9588429, 9805049. మెదక్ - టిఐ బ్రాంహ్మణ్ వీధి; PCX2SGL9531500, 9577304, 9632931, 9698169, 9805332. మిర్యాలగూడ - బిజిఎల్; P7B7SGL9616904, 9652923, 9655909, 9674664, 9675598, 9750707. నాగర్‌కర్నూల్ - బిజిఎల్; P21DSGL9707346, 9708721, 9792406, 9807477, 9816464. (20-01-25) నల్గొండ - బిజిఎల్; P558SGL9533706, 9618165, 9809260. నర్సంపేట - జై శ్రీ థియేటర్; PCX3SGL9735462, 9753893, 9806646, 9832345. నిర్మల్ - గంగా కాంప్లెక్స్; PCX4SGL9700120, 9788417, 9821983, 9822106. నిజామాబాద్ - కపిలా హోటల్ రోడ్; PB94SGL9767918. నిజామాబాద్ - వినాయక నగర్; PCX5SGL9616190. పటాన్‌చెరు-బిజిఎల్; PY29SGL8739795. పెద్దపల్లె-సుభాష్ నగర్; PEO3SGL9559389, 9567223, 9643662, 9663789, 9723489, 9750496, 9766770, 9798015. సదాశివపేట-రాచయ్యా నగర్; PCX6SGL9428505, 9536918, 9591104, 9614811, 9768586, 9787384. (21-01-25) షాద్‌నగర్-వెంకటేశ్వర కాలనీ; PCX7SGL9521016, 9794119, 9818154. సంగారెడ్డి -బిజిఎల్; P4D3SGL9600584, 9756663. సత్తుపల్లి-సూపర్ మార్కెట్; PCX8SGL9385604, 9402689, 9616744, 9653615, 9667208, 9751685, 9809889. శంషాబాద్ - బిజిఎల్; PY30SGL9647893. సిద్ధిపేట - మెదక్ రోడ్; PGM8SGL9657738, 9677172, 9737695, 9757326, 9817946. సిరిసిల్ల - మెయిన్ రోడ్; PB66SGL9645573, 9710981, 9786347, 9793652. వరంగల్ - కెయు క్రాస్ రోడ్; PGP7SGL9303060, 9350394, 9428113, 9526793, 9616352, 9662691. (22-01-25) వరంగల్ - స్టేషన్ రోడ్; P04ISGL9678548, 9707645, 9793185, 9807952. వరంగల్-సుబేదారి; PB55SGL9523560, 9567138, 9620350, 9709489. యెల్లందు - బుగ్గవాగు; PGC4SGL9203245, 9415330, 9432508, 9512974, 9507411, 9559174, 9580884, 9588702, 9692118. జహిరాబాద్ - ఆర్‌టిసి బస్ స్టాండ్; PER4SGL9574898, 9599051, 9627924, 9696728, 9767947, 9777025.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రస్తుతం శీతాకాలంలో ఉష్ణోగ్రతలు పడిపోయి తెలుగు రాష్ట్రాలు సతమతమవుతున్నాయి. దీంతో ఫ్యాన్లు, కూలర్లు, ఎసిలు వంటి వాటి వాడకం తగ్గి, తద్వారా విద్యుత్ వినియోగం తగ్గడం సర్వసాధారణం. అయితే ఈ శీతాకాలంలో కూడా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు, దేశంలోని పలు రాష్ట్రాల్లో విద్యుత్ వినియోగం పెరగడం విశేషం. ఇలా చలికాలంలోనే కరెంటు వాడకం పెరుగుతుండగా, ఇక వేసవికాలం వస్తే ఈ వినియోగం ఇంకెలా ఉంటుందనే దానిపై విద్యుత్ పంపిణీ సంస్థలు తారెత్తుతున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రం, వివిధ రాష్ట్రాల విద్యుత్ శాఖలు అప్రమత్తం అవుతున్నాయి. ముందస్తు ప్రణాళికలను రూపొందించుకుంటున్నాయి. ఒక్క ఏడాదితోనే కాకుండా భవిష్యత్‌లో మరిన్ని సంవత్సరాలకు పెరిగే కరెంటు వాడకాన్ని దృష్టిలో ఉంచుకునిఅందుకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్నిపెంచుకునేందుకు ప్రణాళికలను రూపొందించుకుంటున్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని వేసవి కాలంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరగనున్న దృష్ట్యాదేశంలోని థర్మల్‌విద్యుత్‌ఉత్పత్తి కేంద్రాలు పూర్తి సామర్థ్యంలో పనిచేయాలని కేంద్రవిద్యుత్ మంత్రిత్వశాఖ అన్ని యూనిట్లను ఆదేశించింది. కరెంట్ కొరత లేకుండా ఈ ఏడాది అక్టోబరు 15వరకూ విద్యుత్‌ఉత్పత్తిని పూర్తిగా చేయాలని స్పష్టంచేసింది. దేశంలో విద్యుత్ ఉత్పత్తి క్రమేపీ పెరుగుతూవస్తోంది. దేశవ్యాప్తంగా మొత్తం స్థాపితవిద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ప్రస్తుతం416గిగావాట్లు కాగా, పీక్ టైమ్‌లోసైతం ఇప్పటివరకూ గరిష్ఠ డిమాండ్ 221గిగావాట్లు మాత్రమేకావడం విశేషం. తెలంగాణలో ఈనెల24వ తేదీన 13976మెగావాట్లు,గతనెల ఇదేరోజున11880మెగావాట్లు, ఈనెల 25వ తేదీన 12981మెగావాట్లుమేర రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ వినియోగం జరగ్గా, గత ఏడాది ఇదేరోజున 12165మెగావాట్లు చొప్పున డిమాండ్ చోటుచేసుకుంది. ఈనెల 26న 13109 మెగావాట్లు, 246.442 మిలియన్ యూనిట్లకు వినియోగం పెరిగింది.

# రాష్ట్రాలకు 'కరెంటు' టెర్రర్

సిహెచ్ వి వి రఘుబాబు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో విద్యుత్ వినియోగం, డిమాండ్ అనూహ్యంగా పెరుగుతున్నాయి. ఈ సంవత్సరం మార్చిలో 9,009 మిలియన్ యూనిట్ల వినియోగంతో తెలంగాణ దేశంలో 6వ స్థానంలో నిలిచింది. మహారాష్ట్ర (18,795 మి.యూ.), గుజరాత్ (12,948), తమిళనాడు (11,929), ఉత్తర్‌ప్రదేశ్ (10,507), కర్ణాటక (10,018) వరుసగా తొలి 5 స్థానాల్లో ఉన్నాయి. ఏపీలో 7,358 మి.యూ. విద్యుత్ వినియోగించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు, మధ్యప్రదేశ్, రాజస్థాన్, బిహార్, ఒడిశా, పశ్చిమబెంగాల్, పంజాబ్ తదితర రాష్ట్రాల కన్నా తెలంగాణ రాష్ట్రం ముందు స్థానంలో ఉంది. 2023 మే 1న ఒక రోజు మొత్తం వినియోగం 136.89 మి.యూ. ఉంటే 2024లో అదే రోజున (మే 1న) అది 222.58 మిలియన్ యూనిట్ల వినియోగం పెరిగింది. ఉత్తర్ ప్రదేశ్‌లో గతమార్చిలో 10,538మి.యూ. అవసరం ఏర్పడగా అంతకన్నా 31మి.యూ. తక్కువగా సరఫరా జరిగింది. అలాగే ఝార్ఖండ్‌లో 25తమిళనాడు ఒక మిలియన్‌యూనిట్, దేశమంతా కలిపి చూస్తే 75 మి.యూ. తక్కువగా సరఫరా చేసినట్లు వివరించింది. తెలంగాణలో మాత్రం 9,009 మి.యూ.లు అవసరమైతే వంద శాతం సరఫరా అయింది. ఈ నేపథ్యంలో దేశంలో మొత్తం17.50లక్షల బిలియన్ యూనిట్ల కరెంటును ఉత్పత్తి చేయాలని లక్ష్యాన్ని పెట్టుకోగా 17.38 లక్షల బి.యూ. ఉత్పత్తి జరిగింది. దేశంలో 2022–23 నాటికి వార్షిక తలసరి వినియోగం 1,331 యూనిట్లుగా ఉంది. విద్యుత్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు, ఏకీకరణ సవాళ్లను అధిగమించడానికి వచ్చే 8ఏళ్లకు దేశంలోని విద్యుత్ ఉత్పత్తికి రూ.33 లక్షల కోట్లతో 3.78 మిలియన్ల విద్యుత్ ఉత్పత్తి చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ 2032 వరకూ ప్రతిష్ఠాత్మక జాతీయ విద్యుత్ ప్రణాళిక రూపొందించింది. ఈ కాలంలో 378,370 మెగావాట్ల సామర్థ్యానికి విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని ఈ ప్రణాళికలో స్పష్టం చేసింది. 2022–27 సంవత్సరాల కాలంలో మొత్తం సామర్థ్యం అదనంగా 211,819 మెగావాట్లు ఉంటుందని అంచనా. ఇందులో పునరుత్పాదక విద్యుత్‌కు సంబంధించి 179,939 మెగావాట్లు, అణు విద్యుత్ 6,300 మెగావాట్లు, థర్మల్ (బొగ్గు, గ్యాస్) ప్రాజెక్టు ద్వారా 25,580 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి పెంచాలని నిర్ణయించింది. జాతీయ విద్యుత్ ప్రకణాళిక ప్రకారం 2027–32 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పునరుత్పాదక (259,722 మెగావాట్లు), థర్మల్ 25,480 మెగా



వాట్లు, అణు (6,600 మెగావాట్లు), జల(9,732 మెగావాట్ల)తో సహా 291,802 మెగావాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్ ఉత్పత్తి అవసరం ఉంటుందని అంచనా. వీటన్నింటికీ గాను రూ.33,60,594 కోట్ల నిధులు అవసరం అవుతాయి. మరోపక్క దేశంలోదాదాపు 27గిగావాట్ల థర్మల్ పవర్‌ప్లాంట్లు నిర్మాణంలోనూ, మరో 24 గిగావాట్లు నిర్మాణ పూర్వ దశలో ఉన్నాయి. అలాగే పునరుత్పాదకశక్తిలో దాదాపు 120 గిగావాట్ల సామర్థ్యం బిడ్డింగ్ దశలో లేదా క్రియాశీల నిర్మాణ దశలోఉంది. దేశంలోని సోలార్ మాడ్యుల్ తయారీ సామర్థ్యం 25 గిగావాట్లుగా ఉండగా, ఇది 2030నాటికి 100 గిగావాట్లకు పెరగనుంది. ఇక తెలంగాణ వేసవిలో ఏప్రిల్ నుండి జూన్ వరకూ 260 గిగావాట్ల విద్యుత్‌కు పీక్ డిమాండ్ ఏర్పడే వీలుందని అంచనా వేసింది. గత ఏడాది సెప్టెంబరులో పీక్ డిమాండ్ 243 గిగావాట్లుగా రికార్డయింది. ఒకవైపు వ్యవసాయం కోసం, మరోవైపు పరిశ్రమలు, గృహ అవసరాలకు విద్యుత్‌ను భారీగా వినియోగిస్తున్నారు. దీంతో విద్యుత్ డిమాండ్ అనూహ్యంగా పెరిగిపోయింది. గత ఏడాదిమే నెలలో 15,497 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ ఏర్పడింది. ఈసారి మార్చి నెలలోనే 15,623 మెగావాట్ల అత్యధిక డిమాండ్ ఏర్పడినట్లు చెబుతున్నారు. ఇది రాబోయే నెలలో 16,500ల మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉంటుందని విద్యుత్ శాఖ అంచనా వేస్తోంది. గతేడాది మార్చి నెల సరాసరి విద్యుత్ వినియోగం 57.84 మిలియన్ యూనిట్లు ఉండగా, ఈ ఏడాది మార్చి నెలలో సరాసరి విద్యుత్ వినియోగం 70.96 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. అంటే సుమారు 22.7 శాతం విద్యుత్ అత్యధికంగా పెరిగినట్లు అధికారులు పేర్కొంటున్నారు. సాధారణంగా ప్రతి ఏటా 8 నుంచి 10 శాతం మాత్రమే విద్యుత్ వినియోగం జరుగుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయి, శీతలగాలులు వీస్తున్నా అందుకు తగినట్లుగా విద్యుత్ వినియోగం తగ్గాల్సింది పోయి పెరుగుతుండటం విద్యుత్ శాఖ అధికారుల్లో కలవరానికి గురిచేస్తోంది. ఈ నెల 20వ తేదీన 14009 మెగావాట్ల కరెంట్ వినియోగం జరగ్గా, గత ఏడాది ఇదేరోజున 12126 మెగావాట్లు డిమాండ్ నమోదైంది. కాగా రాష్ట్రంలో గృహ జ్యోతి పథకం కింద దాదాపు 50 లక్షల గృహాలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్‌ను అందిస్తున్న నేపథ్యంలో కరెంటు వినియోగం ఇప్పటికే దాదాపు 10శాతం పెరుగుదల నమోదైంది. ఇలా రాష్ట్రవ్యాప్తంగా రోజువారి కరెంటు వినియోగం పెరగడంతో రాష్ట్ర విద్యుత్‌పంపిణీ సంస్థలు కొనుగోళ్లను పెంచాయి. ఇప్పుడున్న డిమాండ్ ప్రకారం 100మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం అవుతుంది. అందుకోసం ప్రతిరోజూ పవర్ ఎక్స్ఛేంజ్‌లో సుమారు 60మిలియన్ యూనిట్ల విద్యుత్ కొనుగోలు చేయాల్సిన అవసరం ఉంటుందని అంచనా. ఈ సీజన్‌లో విద్యుత్ వినియోగం 90 మిలియన్ యూనిట్లకు చేరుకునే అవకాశంఉన్నట్లు అధికారులు లెక్కలు వేస్తున్నారు. తెలంగాణలో విద్యుత్ డిమాండు గణనీయంగా పెరగడానికి పారిశ్రామిక అభివృద్ధి, ఐటీ పరిశ్రమలు,గృహ, వాణిజ్యంతో పాటు,వ్యవసాయానికి కరెంటు వినియోగం బాగాపెరుగుతోంది. రాష్ట్రంలో 29లక్షలకు పైగా ఉన్న వ్యవసాయబోర్లకు ఏటాఆగస్టు, సెప్టెంబరులో తిరిగి ఫిబ్రవరి, మార్చిలో అత్యధికంగా కరెంటువినియోగం ఉంటోంది. వర్షాకాలమైనా సరేఆగస్టులో పంటలసాగుకు వినియోగం పెరగడంతో జాతీయ ఇంధన ఎక్స్ఛేంజీలో రూ.1,000కోట్లు వెచ్చించి అదనపు కరెంటును డిస్కంలు కొనుగోలు చేశాయి. తెలంగాణలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చేందుకు రూ.15,231కోట్ల వ్యయంతోపనులు చేపట్టాలని విద్యుత్‌సంస్థలు తాజాగా నిర్ణయించాయి. విద్యుత్ సరఫరా, పంపిణీ వ్యవస్థల ఆధునికీకరణ,విస్తరణ పనులకు ప్రణాళికలు సిద్ధంచేశాయి. రాష్ట్రంలో రోజువారీ విద్యుత్‌డిమాండ్ ఈఏడాది మార్చి 8న 15,623 మెగావాట్లుగా నమోదైన నేపథ్యంలో. వచ్చే వేసవి (2025) మార్చి, ఏప్రిల్ నెలల్లో ఇది 16,877 మెగావాట్లకు, 2030 నాటికి ఇది 22,488 మెగావాట్లకు చేరుతుందని రాష్ట్రవిద్యుత్ సంస్థ టాన్స్కోఅంచనా వేసింది. దీనికి అనుగుణంగా నిరంతరసరఫరా చేయాలంటే పంపిణీ వ్యవస్థను మెరుగుపరచాల్సిన అవసరంఉందనేది గుర్తించాయి. నిరంతర కరెంటు సరఫరాకు ఆటంకంకలగకుండా 2030 నాటికి పెరిగే అదనపుడిమాండుకు అనుగుణంగారూ.10,640 కోట్లతో 400కేవీ, 220కేవీ,132కేవీ సామర్థం ఉన్న 70భారీ సబ్‌స్టేషన్లను ట్రాన్స్కో నిర్మించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఇవేకాకుండా మరో 132సబ్‌స్టేషన్లలో రూ.2,743కోట్లతో 193పవర్‌ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యంపెంచాలని నిర్ణయించారు. ●

---

ఢిల్లీ

# పొత్తులు..కత్తులు!

ఎ.వి.వి ప్రసాద్

ఎన్నికల షెడ్యూలు ఇంకా విడుదల కాకపోయినా, దేశ రాజధానిలో ఎన్నికల వేడి మాత్రం గరిష్ఠ స్థాయికి చేరుకుంటోంది. ఇండియా కూటమిలోనే ఉన్న రెండు పార్టీలు కాంగ్రెస్, ఆప్ ఒకదానిపై మరొకటి కత్తులు దూయడమే దానికి కారణం. కూటమి ఆవిర్భవించినప్పటి నుంచి ఈ రెండు పార్టీల మధ్య సయోధ్య లేకపోయినా, ఇటీవల విభేదాలు మరింత అధికం కావడంతో తరుచుగా రోడ్డునపడుతున్నాయి. కూటమి నుంచి ఒకరినొకరు బహిష్కరించుకొనడానికి కూడా పోటీలు పడుతున్నాయి. ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరిలో ఎన్నికలు జరుగుతాయనేది ఖారరవడంతో ఆప్‌ముందుగానే తన అభ్యర్థుల జాబితాను మూడుదఫాలుగా విడుదల చేసింది. కాంగ్రెస్‌తో తాముపొత్తుపెట్టుకొనే ప్రసక్తి లేదని అంటూ మొత్తం 70 సీట్లకు తమ అభ్యర్థులను పార్టీఅధినేత కేజ్రీవాల్ ఇప్పటికే ప్రకటించారు కూడా. ఏఏ నియోజక వర్గాలలో ఎవరెవరు బరిలోకి దిగుతున్నారో తెలియడంతో కాంగ్రెస్‌కూడా వారికి దీటుగా తన అభ్యర్థులను ఒక్కొక్కరిగా ప్రకటిస్తూవస్తోంది. అదే ఇప్పుడు బాగా వివాదాస్పదమవుతోంది. ఆప్‌లో మళ్లీటిక్కెట్లు దొరకని అభ్యర్థులు స్వతంత్రంగానో, కాంగ్రెస్ తరపునోబరిలోకి దిగుతాండడంతో నిన్నటిదాకా మిత్రులుగా ఉన్నవారే ఇప్పుడు శత్రువులుగా కత్తులు దూస్తున్నారు. కొందరు సీనియర్ నేతలను కాంగ్రెస్ బరిలోకి దించుతూ ఆప్‌సీనియర్ నేతలపై గురిపెడుతోంది. అయితే కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న నేతలకు గెలిచే అవకాశాలు ఎంత ఉన్నాయన్నది ఒక సందేహమైతే, అట్టడుగు స్థాయికి చేరిన కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాగలదా?అన్నది మరోసందేహం. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న ఢిల్లీ తర్వాత బిజెపికి, ఆ తర్వాత ఆప్‌కి కంచుకోటగా మారి పోయింది. అయితే ఆప్ 'కంచు' కూడా కరిగి పోతోందనీ, మళ్లీ బిజెపికి పెరుగుతోందనీ కొం దరు అంటున్నారు. తిరిగి ఎలాగైనా ఢిల్లీ పీఠం చేజిక్కించుకోవాలన్నది కాంగ్రెస్, బిజెపిల ఆరాట మైతే, ఉన్నపీఠాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలని ఆప్ పోరాటం సాగిస్తోంది. అందరికంటె ముం దుగా అభ్యర్థుల జాబితాలను విడుదల చేస్తే వారందరు జారిపోకుండా ఉంటారనేది అసలు కారణమైనా, తాము ఎంతో ప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నామని చెప్పుకొనడానికివారికి ఉపయోగిస్తోంది. అయితే కాంగ్రెస్ మాత్రం ఆచితూచి వ్యవహరిస్తూ ఆప్ అభ్యర్థులను ఎదుర్కొనగలవారిని ఎంపిక చేసుకుంటోంది. ఈ దశలో గత గురువారం (26,డిసెంబరు)ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశి, ఎంపి సంజయ్‌సింగ్ మీడియాతో మాట్లాడుతూ ఇండియా కూటమినుంచికాంగ్రెస్‌ను బహిష్కరించాలంటూ పిలుపునిచ్చారు. వెంటనే కాంగ్రెస్ కూడా ఆప్‌ను కూటమి నుంచి తొలగించాలని డిమాండ్ చేసింది. ఇలాఒకరిపైఒకరు బహిరంగంగానే కత్తులు దూయడంతో కూటమి భవిష్యత్తు కూడా ప్రమాదంలో పడిందనే అనిపిస్తుంది. అవసరమైతే కూటమి సారథ్యం వహించడానికి తాము వెనుకాడబోమంటూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రైన టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీకూడా ఇప్పటికే ముందుకు వచ్చారు. ఇప్పుడు ఆప్ కాంగ్రెస్‌ను కూటమి నుంచి తొలగించాలని డిమాండ్‌చేస్తోంది. ఆర్‌జెడి కూడాకాంగ్రెస్‌కు దూరమవుతోంది. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ఒంటరిగా పోటీచేసి ఎంతవరకు నిలదొక్కుకోగలదన్నది కూడా సందేహమే. 2013లో ఆమ్ ఆద్మీ పార్టీకి 40రోజులపాటు మద్దతు ఇవ్వడం వల్లనే ఢిల్లీలో కాంగ్రెస్‌పార్టీ బలహీనపడిందనీ, అదే తాము చేసిన పెద్దపొరబాటనీ ఏఐసిసికోశాధికారి అయిన అజయ్‌మాకెన్ ఇటీవల చేసిన ఒ్రపకటన ఆప్ ఆగ్రహ జ్వాలల్లో ఆజ్యం పోసింది. అలాగే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆప్‌తో పొత్తుపెట్టుకోవడం కూడా తాముచేసిన మరో పొరబాటని మాకెన్ వ్యాఖ్యానించారు. ఇలా కొన్నిసార్లు పొత్తులు, కొన్నిసార్లు కత్తులు కాంగ్రెస్, ఆప్ కొనసాగించడంతో చూసేవారికి అదో చోద్యంలా తయారైంది. కేజ్రీవాల్ పోటీ చేస్తున్న గోల్‌మార్కెట్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఆయనకు ప్రత్యర్థిగా కాంగ్రెస్ షీలాదీక్షిత్ కుమారుడైన సందీప్ దీక్షిత్‌ను నిలబెట్టడంతో అదికూడా వివాదాస్పదమవుతోంది. బిజెపి,కాంగ్రెస్ తమ అభ్యర్థులఎంపికలో ఒకరినొకరు సంప్రదించుకొంటున్నాయనీ, ఆప్‌ను ఓడించడానికి ఉమ్మడి వ్యూహం రూపొందిస్తున్నాయనీ పరిశీలకుల అంటున్నారు. ఆరునెలలక్రితం సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుపెట్టుకోవడంవల్ల ఆప్‌కు ఎటువంటి ప్రయోజనం లేకపోయింది. రాజధానిలోని ఏడులోక్ సభస్థానాలను 55శాతం ఓట్లతో బిజెపి ఎగరేసుకుపోయింది. అప్పట్లో బిజెపికికాంగ్రెస్ సహకరించిందనే ప్రచారంకూడా జరిగింది. అందుకే ఇప్పుడు కాంగ్రెస్‌కు బిజెపి సహకరిస్తోందనీ,చాలా బలహీనంగా ఉన్న అభ్యర్థులనే బిజెపి ఎంపికచేస్తోందనీ ఆప్ ఆరోపిస్తోంది. గోల్ మార్కెట్‌లో ఆప్ నుంచి కేజ్రీవాల్, కాంగ్రెస్ నుంచి సందీప్‌దీక్షిత్ పోటీ చేస్తుండగా, బిజెపి నుంచి మాత్రం రాజకీయాలతో అంతగా సంబంధంలేని ఒకరు పోటీచేస్తున్నారు. అంటే కాంగ్రెస్ గెలుపుకోసం బిజెపిత్యాగానికి సిద్ధమవుతోందన్నమాట. అయితే ఈ ఫార్ములా అన్నివేళలా అంతగా ఉపయోగించకపోవచ్చు. కేజ్రీవాల్ లిక్కర్ కేసు నుంచి బయటపడకపోవడంతో ఈసారి అది ఆయనకు ఎక్కువమైనస్ అవుతుందనీ, ఆకారణంగా తమ గెలుపు తేలికవుతుందనీ కాంగ్రెస్ భావిస్తోంది. కానీ గత రెండు ఎన్నికలలో 90శాతం సీట్లను సాధించి చాలా బలమైన స్థానంలో ఉన్న ఆప్‌ను కాంగ్రెస్‌ఒంటరిగా ఢీ కొనడం సాహసమే అనిపి స్తుంది. 2015, 20లో జరిగిన ఎన్నికల్లో ఒక్కసీటునైనా సాధించలేకపోయిన కాంగ్రెస్‌ఓట్లశాతం కూడా 4.26కు క్షీణించింది. ఆప్‌కు ఈసారిఓట్ల శాతం తగ్గే అవకాశం ఉన్నా,దానిని కాంగ్రెస్ చేజిక్కించుకోవడం కూడా కష్టమేనని చెప్పవచ్చు. గత 15 సంవత్సరాలుగా తిరిగి కోలుకోలేని దెబ్బలను కాంగ్రెస్ తినడంతో దాదాపు అన్ని నియోజకవర్గాలలోనూ చాలా బలహీనపడినట్లే కనిపిస్తోంది. ఆప్ దూకుడుకు కాంగ్రెస్ కళ్లెం వేయడం ఇప్పట్లో సాధ్యం కాదనే పరిశీలకులు అంటున్నారు. ●



కేజ్రీవాల్

---

జర్మనీ

# చట్టసభ రద్దుకు దారితీసిన సంక్షోభం

గన్ని మోహన్

ప్రపంచంలో దాదాపు 50కి పైగా దేశాల్లో పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న తరుణంలో అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా యూరోప్‌లోని కీలక దేశంగా భాసిల్లుతున్న జర్మనీ అంతర్గత సంక్షోభంలో చిక్కుకుంది. అక్కడి ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్‌ను అవిశ్వాసంతో దించివేయడంతో దేశ అధ్యక్షుడు ఫ్రాంక్ వాల్టర్ స్టీన్‌మీయర్ ఈ వారాంతంలో జర్మనీ దిగువసభను రద్దుచేసి పార్లమెంటు ఎన్నికలకు పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 23వ తేదీ ఎన్నికలు నిర్వహించేందుకు స్టీన్‌మీయర్ సిద్ధం అయ్యారు. దేశంలో నెలకొన్న అంతర్గత సమస్యలను పరిష్కరించుకునేందుకు ముందు సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు కావాలని అందుకు పార్లమెంటును రద్దుచేసి ఎన్నికలకు వెళ్లడం ఒక్కటే మార్గమని అధ్యక్షుడు భావించారు. ఇప్పటివరకూ ఛాన్సలర్‌గా ఉన్న ఒలాఫ్ షోల్జ్ అవిశ్వాస తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో నెగ్గుకు రాలేకపోవడంతో ఆయన పదవీచ్యుతి తప్పలేదు. తన ప్రభుత్వంలో ఉన్న ఆర్థిక మంత్రి క్రిస్టినా లిండర్‌ను మార్చివేసి ఆమె స్థానంలో జార్గ్ కుకీస్‌ను ఆర్థిక మంత్రిగా ప్రకటించడం విపక్షాలకు సైతం సుతరాము ఇష్టం లేదు. దీనికితోడు మూడుపార్టీల సంకీర్ణంలో ప్రధాన పార్టీకి సైతం చెప్పకుండా ఆర్థిక మంత్రిని మార్చడంపై సంకీర్ణ మిత్రుల్లో ఒకరు మద్దతును ఉపసంహరించుకున్నారు. ఫలితంగా అవిశ్వాస తీర్మానంపై విపక్షం సులువుగానే విజయం సాధించింది. అప్పటినుంచే జర్మనీలో అంతర్గత సంక్షోభం కొనసాగుతూ ఉంది. కొత్త ప్రభుత్వం ఏర్పాటయినా మెజార్టీపై రాజకీయ పార్టీల మధ్య సఖ్యతకానీ లేదా అవగాహన ఒప్పందం కానీ లేకపోవడంతో పార్లమెంటును రద్దుచేసి తాజా ఎన్నికలకు వెళ్లడమే మంచిదని అధ్యక్షుడు భావించారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి తన ప్రసంగంలో దేశానికి మంచి జరగాలంటే కొత్త ఎన్నికలే సరైన మార్గమని భావించి పార్లమెంటును రద్దుచేసి ఫిబ్రవరి 23నే ఎన్నికలు నిర్వహిస్తామని కూడా ప్రకటించారు. ఛాన్సలర్‌గా ఏంజెల్లా మర్కెల్ దిగిపోయిన తర్వాత నుంచి జర్మనీలో అంతర్గతసంక్షోభం చుట్టుముడుతూనే ఉంది. రెండో ప్రపంచ యుద్ధం కాలం నుంచి కూడా జర్మనీ రాజ్యాంగం పార్లమెంటు అంటే జర్మనీ భాషలో బుండె స్టాగ్‌ను రద్దు చేసేందుకు అనుమతించదు. అయి తే అధ్యక్షుడు ఎన్నికలు నిర్వహించే లక్ష్యంతో తనకు ఉన్న విచక్షణాధికారాలతో రద్దు చేసే వెసులుబాటు ఉంది. ఇందుకోసం కనీసం 21 రోజుల వ్యవధి ఉంటుంది. ఒకసారి పార్లమెంటు రద్దయితే 60రోజుల్లోపు ఎన్నికలు నిర్వహించాలి. ఇప్పుడు జర్మనీ అధ్యక్షుడు ఈ దిశగానే ఎన్నికల నిర్వహణకు మొగ్గుచూపించారు. రెండోప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత జర్మనీలో పార్లమెంటును రద్దు చేయడం ఇది నాలుగోసారి. 1972లో అప్పటి ఛాన్సలర్ విల్లీ బ్రాండిట్ హయాంలో ఒకసారి, 1982లో హెల్మట్ కౌల్, 2005లో గెర్హార్డ్ ష్రోడర్ హయాంలో నాలుగోసారి పార్లమెంటును రద్దు చేసారు. అయితే అప్పటి ఛాన్సలర్ ష్రోడర్ విశ్వాస పరీక్షను నిర్వహించి ముందస్తు ఎన్నికలకు వెళ్లేందుకు వ్యూహం వేస్తే ఆనాడు మధ్యేవాద నాయకురాలు ఏంజెల్లా మర్కెల్ ఈ విశ్వాసపరీక్షను సవాల్ చేసింది. అయినా కూడా ష్రోడర్ స్వల్ప మెజార్టీతో కనిపించినా మర్కెల్ నెగ్గుకొచ్చారు. ఆతర్వాత ఆమె స్థానంలో ఒలాఫ్ షోల్జ్ వచ్చారు. ప్రస్తుత పరిస్థితులనుబట్టి ఎన్నికల నిర్వహణ అత్యంత కీలకం అని స్వేచ్ఛగా పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ ముఖ్యమని ప్రజల తీర్పుతోనే సుస్థిర ఏకపార్టీ ఆధిక్యం ఉన్న ప్రభుత్వం ఏర్పాటు కావాలని జర్మనీకి అలాంటి ప్రభుత్వమే ఇప్పుడు అత్యవసరమని స్టీన్‌మియర్ చెపుతున్నారు. రోమన్ ఎన్నికల్లో జరిగిన అవకతవకలను పరిగణనలోనికి తీసుకుని ఇలాంటి ఎన్నికలు జర్మనీలో ఉండకూడదన్న లక్ష్యంతోనే ముందస్తు ఎన్నికలకు పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు. సోషల్ డెమొక్రాట్‌అయిన ఒలాఫ్‌షోల్జ్ ప్రస్తుతం కేర్‌టేకర్ ప్రభుత్వం అధిపతిగా ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యేంత వరకూ ఆయనే కొనసాగుతారు. కన్సర్వేటివ్ పార్టీనేత ఫ్రెడ్రిక్ మెర్జ్ తనవంతు వ్యూహాలతో ముందుకు వచ్చినా అధ్యక్షుడి ప్రకటనతో డీలాపడిపోయారు. తరచూ షోల్జ్‌పై విమర్శలతో ధ్వజమెత్తే నాయకుడు ఫ్రెడ్రిక్ అనవసర పన్నులు విధించారని, కఠిన ఆంక్షలు అమలు చేసారన్న విమర్శలతో షోల్జ్‌ను తికమకపెట్టిన ఫ్రెడ్రిక్ ఎన్నికలు లేకుండా అధికారాన్ని మాత్రం హస్తగతం చేసుకోలేకపోయారు. ప్రస్తుతం జర్మనీ పార్లమెంటులో సోషల్ డెమొక్రాట్లు కంటే పది పాయింట్ల ఆధిక్యంలో కన్సర్వేటివ్‌లు ఉన్నారు. మరో పార్టీ ఆల్టర్నేటివ్‌ఫర్ జర్మనీ కూడా ఎస్‌పిడికి సమాంతరంగా పెరుగుతూ వస్తోంది. ఇక మరో సంకీర్ణ భాగస్వామి గ్రీన్స్ పార్టీ నాలుగో స్థానంలో ఉంది. మెజార్టీ పార్టీలు ఆల్టర్నేటివ్‌ఫర్ జర్మనీ పార్టీకి అధికారం ఇవ్వడానికి సుతరాము అంగీకరించడం లేదు. వీటన్నింటినీ ఆలోచించిన అధ్యక్షుడు స్టీన్‌మియర్ వచ్చే ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తే అటు యూరోపియన్ పార్లమెంటుకు సైతం ప్రాతినిధ్యం వహించేందుకు వీలు కలుగుతుందని భావించి ఎన్నికలకు మొగ్గు చూపించినట్లు తెలుస్తోంది. మొత్తంగా చూస్తే యూరోపియన్ యూనియన్‌లో అత్యంత కీలకంగా కొనసాగే దేశంలో కూడా అంతర్గత కల్లోలం తప్పలేదు. సరికదా ఈ సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు ఎన్నికలు ఒక్కటే మార్గంగా ఎంచుకోవాల్సిన పరిస్థితి ఈ అభివృద్ధి చెందిన దేశానికికూడా తప్పలేదు. కేవలం ఒక ఆర్థికమంత్రిని మార్చడంతో ప్రభుత్వం సంక్షోభంలోకి వెళ్లిపోయిందంటే జర్మనీ రాజకీయ చైతన్యం ఏపాటితో ఇటే అవగతం అవుతుంది. యూరోపియన్ యూనియన్ దేశాలన్నింటిపైనా పట్టుచూపించే సామర్థ్యం ఉన్న దేశంగా భాసిల్లిన ఈయూరోప్ దేశానికి ఇప్పుడుఅంతర్గత సంక్షోభంతో సుస్థిరప్రభుత్వం ఏర్పాటుకు సతమతమవుతున్నట్లు అక్కడి పరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయనడంలో ఎలాంటి సందేహంలేదు. ●



స్టీన్‌మీయర్

---

# దేశంలో పేదరికం ఏ మేరకు తగ్గింది?

బొల్లిముంత సాంబశివరావు

భారతదేశంలో గ్రామీణ పేదరికం 2022–23 నాటికి 7.2 శాతానికి, పట్టణ పేదరికం 13.7 నుండి 4.6 శాతానికి తగ్గిందని, సగటు కుటుంబ వార్షిక నికర ఆదాయం 86,637 నుండి 1,72,000 పెరిగిందని, 2030నాటికి ఏడు ట్రిలియన్ ( 1ట్రిలియన్ వెయ్యి కోట్ల డాలర్లు. రూపాయల్లో లక్షకోట్లు) డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుందని, ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉద్భవిస్తుందని ప్రభుత్వ సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, ప్రపంచబ్యాంకు ప్రచారం చేస్తున్నాయి. కానిదేశంలోని పరిస్థితులు అందుకు పూర్తిభిన్నంగాఉన్నాయి. దావోస్లో 2023లో జరిగిన ప్రపంచ ఆర్థిక ఫోరమ్ ప్రారంభం రోజున ప్రచురితమైన ఆక్స్ఫామ్యొక్క సర్వైవల్ ఆఫ్దిరిచెస్ట్ వేదిక ప్రకారం 2021లో భారతదేశంలో అగ్రశ్రేణి 1 శాతం మంది ధనవంతులు, మొత్తం దేశసంపదలో 40.5 శాతంపైగా కలిగిఉన్నారు. దిగువ జనాభా(70కోట్లు) మొత్తం సంపదలో 3శాతం మాత్రమే కలిగిన ఉన్నారు. కోవిడ్ ప్రారంభమై నవంబర్ 2022 వరకు భారతదేశంలోని బిలియనీర్ల వారి సంపదలో 121వృద్ధిసాధించారని, అదే కాలంలో ఆకలితో ఉన్న భారతీయుల సంఖ్య 190 నుండి 350 మిలియన్లకు పెరిగిందని పేర్కొంది. క్రెడిట్సూయిస్ రీసెర్స్ ఇన్స్టిట్యూట్ గ్లోబల్ రిపోర్టు ప్రకారం 2018లో భారతదేశం మొత్తం సంపద 3,881 లక్షలకోట్లు. అందులో 3,012.28 లక్షలకోట్లు (78)కి సమానమైన సంపద దేశంలోని 20శాతం సంపన్నుల ఆధీనంలో ఉంది. 10 జనాభా దేశ సంపదలో 73శాతం కలిగి ఉన్నారు. వీరిలో అత్యంత సంపన్నులైన ఒకశాతం మంది 991.6 లక్షల కోట్ల సంపద కలిగి ఉన్నారు. దేశంలోని బిలియనీర్ల సంపద కేంద్రప్రభుత్వవార్షికసంవత్సరబడ్జెట్ కంటే ఎక్కువ. 40శాతం దేశప్రజలువద్ద 869.52 లక్షలకోట్ల(22.4) సంపదఉంది. వీరు మధ్యతరగతి వర్గంఉన్నారు. మిగతా 40శాతం పేదల సంపద34 లక్షలకోట్లు మాత్రమేనని నివేదికపేర్కొంది. దీన్ని గమనిస్తే దేశసంపద ఎవరివద్ద పోగుబడి ఉందో వెల్లడిఅవుతుంది. భారతదేశంలోని జనాభాలో 34శాతం మంది రోజుకి వంద రూపాయలకంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్నారు. 47.3 మందిరెండు వందలలోపు ఆదాయంతో జీవిస్తున్నారు. జనాభాలో కేవలం 0.2 మంది రోజుకు 1000 రూపాయలపైగా ఖర్చుచేస్తున్నారు. (ఇది ఇండియా ఫోరమ్జర్నల్లో ప్రచురించబడింది). ఒకశాతంగా ఉన్నవారు పెద్దమొత్తంలో సంపదపోగు చేసుకోవటమేకాకుండా, దానిని కూడబెట్టుకుంటారని చెప్పింది. అందువల్ల సంపదల్లో అసమానతలకు దారితీసింది. ప్రాథమిక సౌకర్యాలు పొందటంలో వ్యత్యాసాలను చూపడంద్వారా పేదరికంలేని భారతదేశం ప్రకటనలను కూడా సర్వే సవాల్చేసింది. ప్రపంచదేశాల్లో మార్కెట్ ఆధారిత వ్యవస్థలను అధ్యయనం చేసే ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్కో ఆపరేషన్ అండ్ డెవలప్మెంట్ (ఓఈసీడి)తో కలిసి ప్రపంచబ్యాంక్చేసిన అధ్యయనం 20వేల లోపు ఆదాయం ఉన్నవారిని పేదలుగా పేర్కొంది. మోడీ ప్రభుత్వ ఆధ్వర్యంలోని నీతిఆయోగం మాత్రం గ్రామీణ ప్రాంతంలో ప్రజలనెలసరి ఖర్చు2,112 రూపాయలు, పట్టణ ప్రజల ఖర్చు 3,157రూపాయలుగా చెప్పి, ఈ ఖర్చుచేసే వారంతా పేదరికం నుంచి బయటపడ్డారంటున్నది. ఈ మొత్తంతో నీతిఆయోగ్ అధికారులు గ్రామాలకు వెళ్లి నివ సించి జీవితం ఎంతసంతోషంగా ఉందో నివేదించాలి. భారతదేశంలో 5శాతం మించి పేదలు లేరని చెబుతున్న నీతిఆయోగ్ 80కోట్లమందికి 5 కిలోల బియ్యాన్ని ఉచితంగా మోడీ ప్రభుత్వం ఎందుకు పంపిణీ చేస్తున్నది. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే659 నెలలమధ్య వయస్సు పిల్లలలో రక్తహీనత 67శాతంగా ఉందని, 31 శాతంమంది పిల్లలు ఎత్తుపెరగడంలో లోపంఉందని,



42.2శాతం గ్రామీణ ప్రాంతంలో, 19.9 శాతం పట్టణ ప్రాంతంలో పిల్లలు బలహీనంగా ఉన్నారని, తక్కువబరువు పిల్లలు గ్రామీణ ప్రాం తంలో32.8, పట్టణప్రాంతంలో 29.1 ఉన్నారని, పేద కుటుంబాల్లో శిశుమరణాలు 56.3 ఉన్న వివరాలను కుటుంబ ఆరోగ్యసర్వే ఎందుకు నమోదు చేసింది. మహాత్మాగాంధీ గ్రామీణ పథకం కింద15 కోట్ల మంది క్రియాశీలక నమోదు కార్మికులు ఎందుకు ఉన్నారు. దేశంలో సగటు తలసరి ఆదాయాన్ని లెక్కించటంలో కూడావాస్తవంలేదు. ఒకనిర్దిష్ట ప్రాంతంలోని వ్యక్తి సగటు ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకోవాలి. మొత్తం ప్రాంతం ఆదాయాన్ని దాని మొత్తం జనాభాతో భాగించడం ద్వారా వచ్చే సంఖ్యకాబట్టి కొన్ని జనాభా విభాగాల ఆదాయం పెరిగినప్పుడు, అది తలసరి ఆదాయాన్ని పెంచుతుంది. భారతదేశంలో తలసరి ఆదాయం పెరుగుదల కూడా అలాంటిదే. పేద, మధ్య తర గతి,బిలియనీర్ల ఆదాయం కలిపితలసరి ఆదాయాన్ని లెక్కించారు. ఫలితంగా తలసరి ఆదాయం పెరిగింది. వాస్తవంలో పేదల ఆదాయం పెరగదు. ఇదే తలసరి ఆదాయంలో దాగి ఉన్న మోసం. బడా పరిశ్రమాధిపతులకు చౌకగా కూలీలు లభించటం కోసం, భారత దేశంలో వ్యవసాయరంగం నుంచి 40 కోట్లమంది ప్రజలను నగరాలకు వలసబాట పట్టించాలని ప్రపంచబ్యాంక్ 1996లో భారత పాలకులను కోరింది. ఈ జనాభా బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీల ఉమ్మడి జనాభా కన్నా ఎక్కువ. ప్రపంచ బ్యాంకు కోరిన విధం గానే మోడీప్రభుత్వం పంటల ఉత్పత్తి ఖర్చులు పెరిగేలా ఎరువుల, విత్తనాల, పురుగు మందుల, డీజిల్ ధరలుపెంచింది. పంటలకు న్యాయమైన ధరలు ప్రకటించి చట్టబద్ధత కల్పించ నిరాకరించింది. ధాన్యం కొనుగోళ్ల నుంచి తప్పుకుని రైతాంగాన్ని మార్కెట్ శక్తుల దోపిడీ గురిచేసింది. ఫలితంగా వ్యవసాయం దండగ మార్చింది. ఫలితంగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో రైతు సగటు అప్పు 76వేల నుండి 2లక్షలపైగా ఉంది. పాలకుల విధానాల ఫలితంగా గత30 సంవత్సరాల్లో 4లక్షల మంది రైతులు బలవన్మరణాలపాలైయ్యారు. వ్యవసాయంలో అవసరానికి మించి యంత్రాలు ప్రవేశపెట్టి గ్రామీణ ఉపాధిని మోడీప్రభుత్వం గణనీయంగా తగ్గించింది. ఫలితంగా లక్షలాది వ్యవసాయకూలీలు, పేదరైతులు ఉపాధికోసం పట్టణాలకు వలస బాటపట్టేలా చేసి ప్రపంచబ్యాంకు కోరికను తీరుస్తున్నది. భారత ఆర్థికవ్యవస్థ 2030 నాటికి 3.36 ట్రిలియన్ డాలర్ల నుండి ఏడు ట్రిలియన్ డాలర్లకు అభివృద్ధి చెందుతుందని, అందుకు మౌలికసదుపాయాల కోసం 2.2 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడి అవసరమని రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్నైట్ఫ్రాంక్ పేర్కొంది. ఏడు ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థ కోసం 2.2 ట్రిలియన్ల డాలర్లు పెట్టుబడిముందుగా పెట్టడమంటే బడాపారిశ్రామికవేత్తల, బహుళజాతి సంస్థల వ్యాపారాల అభివృద్ధికి, వారిసంపదలను పెంచుకోవటానికి కావాల్సిన అన్నిరకాల మౌలికసదుపాయాలకోసం ఖర్చుచేయటం తప్ప, దేశఅభివృద్ధికి, సామాన్య ప్రజల అభివృద్ధికి మాత్రంకాదు. తమసంపదను బిలియనీర్లు మరింత పెంచుకోవడానికి మాత్రమే. దేశంలో పెరుగుతున్న ఆర్థిక వ్యత్యాసాలు, సంపదకేంద్రీకరణ, పేదరికం, నిరుద్యోగం, రైతుల బలవన్మరణాలు గమనించినప్పుడు ప్రస్తుత దేశఆర్థికవ్యవస్థ ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించేది కాదని కొద్దిమంది కోటీశ్వరుల సంపదను పెంచేదని ఎవరికైనా అర్థంఅవుతుంది. ప్రస్తుత దోపిడీ వ్యవస్థను రద్దుచేసి బిలియనీర్ల సంపదను జాతీయం చేసి, భూస్వాముల భూములు, సెజ్లపేరుతో వేలాది ఎకరాలు స్వాధీనం చేసుకున్న భూఎస్టేట్ దారుల భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచే నూతన ప్రజాతంత్రవ్యవస్థ ఏర్పడితేనే దేశంలోప్రజల ఆర్థికవ్యవస్థ ఏర్పడి పేదరికం తగ్గుతుంది. ●



శనివారం న్యూఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌వద్ద మన్మోహన్ సతీమణి, కుమార్తెలతో వస్తున్న రాహుల్ గాంధీ



శనివారం న్యూఢిల్లీలో అశేష అభిమానుల మధ్య మన్మోహన్ అంతిమయాత్ర దృశ్యం

# ఏదీ మన్మోహన్ స్మారక స్తూపం?

## కేంద్రం ఏర్పాటు చేయకపోవడం అవమానకరం

### మోడీ ప్రభుత్వాన్ని విమర్శించిన రాహుల్ గాంధీ, స్పందించిన బిజెపి

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** మాజీ ప్రధాని, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్‌సింగ్ అంత్యక్రియల సందర్భంగా రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. మాజీ ప్రధాని దివంగత నేత డాక్టర్ మన్మోహన్‌సింగ్ స్మారక స్థూపాన్ని సూచించలేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ మోడీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. 2004 నుండి 2014 వరకు దేశ ప్రధానిగా సేవలందించిన గొప్ప దార్శినికుడు డాక్టర్ మన్మోహన్‌సింగ్ సింగ్ 92 ఏళ్ల వయసులో డిసెంబర్ 26న ఢిల్లీ ఎయిమ్స్‌లో కన్నుమూసారు. ఈ రోజు అధికార లాంఛనాలతో ఢిల్లీ నిగమ్‌బోధ్‌లో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. మన్మోహన్ స్మారక చిహ్నం ఏర్పాటుపై మోడీ ప్రభుత్వం మాజీ ప్రధానిని అవమాని స్తుందంటూ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. భారత ముద్దుబిడ్డ, సిక్కు వర్గంలోనే మొదటి ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్య క్రియలు ప్రభుత్వం నిగమ్‌బోధ్‌లో నిర్వహిం చడం ఆయనను అవమానించినట్లేనన్నారు. ఆర్థికరంగాన్ని ఉన్నతస్థాయిలో నిలబెట్టి, దేశంలోని పేద, వెనుకబడిన ప్రజలకు ప్రోత్సాహక ప్రణాళికలు అమలు చేసిన మానవతావాదికి సరైన గౌరవం దక్కలేదంటూ రాహుల్‌గాంధీ ఎక్స్‌లో పోస్టు చేశారు. మరణా నంతరం మాజీ ప్రధానులకు తుది వీడ్కోలు పలికి శ్రద్ధాంజలి ఘటించుకునే సందర్భంలో కూడా వారికి ఇటువంటి పరిస్థితులు ఉండటం దురదృష్టకరమన్నారు. దేశం గర్వించదగ్గ గొప్ప ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు ఈ విధంగా జరగడం బాధాకరమన్నారు. మాజీ ప్రధాని అంత్యక్రియ లపై కాంగ్రెస్ చేసిన విమర్శలను బిజెపి ఖండించింది. బిజెపి అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా మాట్లాడుతూ రాహుల్ గాంధీ అంత్య క్రియల సందర్భంలో కొత్త రాజకీయాలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు ధన్యవాదాలు తెలుపుతున్నామ న్నారు. అంత్యక్రియలను కూడా రాజకీయం చేయడం సిగ్గుచేటన్నారు. పదేళ్లకాలం ప్రధానిగా చేసిన మన్మోహన్‌సింగ్ గౌరవార్థం ఆయన స్మారక స్థూపం ఏర్పాటు నిర్ణయాన్ని కేబినెట్ మీటింగ్‌లో చర్చించామని, అదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీకి, మన్మోహన్ సింగ్ కుటుంబానికి లేఖ ద్వారా తెలియపరచామని వెల్లడించారు. దేశమే కాదు, ప్రపంచమే గుర్తుపెట్టుకునే విధంగా ఆయన స్మారకస్థూపాన్ని ఏర్పాటు చేస్తామని పాత్రా విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. సొంత పార్టీ నేతలైన మాజీ ప్రధాని పివి నరసింహారావు, మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీల పట్ల కాంగ్రెస్ పార్టీ వ్యవహ రించిన తీరును గుర్తు చేస్తూ విమర్శించారు. డాక్టర్ సింగ్ భౌతికకాయాన్ని పూలతో అలంక రించిన వాహనంలో అధికార లాంఛనాలతో ఢిల్లీలోని నిగమ్‌బోధ్‌లో అంతిమ సంస్కరణలు నిర్వహించారు. అంతిమయాత్రలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, కాంగ్రెస్ అగ్రనే తలు సోనియాగాంధీ, మల్లిఖార్జునఖర్గే, జైరాం రమేష్, బిజెపి నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు.

## నిరాహారదీక్ష చేస్తున్న రైతునేతకు సహాయం అందనివ్వరా?

### రైతు సంఘాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** రైతు సంఘాల నేతలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తున్నా ఆయనకు వైద్య సహాయం అందకుండా అడ్డుకుంటున్న రైతు సంఘాల తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుబట్టింది. నిజంగా ఆయన క్షేమం కోరుకునేవారైతే అలా ఆడ్డుకోరనే విషయాన్ని వారికి తెలియజేయాలని జస్టిస్ సూర్యకాంత్ పంజాబ్ చీఫ్ సెక్రటరీకి సూచించారు. దల్లేవాల్‌కు వైద్య సహాయం అందించాలన్న ఆదేశాలను అమలుచేయకుండా కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారంటూ పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వంప్రధాని కార్యదర్శికి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు వ్యతిరేకంగా దాఖలన వ్యాజ్యంపై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. నిరవధిక దీక్షను కొనసాగిస్తున్న దల్లేవాల్‌కు వైద్య సహాయం అందేలా చూడాలని తాము పంజాబ్ ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చామని అయితే వాటిని అమలు చేయడానికి రాష్ట్రం చేస్తున్న ప్రయత్నాలపై కోర్టు సంతృప్తి చెందలేదని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు.

ఈ విషయంలో పంజాబ్ రాష్ట్రానికి ఏదైనా సహాయం అవసరమైతే, కేంద్ర ప్రభుత్వం మద్దతివ్వాలని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొంది. ఈ కేసుపై తదుపరి విచారణను డిసెంబర్ 31న చేపట్టనున్నట్లు వెల్లడించింది. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం వంటి డిమాండ్లతో నవంబరు 26నుంచి జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ పంజాబ్, హర్యానా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్ద నిరవధిక నిరసన దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే.

## ఆ నలుగురి చేతిలో బందీగా బిహార్ సిఎం

### మాజీ డిప్యూటీ సిఎం తేజస్వీయాదవ్ ఆరోపణ

**పాట్నా, డిసెంబరు 28:** బీహార్ మాజీ డిప్యూటీ సిఎం తేజస్వీయాదవ్.. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ కార్యక్రమంలో భాగంగా బీహార్ సిఎం నితీశ్‌కుమార్ మరోసారి కూటమి మారతారా? అనే ఊహాగానాలపై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ ఈ ఊహాగానాలకు ఎటువంటి ఆధారా ల్లేవని అన్నారు. ఆయన ఎప్పుడు ఎక్కడ ఉంటారో ఎవరికీ తెలియదని పేర్కొన్నారు. అయితే నితీశ్ ముఖ్యమంత్రిగా న వ ర్థ వ ం త ం గా వ్యక్తం చేశారు.

ప్రభుత్వానికి సంబంధించిన విషయాల్లో ఆయన సొంతంగా నిర్ణయాలు తీసుకోవడం లేదని, ముఖ్యంగా నలుగురునేతల చేతిలో ఆయన బందీగా మారారని ఆరోపించారు. అందులో ఇద్దరు ఢిల్లీలో ఉండగా.. మరో ఇద్దరు ఆయన పక్కనే ఉన్నారని అన్నారు.

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ T.G. లిమిటెడ్
ఆపరేషన్ బంజారా హిల్స్ సర్కిల్
టెండర్ ప్రకటన: 11/2024-25 (పత్రికా ప్రకటన)
TGSPDCL i) CBD B హిల్స్‌లో ఇంటర్ లింకింగ్ లైన్ 11KV లక్ష్మీనగర్ & CTI&AG కాలనీ ఫీడర్. 2) IOCL కు 1 No నాన్ డొమెస్టిక్ లోడ్‌కు సరఫరా (3వ విస్తరణ జనరల్). 3) బేగంపేట వద్ద విజయ బంజారా సంక్షేమ సంఘానికి 63 KVA DTR యొక్క స్థాపన. 4) 11KV పద్మాలయా ఫీడర్ విభజన పనుల కొరకు అనుభవం గల వివిధ కాంట్రాక్టరుల నుండి సీల్డ్ బిడ్స్ కోరుతున్నది మరియు టెండర్లు ఫ్లోట్ చేయాలని ఉద్దేశిస్తోంది. తదుపరి వివరాలకు దయచేసి www.tgsouthernpower.org వీక్షించండి.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ బంజారాహిల్స్ సర్కిల్.
DIPR.NO. 8370-PP/CL/ADVT/1/2024-25 తేదీ: 28.12.2024

## పాక్‌పై అఫ్ఘాన్ ప్రతీకార దాడులు

**ఇస్లామాబాద్:** పాకిస్థాన్‌పై ఆఫ్ఘనిస్తాన్ ప్రతీకార దాడులకు దిగింది. దీనిలో భాగంగా పాక్‌లోని కొన్ని స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపింది. ఈ విషయాన్ని అఫ్గన్ రక్షణ మంత్రి త్వశాఖ వెల్లడించింది. పాకిస్థాన్‌పై అఫ్ఘాన్ ప్రతీకార దాడులకు దిగింది. ఆ దేశంలోని కొన్ని ముఖ్యమైన ప్రాంతాలు, రహస్య స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేశాం అని రక్షణ శాఖ ప్రతినిధి ఇనాయతుల్లా క్వార్జామి ఎక్స్ వేదికగా వెల్లడించారు. పాక్‌పై ఈ దాడులు ఎలా చేశారు. దీనిలో ఎంతమంది మరణిం చారనే అంశాలను ప్రతినిధి ప్రస్తావించలేదు. అయితే తాలిబన్లకు మద్దతు గల ఓ మీడియా సంస్థ మాత్రం ఈ దాడుల్లో 19 మంది పాకిస్తాన్ సైనికులు మరణించారని కథనంలో పేర్కొంది. తాలిబన్ల దాడులపై ఇప్పటివరకు పాక్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. కాగా అఫ్గాన్‌ను తాలిబన్‌లు ఆక్రమించుకున్న తర్వాత సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల తమ దేశంలో జరిగిన పలు ఉగ్ర దాడులకు తాలిబన్లే కారణమని పాకిస్తాన్ ఆరోపిస్తోంది.

ఈ ఆరోపణలను తాలిబన్ వర్గాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఈ యేడాది మార్చిలో అఫ్గాన్‌పై దాడులు చేసిన పాక్ ఇటీవల మరోసారి వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో ఇప్పటివరకు 46 మంది ప్రాణాలు కోల్పోగా పలువురి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల్లో చిన్నారులు, మహిళలు కూడా ఉన్నట్లు తాలిబన్ ప్రభుత్వం వెల్లడించింది. ఈ దాడులపై పాక్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన రాలేదు. తమ దేశంపై దాడులకు పాల్పడిన వారిపై ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించిన అఫ్ఘానిస్తాన్ తాజాగా దాడులకు దిగింది.

## బోరుబావిలో పడిన చిన్నారికోసం ఆరురోజులుగా శ్రమిస్తున్న సిబ్బంది!

**జైపూర్, డిసెంబరు 28:** పొలంలో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు బోరుబావిలో పడిపోయిన మూడేళ్ల చిన్నారిని కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బోరుబావిలో 150 అడుగుల వద్ద ఉన్న చేతనను బయటకు తీసేందుకు దాదాపు ఆరురోజులుగా సహాయ సిబ్బంది శ్రమిస్తున్నారు. సోమవారం ఈ ఘటన జరగ్గా ఇప్పటి వరకు చిన్నారిని బయటకు తీయకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. తన కుమార్తెను రక్షించాలంటూ బాలిక తల్లి అధికార యంత్రాంగాన్ని వేడు కుంటున్నారు. రాజస్థాన్‌లోని కోతపుత్లీ, బెహ్రార్ జిల్లాలో చేతన అనే చిన్నారి తండ్రి పొలంలో ఆడుకుంటూ 700 అడుగుల బోరుబావిలో పడి పోయింది. 150 అడుగుల లోతు వద్ద బాలిక చిక్కుకున్నట్లు అధికారులు గుర్తించారు. తొలుత కుటుంబసభ్యులు ఆ పాపను రక్షించేందుకు యత్నించగా మరింత కిందకు జారుకుంది. ఈ



క్రమంలోనే ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, స్థానిక పోలీసు సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. పైపుతో బోరు బావి లోకి ఆక్సిజన్ పంపిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

క్లిప్‌ల సాయంతో 30 అడుగులు పైకి లాగినట్లు వెల్లడించారు. మరోవైపు చిన్నారి చిన్నారి పడి పోయిన బోరుబావికి సమాంతరంగా సొరంగం తవ్వడంపై అధికారులు దృష్టి సారించారు. తద్వారా బాలిక వద్దకు నిపుణులు చేసుకుని బయటకు తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకు ర్యాట్ హోల్ మైనర్స్ సహాయం తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఎన్ని సవాళ్లు ఎదురైనప్పటికీ చిన్నారిని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు కొనసాగి స్తున్నారు.

## అత్యాచారానికి గురైన అన్నా వర్సిటీ విద్యార్థినికి రూ.25లక్షల పరిహారం అందించాలి: మద్రాసు హైకోర్టు

**చెన్నై, డిసెంబరు 28:** తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నా వర్సిటీ ప్రాంగణంలో ఓ విద్యార్థినిపై జరిగిన అత్యాచార ఘటన రాష్ట్రంలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ క్రమంలోనే దీనిపై విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు ఘటనపై విచారణ జరిపేందుకు సిట్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ సిట్‌లోని ముగ్గురు సభ్యులు మహిళా ఐపిఎస్ అధికారులే ఉండాలని స్పష్టం చేసింది. అంతేగాక బాధితురాలికి రూ.25 లక్షల పరిహారం అందించాలని రాష్ట్ర సర్కార్‌కు ఆదేశాలు జారీ చేసింది.

ఈ కేసును సిబిఐకి అప్పగించాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ పరిణామాల కారణంగా విద్యార్థిని చదువుపై ఎలాంటి ప్రభావం పడకూడదని తెలిపింది. ఆమె నుంచి ఫీజు వసూలు చేయవద్దని వర్సిటీని న్యాయస్థానం ఆదేశించింది. చెన్నై అన్నా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థిని డిసెంబరు 23న రాత్రి తన స్నేహితుడితో కలిసి వర్సిటీ ప్రాంగణంలో మాట్లాడుతుండగా అక్కడికి ఇద్దరు వ్యక్తులు వచ్చారు.

ఆమె స్నేహి తుడిపై దాడి చేసి అక్కడి నుంచి పంపించేశారు. అనంతరం తనపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమెను ఫొటోలో తీసి, తమపై ఫిర్యాదు చేస్తే వాటిని సామాజిక మాధ్యమాల్లో పెడతామని బెదిరించారు.

దీనిపై బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సిసి కెమెరా దృశ్యాల ఆధారంగా ఓ యువకుడిని అరెస్టు చేశారు. మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు. ఈ ఘటన రాష్ట్రంలో రాజకీయ దుమారానికి దారితీసింది. ఈ ఘటనలో నింది తుడికి డిఎంకెతో సంబంధాలున్నాయని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు.




బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్డి, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యువెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యువెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;

(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు & షరతులు") వెబ్‌లింక్ http://172.30.1.235:3000/?WOUB2QG9WU పై క్లిక్ చేయాలి;

(c) నియమాలు & షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్టీ/ఆర్‌టీజీఎస్/బజాజ్ గోల్డ్ ఆక్షన్ యాప్) ద్వారా డిపాజిట్ చేయడానికి;

(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు

(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే గుర్తింపు & చిరునామాను తీసుకురావాలి.

(f) వేలం వేసే వేదిక వద్ద తమ చెల్లుబాటయ్యే గుర్తింపు మరియు చిరునామా ప్రూఫ్ తీసుకువెళ్లాలి వేలం వేసే తేదీ నాడు మధ్యాహ్నం 12 గంటలు తరువాత వేలం వేసే ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్స్ అనుమతించబడరు.

(g) ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) చెల్లింపు తరువాత కూడా నిర్దేశించబడిన టైమ్ పరిమితి లోగా పాల్గొనని బిడ్డర్స్ ను తిరస్కరించడానికి లేదా అనుమతించడానికి బ్రాంచ్ మేనేజర్/వేలందారుకు హక్కు గలదు.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యువెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

(13-01-25) అదిలాబాద్ - ద్వారకా నగర్; PEK4SGL9523246, 9744072, 9744881, 9831982. ఆర్మూర్ - అంబేద్కర్ చౌరస్తా; PB56SGL9521584, 9575217, 9711082, 9757463, 9774607, 9776000. బాన్సువాడ - బస్ స్టాండ్; PCV9SGL9534264, 9645027, 9684012. భద్రాచలం - ఆర్‌టిసి బస్ స్టాండ్; PEK5SGL9559453, 9621726, 9653152, 9680128, 9700014, 9752684, 9778924, 9793141, 9809315, బోధన్ - నాందేడ్ మెయిన్ రోడ్; PEJ7SGL9533278, 9590242, 9601021. భూపాల్‌పల్లి - మెయిన్ రోడ్; PCW2SGL9332133, 9646658, 9694170, 9774168. గద్వాల్ - రాజీవ్ మార్గ్; PCW4SGL9533956, 9621677, 9631097. గజ్వేల్ - పిడ్చేడ్; PEJ6SGL9557463, 9621833. (16-01-25): గోదావరిఖని - కల్యాణ్ నగర్; PEK6SGL9784320. హాలియా - దేవరకొండ మెయిన్ రోడ్; PGC7SGL9526021, 9520558, 9537566, 9558611, 9591357, 9623248, 9636271, 9700560, 9743344, 9796588, 9817140. హుస్నాబాద్ - అక్కన్నపేట చౌరస్తా; PCW5SGL9643260, 9666388, 9677106, 9691225, 9693462, 9741444, 9767448, 9809202. ఇబ్రహింపట్నం-బిజిఎల్; P19WSGL9557564, 9784227. కాగజ్‌నగర్ - పటేల్ రోడ్; PGM7SGL9723808, 9786299, 9806070, 9822013. కామారెడ్డి - నిజాంసాగర్ రోడ్; P86QSGL9191827, 9525562, 9523610, 9518959, 9558252, 9579950, 9600995, 9620485, 9619038, 9619149, 9666497, 9694592, 9696859, 9708863, 9713193, 9710695, 9785354, 9792570, 9811013, 9827479, 9830745. కరీంనగర్ - సివిఆర్‌ఎన్ రోడ్; PCW8SGL9564381, 9648938, 9770484. ఖమ్మం - గాంధీ చౌక్; PB54SGL8198989, 9257787, 9254138, 9568211, 9577215, 9646519, 9707314, 9776148. (17-01-25) ఖమ్మం - జమ్మిబండ రోడ్; P546SGL6155840, 8972951, 9533836, 9578560, 9631422, 9646013, 9754543, 9767465. కోరుట్ల-బిజిఎల్; PV44SGL9535899, 9678345, 9677277, 9795127, 9816306. కొత్తగూడెం - మధురా బస్తీ; PEJ5SGL9595138, 9601421, 9787751. మంచెరియాల్ - హైదరాబాద్ రోడ్; PCW9SGL9742707, 9809610. మనుగూరు - అశోక్ నగర్; PCX1SGL9588429, 9805049. మెదక్ - టిఐ బ్రాంహ్మణ్ వీధి; PCX2SGL9531500, 9577304, 9632931, 9698169, 9805332. మిర్యాలగూడ - బిజిఎల్; P7B7SGL9616904, 9652923, 9655909, 9674664, 9675598, 9750707. నాగర్‌కర్నూల్ - బిజిఎల్; P21DSGL9707346, 9708721, 9792406, 9807477, 9816464. (20-01-25) నల్గొండ - బిజిఎల్; P558SGL9533706, 9618165, 9809260. నర్సంపేట - జై శ్రీ థియేటర్; PCX3SGL9735462, 9753893, 9806646, 9832345. నిర్మల్ - గంగా కాంప్లెక్స్; PCX4SGL9700120, 9788417, 9821983, 9822106. నిజామాబాద్ - కపిలా హోటల్ రోడ్; PB94SGL9767918. నిజామాబాద్ - వినాయక నగర్; PCX5SGL9616190. పటాన్‌చెరు-బిజిఎల్; PY29SGL8739795. పెద్దపల్లె-సుభాష్ నగర్; PE03SGL9559389, 9567223, 9643662, 9663789, 9723489, 9750496, 9766770, 9798015. సదాశివపేట-రాచయ్య నగర్; PCX6SGL9428505, 9536918, 9591104, 9614811, 9768586, 9787384. (21-01-25) షాద్‌నగర్-వెంకటేశ్వర కాలనీ; PCX7SGL9521016, 9794119, 9818154. సంగారెడ్డి -బిజిఎల్; P4D3SGL9600584, 9756663. సత్తుపల్లి-సూపర్ మార్కెట్; PCX8SGL9385604, 9402689, 9616744, 9653615, 9667208, 9751685, 9809889. శంషాబాద్ - బిజిఎల్; PY30SGL9647893. సిద్దిపేట - మెదక్ రోడ్; PGM8SGL9657738, 9677172, 9737695, 9757326, 9817946. సిరిసిల్ల - మెయిన్ రోడ్; PB66SGL9645573, 9710981, 9786347, 9793652. వరంగల్ - కెయు క్రాస్ రోడ్; PGP7SGL9303060, 9350394, 9428113, 9526793, 9616352, 9662691. (22-01-25) వరంగల్ - స్టేషన్ రోడ్; P04ISGL9678548, 9707645, 9793185, 9807952. వరంగల్-సుబేదారి; PB55SGL9523560, 9567138, 9620350, 9709489. యెల్లందు - బుగ్గవాగు; PGC4SGL9203245, 9415330, 9432508, 9512974, 9507411, 9559174, 9580884, 9588702, 9692118. జహిరాబాద్ - ఆర్‌టిసి బస్ స్టాండ్; PER4SGL9574898, 9599051, 9627924, 9696728, 9767947, 9777025.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


# రేపురాత్రి పిఎస్‌ఎల్‌వి- సి60 ప్రయోగం

## నేడు షార్‌కు రానున్న ఇస్రో చైర్మన్ సోమనాథ్




శ్రీహరికోట మొదటి ప్రయోగ వేదికపై నింగికి ఎగిరేందుకు సిద్ధంగా పిఎస్‌ఎల్‌వి-సి60 రాకెట్

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 28 ప్రభాతవార్త:** అంతరిక్షంలో ఉపగ్రహాలు వేరువేరు చోట్ల ప్రవేశించినా అవి ఒకదానికొకటి అనుసంధానం అయ్యే సరికొత్త ప్రయోగానికి ఇస్రో సిద్ధమ యింది. ఈ స్పేడెక్స్ ఉపగ్రహాల ప్రయోగం మన తెలుగు నేల శ్రీహరికోట నుంచి సోమవారం రాత్రి 9.58 గంటలకు జరగనుంది. ఈ ఉపగ్రహాలను మోసుకెళ్లడానికి శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదికపై పిఎస్‌ఎల్‌వి-సి60 రాకెట్ సిద్ధంగాఉంది. ఇందుకు సంబంధించి షార్‌లో ఆది వారం రాత్రి 8.58 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించను న్నారు. 25 గంటల వ్యవధిలో కౌంట్‌డౌన్ ప్రక్రియను పూర్తి చేసి ఈ కీలక రాకెట్‌ను నింగిలోకి పంపించడానికి శాస్త్రవేత్తలు తుది ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇప్పటికే లాంచ్ రిహార్సల్స్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్న అనంతరం శనివారం మిషన్ రెడీనెస్ రివ్యూ, లాంచ్ ఆథరైజేషన్ బోర్డు సమావేశాలు నిర్వహించారు.

ఇస్రో చైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ ఆదివారం షార్‌ను చేరుకొని రాకెట్ ప్రయోగ సన్నాహాలను నిర్వహిస్తారు. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది 62వ ప్రయోగం కాగా, కోర్ అలాన్ తరహాలో నిర్మించిన 18వ రాకెట్ ఇది. శ్రీహరి కోట అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగిస్తున్న 99వ రాకెట్ పిఎస్‌ఎల్‌వి-సి60. స్పేడెక్స్ ఉపగ్రహాలను ఒక ప్రయోగాత్మ కంగా జరుపుతుండగా, రాకెట్లోని నాలుగవ దశలో మరో 24 ఉపకరణాలు, సూక్ష్మ ఉపగ్రహాలను పంపుతున్నారు. భూమికి 350 కిలోమీటర్ల సర్క్యులర్ ఆర్బిట్‌లో నాలుగో దశ ప్రవేశించి పరిశోధనలు మొదలుపెడుతుంది. స్పేడెక్స్-ఎ, స్పేడెక్స్-బి పేరుతో ఒక్కొక్కటి 220 కిలోల బరువు ఉన్న రెండు ఉపగ్రహాలు ఈ ప్రయో గంలో కీలకంగా ఉంటున్నాయి. డాకింగ్ విధానం, పరిశోధన, అంతరిక్షంలోనే ఉపగ్రహాల అనుసంధానం ఇందులో ప్రధాన లక్ష్యంగా ఉన్నాయి. ఇందుకు సంబంధించి ఇస్రో అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలు దూరం నుంచి ఏ విధంగా దగ్గరకు చేరుతాయో అనే దానిపై ఇప్పటికే ఒక వివరణ చేసింది. అంతరిక్షంలో అనుసంధానం జరిగే తీరును శాస్త్రవేత్తలు నిర్దేశించారు. స్పేడెక్స్‌లో లేజర్ రేంజ్ ఫైండర్ (ఎల్‌ఆర్‌ఎఫ్), రెండె జౌస్ సెన్సార్ వంటి డాకింగ్ పరికరాలు ఉన్నాయి. వీటి దూరాన్ని ఖచ్చితమైన కొలత కోసం డాకింగ్ సెన్సార్లు శాస్త్రవేత్తలకు సమా చారం అందిస్తాయి. ఇందుకోసం మెకానిజం, ఎంట్రీ సెన్సార్ మరియు రియల్‌టైం ఇమేజింగ్ కోసం వీడియో మానిటర్ డాకింగ్ కార్యక్రమాలు ఇందులో అమర్చబడి ఉన్నాయి. మెకానిజమ్స్ ఆన్ బోర్డు కంప్యూటర్ అనేది కమాండ్ ప్రాసెస్‌ను డేటాను నిర్వహించే ఒక అధునాతన సిస్టంగా శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇటువంటి కీలకమైన, అత్యాధునికమైన పరికరాలతో ఈ రెండు ఉపగ్రహాలను ఇస్రో శాస్త్రవేత్తలు స్వయంగా రూపొందించి ప్రయోగిస్తున్నారు. ఇది భవిష్యత్ ప్రయోజనాలకు ఉపయోగపడతాయని కూడా నమ్ముతున్నారు.

**నాలుగవ దశలో 24 ఉపకరణాలు**

పిఎస్‌ఎల్‌వి-సి60 రాకెట్‌లోని నాలుగవ దశలో ప్రవేశపెట్టిన ఉపకరణాలు వివరాలను కూడా ఇస్రో శనివారం ప్రకటించింది. పోయం ఫోర్‌గా ఈదశను ఇస్రో పేర్కొంటోంది. రాకెట్ ప్రయోగం ముగిసిన తర్వాత అందులో ప్రవేశపెట్టిన ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలో చేర్చిన అనంతరం కూడా కొంత దూరం ఈ నాలుగవ దశ నడిచి అక్కడే ఉండి తనలో అనుసంధానం చేసిన సూక్ష్మ ఉపగ్రహాలతో పరిశోధన చేయడం ఇస్రో ఇంతకుముందే ప్రారంభించి ఉంది. అయితే ఈ సారి ఏకంగా అటువంటివి 24 ప్రవేశపెట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది.



గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు స్వాగతం పలుకుతున్న బుక్‌ఫెయిర్ నిర్వాహకులు

# పుస్తక పఠనంతో మంచి సమాజం వృద్ధి

## బుక్‌ఫెయిర్‌ను సందర్శించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (ముషీరాబాద్), డిసెంబరు 28, ప్రభాతవార్త:** పుస్తకాలను చదవటం ద్వారా మంచి సమాజం పెరుగుతుందని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న 37వ హైదరాబాద్ పుస్తక ప్రదర్శనను శనివారం సాయంత్రం గవర్నర్ సందర్శించారు. బుక్‌ఫెయిర్ అధ్యక్షులు కవియాకూబ్, కార్యదర్శి ఆర్.వాసు, గ్రంధాలయ పరిషత్‌ఛైర్మన్ డాక్టర్ రియాజ్, బుక్‌ఫెయిర్ ఉపాధ్యక్షులు బాల్‌రెడ్డిలు గవర్నర్‌కు బొకేతో ఘనస్వాగతం పలికారు. పలు బుక్‌స్టాళ్లను పరిశీలించిన అనంతరం గవర్నర్ బుక్‌డొనేషన్ బాక్స్‌ను రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ మానవ నాగరికత ఉంటుందని, ఈ బుక్స్, ఆడియో బుక్స్ కన్నా ప్రింటెడ్ బుక్స్ చదవటం మంచి అలవాటని అన్నారు. పుస్తకం చదువుతూ ఉంటే నేరుగా రచయితే విషయం చెబుతున్న అనుభూతి ఉంటుందని, ఈ బుక్స్ అయితే రచయితకు, పాఠకునికి మధ్యలో మిషన్లు, కంప్యూటర్లు, ట్యాబ్స్ ఉంటాయని, అదే పుస్తకం చేతిలో ఉంటే అలాంటివి ఏవీ ఉండవని తెలిపారు. లైబ్రరీలు, కమ్యూనిటీ లైబ్రరీలు జ్ఞాన సంపదను కాపాడతాయని, అందుకే పెళ్లికి వెళ్లినా, పండుగలకు వెళ్లినా బొకేల బదులు పుస్తకాలు ఇస్తే బాగుంటుందని సూచించారు. బుక్‌డొనేషన్ బాక్స్ ఏర్పాటుచేయటం పట్ల నిర్వాహకులను ఆయన అభినందించారు. మనదేశం-మన రాజ్యాంగం పుస్తకావిష్కరణ: కత్తి పద్మారావు రచించిన మనదేశం, మన రాజ్యాంగం పుస్తకాన్ని అంబేద్కర్ యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్ ఘంటా చక్రపాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదవవలసిన పుస్తకమని, ఇందులో ప్రతి వాక్యం రాజ్యాంగం అవసరం ఏంటనేది తెలియచేస్తుందని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్‌కు ఇచ్చిన గొప్ప నివాళి ఈ పుస్తకమన్నారు. నక్సలిజం నాకేం నేర్పింది పుస్తకావిష్కరణ: జి.రాములు రచించిన నక్సలిజం నాకేం నేర్పింది అనే పుస్తకాన్ని శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్‌లో పేదల కోసం కొట్లాడిన రాములు తన జీవిత అనుభవాల సారాన్ని ఈ పుస్తకంలో పొందుపరిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి సీతారామారావు, తెలంగాణ బుక్‌ట్రస్ట్ నిర్వాహకులు కోయ చంద్రమోహన్ పాల్గొన్నారు.

# పిజెఆర్ ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరంజీవి

## చివరిశ్వాస వరకు కార్మికుల కోసమే పరితపించారు

## నివాళులు అర్పించిన మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** కొంతమంది రాజకీయ నాయకులే ప్రజల గుండెల్లో చిరంజీవిగా ఉంటారని, ఆ జాబితాలో పిజెఆర్ ముందు వరుసలో ఉంటారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. పిజెఆర్(పి.జనార్దన్ రెడ్డి) అంటే పేరు కాదు, ఒక బ్రాండ్ అని రాష్ట్ర మంత్రి అన్నారు. శనివారం పిజెఆర్ 17వ వర్ధంతి సందర్భంగా ఖైరతాబాద్ కూడలిలోని ఆయన విగ్రహానికి ప్రభుత్వం తరఫున మంత్రి శ్రీధర్ బాబు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పేదలు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పిజెఆర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. పేదలు, కార్మికుల పక్షపాతిగా చివరి శ్వాస వరకు వారి కోసమే తపించారని కొనియాడారు. చివరి వరకు వరకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమే శ్వాసగా బతికారు. సిఎల్పీ నాయకుడిగా రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై గళమెత్తారు. నా ప్రాంతం నా ప్రజలే ముఖ్యం అంటూ సొంత పార్టీ సిఎం పైనే ధిక్కార స్వరం వినిపించారు. ఎంతో మందిని రాజకీయాల్లో ఓనమాలు నేర్పించి, పెద్దపెద్ద నాయకులుగా తయారు చేశారని గుర్తు చేసుకున్నారు. పిజెఆర్ స్ఫూర్తితోనే ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని పేదలు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, పిజెఆర్ కుమార్తె విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బడుగుల గళం పిజెఆర్

## నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు28:** పేద ప్రజలకు అన్ని వేళలా అండగా నిలిచిన వ్యక్తి మాజీ మంత్రి పి.జనార్దన్ రెడ్డి అని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. పీజేఆర్ వర్ధంతిని పురస్కరించుకొని



ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. 1994 నుంచి 1999 వరకు సీఎల్పీ నేతగా ఆయన పనిచేసిన ఆయన నిత్యం ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాడారని, తెలంగాణ వాదానికి బలమైన గొంతుకగా నిలిచారని సిఎం తెలిపారు.

# ప్రధానోపాధ్యాయులు అనుభవాన్ని జోడించి పనిచేయాలి

## పాఠశాల విద్య డైరెక్టర్ నరసింహారెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** విద్యశాఖ ఆకాంక్షలను అందుకోవడానికి ప్రధానోపాధ్యాయులు వారి ఉన్నతమైన అనుభవాన్ని జోడించి పనిచేయాలని పాఠశాల విద్య డైరక్టర్ ఈవీ నరసింహారెడ్డి కోరారు. పిఎంశ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం శనివారం జరిగింది. సమావేశంలో సమగ్రశిక్ష అదనపు పథక సంచాలకులు రాధా రెడ్డి, సంయుక్త సంచాలకులు పి రాజీవ్, బి వెంకట నరసమ్మతోపాటు సమగ్ర శిక్ష రాష్ట్ర సమన్వయ కర్తలు పాల్గొన్నారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు తమ వృత్తిని గర్వంగా ప్రకటించుకొని వృత్తికి పునరంకితం అవ్వాలని పిలుపునిచ్చారు. తెలంగాణలోని పిఎంశ్రీ పాఠశాలలు దేశంలోనే అగ్రస్థాయిలో నిలవాలని.. దానికి ప్రధానోపాధ్యాయులు సంవత్సర వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికలను తయారు చేసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో ఏర్పాటు చేయబోయే అటల్ టింకరింగ్ సైన్స్ ల్యాబ్స్, గ్రంథాలయాలు మొదలైనవి నిరంతరం పిల్లలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. హరిత పాఠశాల భావనను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ .. వివిధ పాఠశాలలు తీసుకున్న చర్యలను తెలుసుకున్నారు. దేశం అభివృద్ధి చెందడానికి పాఠశాల స్థాయిలోనే విద్యార్థుల సామర్థ్యాలు తెలిసికొని వారి అభ్యున్నతి కొరకు ఉపాధ్యాయులు మార్గదర్శకత్వం చేయాలని సూచించారు. పాఠశాలలకు కేటాయించబడిన బడ్జెట్‌ను చక్కగా వినియోగించు కోవాలని సూచించారు. పాఠశాల నిధులను పారదర్శకంగా, గుణాత్మకంగా ఖర్చుపెట్టాలని, పీఎంశ్రీ కార్యక్రమాలను ప్రతిభావంతంగా నిర్వహించాలని సూచించారు.

# బాండ్ల రూపంలో రూ.10 వేల కోట్ల సేకరణ

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయల సంస్థ 10 వేల కోట్ల రూపాయల మేర రుణం సేకరించింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ద్వారా సెక్యూరిటీ బాండ్లను విడుదల చేసి ఈ రుణాన్ని సమకూర్చుకుంది. ఈ బాండ్లను మూడేళ్ల నుండి పదేళ్ల కాల వ్యవధితో విడుదల చేసింది. ఇటీవల ప్రభుత్వం తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థకు 400 ఎకరాల భూమిని బదిలీ చేసింది. అయితే ఈ భూమిని సెక్యూరిటీగా చూపించి బాండ్లను విడుదల చేసినట్లు అధికారవర్గాల ద్వారా వెల్లడైంది. ఇక ఈ రుణం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అందించనున్న పెట్టుబడి సాయం నిమిత్తం రైతు భరోసా పథకానికి, అలాగే రైతు కూలీలకు 12 వేల రూపాయల చొప్పున భృతి కింద ఇవ్వనున్న ఆర్థిక సాయానికి వినియోగించనుందని ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

# బిసిలకు వద్దు.. లిక్కర్ దందాగాళ్ల నాయకత్వం

## దేశానికి కులగణనలో తెలంగాణ రోల్‌మోడల్

## బడుగులకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడమే రాహుల్ ధ్యేయం : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** మా బిసిలకు లిక్కర్ దందాగాళ్ళనాయకత్వం వద్దని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ ఖరాఖండిగా త్రోసిపుచ్చారు. సిఎల్‌పి కార్యాలయంలో శనివారం మీడియాతో ఆది శ్రీని వాస్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై కల్వకుంట్ల కవిత తెగ హడావిడి చేస్తున్నారని వెనుకబడిన తరగతుల జనంతో అసలు కవితకు ఏం సంబంధం? అని ఆయన ప్రశ్నించారు. బీసీలపైన మొసలికన్నీరు కార్చుతూ కపట ప్రేమ కవిత చూపిస్తోంది అణగారిన వర్గాల ప్రజలు ఎవరు కూడా ఆమె మాటలు నమ్మరని ఆయన అన్నారు.బీసీల గురించి ఆమె పోరాడాల్సిన అవసరం ఏముంది? సమస్యల పరిష్కారం కోసం పోరాడే శక్తి బీసీలకు ఉంది అని ఆత్మవిశ్వాసం వ్యక్తంచేశారు. బీసీ నాయకత్వంలో సమస్యలను పరిష్కరించుకుంటాం.కానీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో బీసీ ల సమస్యలను పరిష్కరించుకొనే కర్మ మాకు పట్టలేదు,కవిత నాయకత్వం బీసీలకు అవసరం లేదు అని ఆయన నిర్ద్వంద్వంగా తిరస్కరించారు.పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు బీసీ ల గురించి ఏనాడైనా కవిత మాట్లాడారా? అని ఆయన నిలదీశారు. దేశానికి కులగణన లో తెలంగాణ రోల్ మోడల్ గా మారింది అని ఆయన అన్నారు. బీసీలకు స్థానిక సంస్థ ల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడమే ధ్యేయంగా రాహుల్ గాంధీ సూచనలతో మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన చేపట్టారని ఆయన మరోసారి గుర్తుచేశారు. గిరిజనులు, మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కేసీఆర్ గతంలోనే బీసీ ల గురించి ఎందుకు మాట్లాడలేదు అని నిలదీశారు.పదేళ్లలో బీసీ లను ఏనాడు పట్టించుకోలేదు. ఏ కార్యక్రమాన్ని సరిగా అమలు చేయలేదు. బీసీ కార్పొరేషన్ తో పాటు ఇతర కార్పొరేషన్ల ను నిర్వీర్యం చేశారు. బీసీలకు రుణాలు ఇవ్వకుండా మొండి చేయి చూపించారుని గతపాలనను ఆయన విమర్శించారు. ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క పైసా నిధులు ఇవ్వలేదని ఆదిశ్రీను ఎద్దేవా చేవారు. బీసీలపైన బీఆర్ఎస్ పార్టీకి అంత ప్రేమ ఉంటే కులగణనను ఎందుకు ఆహ్వానించలేదు?అని ఆయన ప్రశ్నించారు. కులగణన పైన అసెంబ్లీలో జరిగిన చర్చలో కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు ఎందుకు పాల్గొనలేదు? సామాజిక, ఉపాధి, విద్యా,రాజకీయంగా బీసీ వాటా కులగణన తో తేలిపోతుంది..దానికి అనుగుణంగా వాటా దక్కుతుంది. రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తున్నట్లు కవిత ఆరోపణల్లో అర్థం లేదుని ఆయన కొట్టిపడేశారు. గందరగోళాన్ని సృష్టించడం కోసం ఆమె డ్రామాలు ఆడుతున్నారని ఆదిశ్రీను ఆపాదించారు. 3వ తేదీన బహిరంగ సభ నిర్వహిస్తామని కవిత అంటున్నారు,నిజానికి సభ నిర్వహించడానికి నువ్వెవరు? అని ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు.

# నేడే కొమురవెల్లి మల్లికార్జునస్వామి కల్యాణం

## ముస్తాబైన మల్లన్న అలయం

## భారీ ఏర్పాట్లు.. పటిష్ట పోలీసు బందోబస్తు



అలయంలోని స్వామివారు

**కొమురవెల్లి, డిసెంబరు 28, ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న కొమురవెల్లి మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిం చేందుకు ఆలయ అధికారులు, అలయ ధర్మ కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ నెల 29న అదివారం 10.45 నిమి షాలకు దేవాల యం ఆవణలో తోటబావి వద్ద స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహిం చడానికి భారీ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాన్ని రంగు రంగుల విద్యుద్దీపాలతో అంగరంగ వైభవంగా అలంక రించారు. మల్లన్న కల్యాణం జరుగను డడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. కల్యాణాన్ని వీక్షించడానికి మూడెకరాల స్థలంలో కల్యాణ వేదికతోపాటు భక్తుల సౌకర్యార్థం చలవ పందిళ్లను ఏర్పాటు చేశారు. కల్యాణానికి రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు హాజరు కాను న్నారు. కల్యాణానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, హాజరు కానున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహిం చడానికి ఆలయ నిర్వహకులు నిమగ్న మయ్యారు. గర్భాలయం నుంచి ఉత్సవవిగ్రహాలను 30 కిలోలతో తయారుచేసిన వెండి సింహాసనంపై ఊరేగింపుగా కల్యాణ వేదిక అయిన తోటబావి వద్దకు తీసుకొస్తారు. కల్యాణంలో స్వామివారి తరపున పడిగన్నగారి వంశస్తులు, అమ్మవార్ల తరపున మహాదేవుని వంశస్తులు పాల్గొంటారు. కార్యక్రమానికి ప్రభుత్వం తరపున మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌గౌడ్ పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించనున్నారు. భక్తుల కోసం సకల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ ఇఒ బాలాజీ తెలిపారు.


### పటిష్టమైన బందోబస్తు

మండల కేంద్రంలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణం ఈనెల 29న నిర్వహిస్తుండడం తో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. బందోబస్తును సెక్టార్లుగా విభజించారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు రాకుండా ట్రాఫిక్ స్థలాలను ఏర్పాటు చేశారు. దేవాలయం ఆవరణలో సీసీ కెమెరాలతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు. మల్లికార్జునస్వామి వార్షిక కళ్యాణోత్సవం సందర్భంగా డాక్టర్ మల్లికార్జున విశ్వారాధ్య శివాచార్య కొమురవెల్లి దేవాలయానికి చేరుకున్నారు. ఆదివారం వేకువజామున ఆలయవర్గాలు నిర్వహించే దృష్టికుంభాల కార్యక్రమంలో స్వామిజీ పాల్గొనడంతోపాటు మల్లికార్జునస్వామి వారి తొలి దర్శనాన్ని చేసుకోనున్నారు.

# పంటల సర్వే పకడ్బందీగా చేయండి

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పంటల సర్వే పకడ్బందీగా జరగాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతు బంధు, పంటల బీమా, పంటల ఆరోగ్యస్థితి, మొక్కల ఎదుగుదల, చీడపీడలను ఆరంభంలోనే గుర్తించడం, వరదలు, తుఫాన్లు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టాన్ని అంచనా వేయడంలో కచ్చితత్వం ఉంటుందన్నారు. ఈ మేరకు సచివాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ రైతుభరోసాకు సంబంధించిన పెట్టుబడి సహాయం సాగులో ఉన్న భూమికి మాత్రమే అందించడం తమ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. సాగు చేసిన భూములను వ్యవసాయ అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు రైతువారీ నమోదు చేయడం జరుగు తుందన్నారు. దానితోపాటు, పథకం అమలులో కచ్చితత్వం కోసం శాటిలైట్ డేటాలో గ్రామాల, సర్వేనెంబర్ల వారీగా సాగులో ఉన్న భూముల విస్తీర్ణం అందుబాటులో ఉంటుందని చెప్పారు. సాంకేతిక కమిటీ ఈ సర్వే నివేదికలన్నింటినీ పరిశీలించి మంత్రివర్గఉపసంఘం నిర్ణయం మేరకు, కేబినెట్ ఆమోదానికి పంపించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, డైరెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.



వరల్డ్‌కప్ జట్టుకు ఎంపికైన త్రిష, ధ్రుతిని సన్మానిస్తున్న హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు తదితరులు

# త్రిష, ధ్రుతిని స్ఫూర్తిగా తీసుకోవాలి

## జాతీయ జట్టులో తెలంగాణ క్రికెటర్ల సంఖ్య మరింత పెంచేందుకు కృషి : హెచ్‌సిఎ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త :** ఐసీసీ మహిళల అండర్19 టీ20 వరల్డ్‌కప్‌కు ఇండియా నుంచి ఎంపికైన తెలంగాణ క్రికెటర్లు జి.త్రిష, కె.ధ్రుతిని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఘనంగా సన్మానించింది. శనివారం ఉప్పల్ స్టేడియంలో ఈ ఇరువురుని హెచ్‌సీఏ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్‌రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్ రావు మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మక వరల్డ్‌కప్ వంటి మెగా టోర్నమెంట్‌కు ఇద్దరు తెలంగాణ క్రికెటర్లు ఎంపికవడం గర్వంగా ఉందన్నారు. వీరు ఈ స్థాయికి చేరుకోవడానికి వారి తల్లిదండ్రులు, కోచ్‌లు పడిన శ్రమ మాటల్లో చెప్పలేనిదని తెలిపారు. వర్ధమాన క్రికెటర్లు వీరిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. జాతీయ జట్టులో, డబ్ల్యూపీఎల్ (మహిళల ప్రీమియర్ లీగ్)లో మరింత మంది తెలంగాణ క్రికెటర్లు ప్రాతినిథ్యం వహించేలా తమ కార్యవర్గం కృషి చేస్తోందని చెప్పారు. వరల్డ్‌కప్ లో ఆడి వచ్చాక ఈ ఇరువురు ప్లేయర్లకు నగదు బహుమతి ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఏ కార్యదర్శి దేవ్‌రాజ్, సహాయ కార్యదర్శి బసవరాజు, కౌన్సిలర్ సునిల్ అగర్వాల్, ఐసీఏ సభ్యురాలు వంకా రోమ తదితరులు పాల్గొన్నారు.





ప్రసంగిస్తున్న సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జాతీయ అధికార ప్రతినిధి దర్శన్‌సింగ్ కట్కర్

# రెండు విప్లవ స్రవంతుల ఏకంతో ఉద్యమానికి మరింత బలం

## సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జాతీయ అధికారప్రతినిధి దర్శన్ సింగ్ కట్కర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 28, ప్రభాతవార్త:** దేశానికి ఫాసిస్టు ప్రమాదం పొంచివున్న సమయంలో విప్లవకారులందరూ ఐక్యం కావాలి. రెండు సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీల విలీనసభ శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఘనంగా జరిగింది. ఈ సభకు ముందు రాష్ట్రవ్యాప్తంగా హాజరైన న్యూడెమోక్రసీ పార్టీల శ్రేణుల ఆధ్వ ర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం న్యూడెమోక్రసీ పార్టీ అరుణపతాకాన్ని పార్టీ సీనియర్ నాయకుడు వక్కవంతుల కోటేశ్వరరావు ఎగురవేశారు. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జాతీయ అధికార ప్రతినిధి దర్శన్‌సింగ్‌కట్కర్ మాట్లాడుతూ పదేళ్ల కాలంలో రెండు పార్టీల ఐక్యత ప్రయత్నాలు జరిగాయన్నారు. తెలుగు రాష్ట్రాల్లో బలమైన రెండు విప్లవ స్రవంతులు ఐక్యం కావడం విప్లవ ఉద్యమానికి మరింత బలం చేకూరుస్తుందన్నారు. దేశప్రజల మధ్య సోదరభావాన్ని బిజెపి, ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు శక్తులు దెబ్బతీస్తున్నాయన్నారు. బిజెపి పాలన కాలమంతా కార్పొరేట్లకు కొమ్ముగాసి పేద ప్రజలపై పన్నుల భారం వేయడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా దాడిని కొనసాగిస్తుందన్నారు. దీనిని నిలువరించాల్సిన ఇండియా కూటమి దృఢంగా నిలబడలేక పోతుందన్నారు. రెండు న్యూడెమోక్రసీ పార్టీల విలీనం విప్లవ శ్రేణుల్లో నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుందని అన్నారు. ఈ స్ఫూర్తితో బలమైన పోరాటాలను నిర్మిస్తామన్నారు. అంతిమంగా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధిస్తామన్నారు. న్యూ డెమోక్రసీ పార్టీ కేంద్ర నాయకులు వై.సాంబశివరావు, జేవి చలపతిరావు, చిట్టిపాటి వెంకటేశ్వర్లు, పి. ప్రసాద్, కే గోవర్ధన్,జి. ఝాన్సీ, వి సంధ్య, ఆవునూరి మధు, సిఎస్ సాగర్ మాట్లాడుతూ ప్రజా పోరాటాల పునాదిగా ఏర్పడిన న్యూడెమోక్రసీ పార్టీ అనేక పోరాటాల్లో పాల్గొన్నదన్నారు.

# శ్రీకృష్ణ కమిషన్‌తో పార్టీలను ఏకం చేసిన మన్మోహన్‌సింగ్

## మాజీ ప్రధానికి భారతరత్న ఇవ్వాలి

## సిఎల్‌పి మీడియా హాలులో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన శ్రీ కృష్ణ కమిషన్ ఏర్పాటుతో పార్టీలను బంధించినట్లు అయిందని ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి అన్నారు. శనివారం సిఎల్‌పి మీడియా హాలులో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టింది మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అని కితాబు ఇచ్చారు. ఏక మొత్తంలో లక్ష రూపాయల వరకు రైతుల రుణాలు మాఫీ చేసింది ఆయనే అని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదల కు ఉపాధి కలుగుతుంది అంటే ఆయన తీసుకొచ్చిన జాతీయ ఉపాధిహామి పథకం కార్యక్రమం వల్లే అని వివరించారు. ఆహార భద్రత,ఉపాధి హామీ పథకం తీసుకువచ్చారు. పాలనలోపారదర్శకత కి సమాచార హక్కు తెచ్చిన ఘనత మన్మోహన్‌సింగ్‌కు దక్కుతుందని జీవన్‌రెడ్డి అన్నారు. దేశ బంగారు నిలువలు ప్రపంచ బ్యాంకు వద్ద కుదవ పెట్టే పరిస్థితి నుంచి ఆర్థిక వ్యవస్థను మన్మోహన్ సింగ్ గట్టేకించారు..మెట్రో రైల్ హైదరాబాద్ కి వచ్చిన దాంట్లో నాటి ప్రధాని పాత్ర ఉంది.దేశ ఆర్థిక వ్యవస్థ పునరుద్దరించిన ఘనత మన్మోహన్ సింగ్.మన్మోహన్ సింగ్ కి కేంద్ర ప్రభుత్వం భారత రత్న ప్రకటించాలని మోడీ నీ కాంగ్రెస్ పక్షాన కోరుతున్నాం అని ఆయన అన్నారు.పీవీ గౌరవం తెలుగు జాతికి గౌరవంను ఎవరు తగించేది కాదు అని జీవన్ అన్నారు. మన్మోహన్‌సింగ్‌ను గౌరవించడం అంటే పీవీ నరసింహారావును గౌరవించడమేనన్నారు. మెట్రో రైల్ మొదటి దశ పూర్తి చేసుకున్నాం అంటే మన్మోహన్ సింగ్ క్రెడిట్ అని అభివర్ణించారు. హైదరాబాద్ లో ఐటి ఖ్యాతి పెంచడం, తెలంగాణ బిల్లులు విద్యుత్ కేటాయింపులో కూడా మన్మోహన్ సింగ్ సూచనలే ఎక్కువ అని ఆయన 2014 విభజన నాటి రాజకీయ పరిణామాలను వివరించారు.

# రైతుల పక్షాన పోరాడేది ఎర్రజెండానే

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

## జమిలి ఎన్నికల పేరుతో బిజెపి కుట్ర





ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరాస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**ఇబ్రహీంపట్నం, డిసెంబరు 28, ప్రభాతవార్త :** రైతుల పక్షాన పోరాడే ఏకైక పార్టీ ఎర్రజెండా అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన పార్టీ జిల్లా మహాసభల్లో భాగంగా మొదటిరోజు ఇబ్రహీం పట్నం అంబేద్కర్ చౌరాస్తాలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఇబ్రహీంపట్నం ప్రాంతంలో ఫార్మా కంపెనీల ఏర్పాటుకు సిపిఎం వ్యతిరేకమన్నారు. ఫార్మా కంపెనీలను నగరానికి దూరంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో ప్రజలకు ఎక్కడ ఆపద వచ్చినా అక్కడ ఎర్రజెండా దీమా వ్యక్తంచేశారు. అదేవిదంగా బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ దేశాన్ని శాశ్వతంగా తామే ఏలాలనే ఉద్దేశంలోనే ఈ జమిలీ ఎన్నికల బిల్లును తీసుకవస్తున్నారని, అదేవిధంగా అదానీ, అం బానీలకు దేశ సంపదను దోచి పెడుతు న్నారని విమర్శించారు. మోడీ గుజరాత్ సిఎంగా ఉన్న ప్పటి నుండి మోడీ, అదానీ ప్రాణస్నేహితులని అందుకే అతన్ని సమర్థిస్తూ ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పా టై యేడాది గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీ లను ఎన్ని అమలు చేశార న్నారు. కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చిన తరువాత ప్రతి ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి గత ప్రభుత్వం ఇచ్చిన రూ.10వేలు కూడ ఆపివేశారని ప్రభుత్వంపై ఆగ్రహించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు మేరకు మహిళలకు ఇస్తామన్న రూ.2500, నిరుద్యోగులకు ఉద్యోగాలు, రూ.2లక్షల రుణమాఫీ, నిరుద్యోగ భృతి, కౌలు రైతులకు ఆర్థిక సాయం, బిసి డిక్లరేషన్, ఎస్సి,ఎస్టీలకు పోడుభూముల పట్టాలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ, నరసింహారావు, పోతినేని సుదర్శన్,సీనియర్ నాయకులు జంగారెడ్డి, జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పగడాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎసిబికి చిక్కిన సర్వేయర్

**దమ్మపేట ఏజెన్సీ, డిసెంబరు 28, ప్రభాతవార్త :** ఓరైతు వద్ద నుండి సర్వేయర్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ఘటన దమ్మపేట మండలంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలోని ఓ రైతు పట్టాదారు పాస్ పుస్తకం కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఈ భూమి సర్వే చేయడం కోసం దమ్మపేట మండల సర్వేయర్ గా పనిచేస్తున్న మెరుగు వెంకటరత్నం రైతు భూమి సర్వే చేయడానికి తాత్సరం చేస్తున్నాడు. రైతు సర్వేయర్ నుభూమి సర్వే చేయాలని కోరగా నీ భూమి సర్వే చేయాలంటే అందుకు రూ. 1.50,000 నగదు డిమాండ్ చేశాడు. సదరు రైతు



సర్వేయర్ వెంకటరత్నం

అందుకు అంగీ కారం తెలిపి ఏసీబీని ఆశ్రయించారు. ఏసీబీ వారి సహాయంతో శనివారం రైతు సర్వేయర్‌కు మొదటి విడతగా రూ. 50,000 నగదు తెచ్చానని మండల కార్యాలయం వద్ద వేచి ఉన్నానని తెలిపారు. సర్వేయర్ వెంకట రత్నం నగదు తీసుకొని సత్తుపల్లి మార్గంలోని గాంధీనగర్ ఇటుక బట్టీ వద్దకు రావాలని సదరు రైతు ను కోరారు. ఆ నగదు తీసుకొని ఆయన చెప్పిన ప్రదేశానికి రైతు వెళ్లారు.ఆ నగదును సర్వేయర్ రైతు వద్ద నుండి తీసుకుంటున్న సమయంలో ఏసీబీ డీఎస్పీ రమేష్ బృందం ఒక్కసారిగా దాడి చేసి సర్వేయర్ మెరుగు వెంకటరత్నం ను నగదుతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని డీఎస్పీ రమేష్ తెలిపారు




## గంజాయి, డ్రగ్స్ నిర్మూలించడమే లక్ష్యం

### హాట్‌స్పాట్లు గుర్తించి దాడులు చేస్తున్నాం

### కల్తీ మద్యం, ఎన్డీపీ లిక్కర్‌పైనా ఫోకస్

### ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** గంజాయి, డ్రగ్స్ నిర్మూలించడమే తమ లక్ష్యమని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి కమలాసన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డ్రగ్స్, గంజాయి, హాట్ స్పాట్లను గుర్తించామని తెలిపారు. శనివారం తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వార్షిక ప్రగతిపై నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో మహాత్మా గాంధీ సెంటినరీ హాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కమలాసన్‌రెడ్డి మాట్లాడుతూ మత్తుపదార్థాలు, ఎన్డీపీ లిక్కర్ నియంత్రణలో భాగంగా జీహెచ్‌ఎంసీ, సహా ఖమ్మం, మెదక్, తదితర ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. టీజీఎన్‌ఏ, పోలీసులతో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిర్వహించిన దాడుల్లో రూ.12కోట్ల,22లక్షల విలువైన డ్రగ్స్ సీజ్ చేసినట్లు స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 1,118కేసుల్లో 1991మంది అరెస్ట్ 505 వాహనాలు సీజ్ చేశామని, ఈ కేసుల్లో 6,331కిలోల గంజాయి, 736గంజాయి మొక్కలు, 37 కిలోల ఆల్ఫాజోలంను పట్టుకున్నట్లు తెలిపారు. 1,393కేసుల్లో రూ.48.54 కోట్ల విలువైన మత్తు పదార్థాల దహనం చేసినట్లు చెప్పారు. 854 ఎన్డీపీ లిక్కర్ కేసుల్లో, 463మందిని అరెస్ట్ చేసి రూ.1.35 కోట్ల విలువైన 11,322లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకుని, 80వాహనాలను సీజ్ చేసినట్లు చెప్పారు.

**ఆపరేషన్ ధూల్‌పేట్ సత్ఫలితాలు**

ఈ ఏడాది చేపట్టిన ఆపరేషన్ ధూల్‌పేట్ సత్ఫలితాలిస్తున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి తెలిపారు. ధూల్‌పేట్ పూర్తిగా ఎక్సైజ్ కంట్రోల్లో ఉందని ఈ ఏడాది 317 మందిపై 71 కేసులు నమోదు చేసినట్లు, 317కిలోల గంజాయిని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈముఠాలో ముఖ్యంగా అంగూరి బాయి అనే మహిళను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. అలాగే ధూల్‌పేట్ నుంచి నగర శివార్లకు వెళ్లి గంజాయి విక్రయాలు సాగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని నానక్‌రామ్‌గూడలో నీతూబాయి అనే బడా గంజాయి విక్రేతను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

**పబ్‌లు, బార్లు, ఎన్డీపీ మద్యంపై ప్రత్యేక నిఘా..**

పబ్‌లు, బార్లలో డ్రగ్స్, గంజాయి వినియోగం జరుగుతుందని తమకు వచ్చిన సమాచారం మేరకు ప్రత్యేక బృందాలతో దాడులు నిర్వహిస్తామని కమలాసన్‌రెడ్డి తెలిపారు. డ్రగ్స్ డిటెక్షన్ కిట్లతో డ్రగ్స్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి పలువురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. గోవా, హర్యానా, ఢిల్లీ తదితర ప్రాంతాల నుంచి వాహనాలు, రైళ్లు, ఎయిర్‌పోర్టుల నుంచి సరఫరా అవుతున్న ఎన్డీపీ లిక్కర్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. అలాగే కొత్తగా ఈవెంట్లపై నిఘా ఉంచామన్నారు. ఏపీ నుంచి కూడా కొత్తగూడెం ప్రాంతానికి భారీగా సరఫరా అవుతున్న ఐడీ లిక్కర్‌ను ఏపీ ఎక్సైజ్ అధికారులతో కలిసి తాము ధ్వంసం చేసినట్లు తెలిపారు.


**40 ప్రత్యేక బృందాలు**

నూతన సంవత్సర వేడుకలపై ఎక్సైజ్ నిఘా ఉంటుందని, అందుకోసం 40ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని కమలాసన్‌రెడ్డి తెలిపారు. అందులో 17 బృందాలు టీజీన్యాబ్, పోలీసులతో కలిసి పనిచేస్తాయని పేర్కొన్నారు. సమావేశంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్లు ఖురేషి, శాస్త్రి, డీసీ దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

## పురాతన రామాలయంలో భారీ అగ్నిప్రమాదం.. దెబ్బతిన్న విగ్రహాలు

**భోపాల్, డిసెంబరు 28:** వందల ఏళ్లనాటి పురా తన రామాలయంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. మంటలకు ఆ గుడి మొత్తం కాలిపోయింది. ఆలయం లోని దేవుడి విగ్రహాలు కాలి దెబ్బ తిన్నాయి. గ్రామ స్తులతో పాటు ఫైర్ సిబ్బంది శ్రమించి మంటలను అదుపు చేశారు. మధ్య ప్రదేశ్‌లోని ఖాండ్వా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. భామ్‌గఢ్ గ్రామంలో 500 ఏళ్ల కిందట రాజులు నిర్మించిన రామాలయం ఉంది. ఆ ఆలయంలో మంటలు వ్యాపించాయి. గమనించిన గ్రామస్తులు పూజారిని నిద్రలేపి విషయం చెప్పారు. ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. కాగా వెళ్లతో నిర్మించిన ఆ గుడి అంతా మంటలు వ్యాపించాయి. మంటలు ఆర్పేందుకు గ్రామస్తులు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఖాండ్వా నుంచి రెండు, హర్సూద్ నుంచి ఒక అగ్నిమాపక వాహనాలతో వచ్చిన సిబ్బంది మంటలను ఆర్పివేశారు. అయితే మంటలకు ఆలయం పూర్తిగా కాలిపోయింది. అలాగే అందులోని దేవుడి విగ్రహాలు కూడా దెబ్బతిన్నాయి. మరోవైపు ఆలయంలో వెలిగించిన దీపం వల్ల మంటలు వ్యాపించి ఉంటాయని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే గుడి వెనుక చెట్ల కుప్పల నుంచి మంటలు చెలరేగినట్లు గ్రామస్తులు ఆరోపించారు. ఇతర వర్గాల వారు అక్కడ చెత్తపోయడంపై వివాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేశారు. గుడిలో అగ్నిప్రమాదంపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు.





# రాష్ట్రపతి నిలయంలో ఉద్యాన్ ఉత్సవ్

### జనవరి 2 - 13 వరకు

### పౌరులకు అనుమతి

### ప్రత్యేక ఆకర్షణగా ఎగ్జిబిషన్

**హైదరాబాద్ (అల్వాల్), డిసెంబరు 28, ప్రభాతవార్త:** బొల్లారం రాష్ట్రపతి నిలయంలో ఉద్యాన్ ఉత్సవ్ నగర ప్రజలను ఆకర్షించనున్నది. రైతు, సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో పది రోజులు పాటు జరిగే ఉత్సవ్‌లో ఉద్యాన ప్రేమికులు మంత్ర ముగ్ధులవ తారనడంలో ఎటువంటి సందేహం లేదు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు వెలుగులు, దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ఆహార రుచులను ఆస్వాదించవచ్చు. ఉద్యాన శాఖ ఏర్పాటు చేయనున్న ఎగ్జిబిషన్ ద్వారా అరుదైన మొక్కలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రపతి నిలయం పౌరులకు మరింత అనుసంధానం చేసే కార్యక్రమంలో భాగంగా ఉద్యాన్ ఉత్సవ్‌ను ఏర్పాటుకు శ్రీకారం జరిగింది. ఉదయం 10 గంటలు నుంచి రాత్రి 8 గంటలు వరకు నగర వాసులు రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించే అవకాశాన్ని కల్పించారు. ప్రకృతి ప్రేమికులు, ఉద్యావన ఔత్సాహికులకు ఉత్సవ్ ఎంతగానో ఉపయోగపడనున్నది. ఉద్యాన్ ఉత్సవ్ మొదటి విడతలో జీవ వైవిధ్యం యొక్క ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణలో ఉద్యానవనాలు పాత్రను సూచిస్తుంది. సాంస్కృతిక ప్రదర్శనలు, వంటకాలు అదనపు ఆకర్షణగా నిలవనున్నాయి. రాష్ట్రపతి నిలయంలోని పూతోటలు, ఉద్యానవనాలు, నక్షత్ర పార్కు, హెర్బల్ గార్డెన్లు ఇప్పటికే తమ ప్రత్యేకతను చాటుతున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్, కమ్యూనిటీ రంగ సంస్థలు, ఎన్జీఓలతో పాటుగా స్టార్టప్‌లు ఒకే చోటకు ఉద్యాన్ ఉత్సవ్ ద్వారా రానున్నాయి. స్టాల్స్‌లో సేంద్రియ ఎరువులు, కంపోస్టింగ్, గార్డెనింగ్ పరికరాలు, ఫ్లోరల్ క్రాఫ్ట్, హార్టికల్చర్ ఆధారిత ఆహార ఉత్పత్తులను కూడా ఉత్సవ్‌లో అన్వేషించే అవకాశం ఉంటుంది. అర్బన్ గార్డెనింగ్ పద్ధతులు, పట్టణ తోట పనిలో తీర్చిదిద్దే పొందవచ్చు. దక్షిణ భారత వంటకాలు అందించే ఫుడ్ కోర్టులు ఉదయం నుంచి సాయంత్రం వరకు తెరిచి ఉంటాయి. జానపద, గిరిజన ప్రదర్శనలు ఒడిశా శంఖ వదన్ నృత్యం, మధ్యప్రదేశ్‌కు చెందిన దివారీ నృత్యంతో మరెన్నో అనేక ప్రదర్శనలకు రాష్ట్రపతి నిలయం వేదిక కానున్నది.

**ఔషధ, నక్షత్ర ఉద్యానవనాలు**

ప్రకృతి ప్రేమికులను మంత్ర ముగ్ధులను చేసే వాతావరణంలో ఔషధ, నక్షత్ర ఉద్యాన వనాలు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి. భారతీయ ఆయుర్వేద శాస్త్రంలోని 116 ఔషధ మొక్కలను ప్రత్యక్షంగా ఇక్కడ చూసే అవకాశం ఉంది. 2009 సంవత్సరంలో ఔషధ ఉద్యానవనాన్ని ఏర్పాటు చేశారు. సర్పగంధ, కలబంద, సిట్రోనెల్లా, లెమన్ గ్రాస్, కోరియండర్, క్యాండిల్ ఉడ్, రబ్బర్ రోజ్, జాస్మిన్, కలేమెగ్, తులసి, ఖస్, జెరెనియమ్ తదితర ఔషధ మొక్కలు ఉన్నాయి. ఔషధ ఉద్యానవనం వైపు అడుగులు వేసే కొద్ది మొక్కల సువాసనలు తాకుతూ ఉంటాయి. అరగంట పాటు ఉద్యా వనంలో సమయాన్ని గడిపినట్లయితే ఔషధాలు సువాసనలకు శరీరంలోని కొన్ని రోగాలు నయం అవుతాయనటంలో ఎటువంటి సందేహం లేదు.

తెలంగాణా మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు ఆధ్వర్యంలో రాష్ట్రపతి భవన్ మరియు నేషనల్ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు సంయుక్తంగా ఔషద ఉద్యావనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. హిందూ సనాత ధర్మాలు వేధాలులో ఉన్న నక్షత్రాలకు సంబంధించి ఉద్యానవనాన్ని నక్షత్ర వాటిక పేరిట 2015లో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ప్రారంభించారు. నక్షత్రాలు పేర్లుతో 27 రకాలు మొక్కలు ఉద్యానవనంలో తిలకించవచ్చు.

**ఫ్రూట్ గార్డెన్**

రాష్ట్రపతి నిలయంలోని 35 ఎకరాలులో ఫ్రూట్ గార్డెన్ ఏర్పాటు చేశారు. 4500 రకాలు వివిధ పళ్ళు మొక్కలు ఇక్కడ ఉన్నాయి.

మామిడి, సపోట, అమ్లా, జామకాయి, సీతాఫల్, కొబ్బరి మొక్కలు అధికంగా ఫ్రూట్ గార్డెన్‌లో ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఫ్రూట్ గార్డెన్‌లో పండిన పళ్ళును విందులో ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. రాష్ట్రపతి స్వయంగా వాటి రుచిని చూస్తారు. పళ్ళు మొక్కలను ప్రత్యేక శ్రద్ధతో పెంచడం జరుగుతుంది. ఉద్యాన్ ఉత్సవ్ నగర వాసులను అలరించనున్నది.



రాష్ట్రపతి నిలయంలోని ఉద్యానవనం

# వ్యాపార, రాజకీయ ప్రయోజనాలతో తెలుగు అణచివేత



శనివారం విజయవాడలో తెలుగుతల్లి విగ్రహం వద్ద అంజలి ఘటించిన సుప్రీం కోర్టు మాజీ సిజెఐ జస్టిస్ రమణ తదితరులు

**సుప్రీంకోర్టు మాజీ ప్రధాన్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ**

**విజయవాడలో రెండు రోజుల 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలను ప్రారంభించి, కీలక ప్రసంగం చేసిన రమణ**

**సందడిగా సాగుతున్న సభలు.. 1500 మంది ప్రతినిధులు హాజరు**

**విజయవాడ,డిసెంబరు 28,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యాపార, రాజకీయ ప్రయోజనాలతో తెలుగు భాషను అణగదొక్కారని సుప్రీంకోర్టు పూర్వపు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యన్.వి.రమణ విమర్శించారు. తగినంత గుర్తింపు కూడా భాషకు దక్కలేదన్నారు. తెలుగు భాష వృద్ధిపై మన ప్రభుత్వాలు దృష్టి పెట్టింది లేదన్నారు. మాతృ భాషను భవిష్యత్తు తరాలకు పదిలంగా అందించడమే లక్ష్యంగా ప్రపంచ ఆరో తెలుగు రచయితల మహాసభలు విజయవాడలో ఘనంగా ప్రారంభమయ్యాయి. సుప్రీంకోర్టు పూర్వ ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ, మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్, ప్రపంచ తెలుగు రచయితల నిర్వాహక సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు, డాక్టర్ జీవి పూర్ణచంద్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అంతకుముందు తెలుగు తల్లి విగ్రహానికి అంజలి ఘటించారు.

ఈ సందర్భంగా జస్టిస్ ఎన్వీ రమణ మాట్లాడుతూ తెలుగు భాష కీర్తి పతాకను ఎగుర వేసేలా సభలు నిర్వహిస్తున్న అందరికీ తెలుగు బిడ్డగా కృతజ్ఞతలు తెలియ జేశారు. వంద బిలియన్ల మన తెలుగు భాషను మాట్లాడుతుంటారని.. తెలుగు ఉనికి అతి ప్రాచీన భాషగా గుర్తింపు పొందిం దన్నారు. ఒక సంగీతం తరహాలో అందమైన భాష తెలుగు భాష అని కొనియాడారు. భాష లేకపోతే ఎన్ని ఉన్నా చరిత్ర లేని అనాథలం, అక్షరం లేని అభాగ్యులం. మన సంస్కృతి భాష చిరకాలం నిలిచి ఉండేలా శ్రీ శ్రీ,ఆరుద్ర, విశ్వనాథ సత్యనారాయణ సినారె లాంటి గొప్ప కవులు , రచయితలు భానుమతి సూర్యకాంతం జమున, సావిత్రి గుమ్మడి జగ్గయ్య, అక్కినేని ఎన్టీఆర్ రేలంగి ఎస్వీఆర్ ఘంటసాల మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఇలా ఎందరెందరో దిగ్గజాల ఘనమైన వారసత్వం మనది. పత్రికలు ఛానళ్లు తెలుగు అభివృద్ధికి పాటుపడాలి. తమిళనాడు తరహాలో మన పాలకులూ భాషాభివృద్ధికి కృషి చేయాలి. తెలుగుకు మద్దతిచ్చేవారికే ఓటు అని ప్రజలతో చెప్పించాలి. అలా చెప్పిస్తేనే మాతృభాష అభివృద్ధి వైభవం దక్కుతుంది అని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు.

# రాష్ట్రానికి ఎఫ్‌డిఐల వెల్లువ

### నిరుటి కంటే 33 శాతం వృద్ధి.. ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 28:** రాష్ట్రానికి ఈ ఏడాది విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్) ప్రవాహం గణనీయంగా పెరిగిందని ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. 2024 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో ఆరు నెలల్లో రాష్ట్రానికి రూ.12,864 కోట్లు వచ్చాయి. గత ఏడాది ఇదే వ్యవధిలో రూ.9,679 కోట్లు వచ్చాయి. గత ఏడాదితో పోలిస్తే రూ.3,185 కోట్లు ఎక్కువ పెట్టుబడులు వచ్చాయి. దాదాపు 33 శాతం ఎఫ్డీఐల వృద్ధి నమోదైంది. కేంద్ర పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య విభాగం విడుదల చేసిన జాబితా ప్రకారం ఈ ఆరు నెలల పెట్టుబడులను పరిగణనలోకి తీసుకుంటే తెలంగాణ దేశంలో ఆరో స్థానంలో నిలిచింది. మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, ఢిల్లీ, తమిళనాడు మొదటి అయిదు స్థానాల్లో ఉన్నాయి.రాష్ట్రానికి వచ్చిన మొత్తం ఎఫ్‌డిఐలలో దాదాపు 93 శాతం హైదరాబాద్‌లోనే వచ్చాయి. రాష్ట్ర రాజధానికి రూ.11,970 కోట్లు, రంగారెడ్డి జిల్లాకు రూ.680.5 కోట్లు, మహబూబ్‌నగర్‌కు రూ.116.7 కోట్లు, మెదక్‌కు 96.99 కోట్లు వచ్చాయి.

## తెలంగాణ స్పెషల్ పోలీసుల చేతికి ఎన్‌ఎస్‌పి భద్రత

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ డ్యాం భద్రత తెలంగాణ స్పెషల్ పోలీసులకు అప్పగించారు. ఇప్పటివరకు భద్రత విధులు నిర్వహించిన కేంద్ర పారా మిలటీరి దళాలు వెనక్కి తీసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్‌సిపి డ్యామ్‌ను తన ఆదినంలోకి తీసుకొంది. తెలంగాణ అసెంబ్లీకి ముందు రోజు నవంబరు 29న గత సంవత్సరం ఎపి తెలంగాణ నీటిపారుదలశాఖ అధికారులు పోలీసుల అండదండలతో ఘర్షణకు దిగారు. కేంద్రప్రభుత్వం జోక్యం చేసుకొని కేంద్రబలగాలను మోహరించింది. డిసెంబరు 3న ఎపి తెలంగాణ బలగాలు వెనక్కి పంపించారు.

# భద్రకాళి చెరువు పూడికతీతకు రూ.1,116.5 లక్షల మంజూరు

### పూడిక తొలగింపునకు మార్గదర్శకాలు

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** వరంగల్ నగరంలోని భద్రకాళీ చెరువు పూడిక తొలగించడానికి రూ. 1116.50లక్షల వ్యయం చేయడానికి పరిపాలపరమైన అనుమతి ఇస్తూ తెలంగాణ నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ ఉత్తర్వులు జారీచేయడంతోపాటు పూడిక తొలగింపుకు మార్గదర్శకాలు కూడా జారీచేశారు. పూడిక తీత పనులు రెండు ప్యాకేజిలుగా తయారించి ఒకటో ప్యాకేజికి 421లక్షలు వ్యయం చేసి 1,2,3 బ్లాకులలో పూడిక తీస్తారు. 695లక్షల రూపాయలతో 4,5 బ్లాక్‌లలో పూడిక తీయబోతున్నారు. భద్రకాళీ చెరువులోకి ఎగువన జూపార్కు నుంచి సిఎన్ఆర్ గార్డెన్ నుంచి బొందివాగునాల,శాయంపేట సర్కిల్ నీరు చెరువలో నీరు కలుస్తుంది. గతంలో కాపువాడ ప్రాంతంలో మత్తడికి కూడా గండికొట్టి రోజుకు 500 క్యాసెక్కుల నీటిని 15రోజులపాటుచెరువు నుంచి వదిలారు.పూడిక తీస్తే మరో0,55 టిఎంసి నీటి నిలుపుకొనే సామర్థ్యం పెరుగుతుంది. ఒకటిన్నర మీటరు ఎత్తులో సుమారు 22లక్షల క్యూబిక్ మీటరు పూడిక చేరినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. పూడికను మైనింగ్ డిపార్టుమెంట్ టన్నుకు 70 రూపాయలకు రైతులకు విక్రయిస్తున్నది. ఒకప్పుడు ఓరుగల్లు ప్రజల దాహార్తిని తీర్చిన భద్రకాళి చెరువు ఇప్పుడు నీటి స్టోరేజీ జలాశయంగా మారింది. చుట్టూ కొండలు, ఒకవైపు భద్రకాళి అమ్మవారి దేవాలయం మరోవైపు ట్యాంక్ బండ్ సుందర దృశ్యాలు ఈ ప్రాంతంలో కనువిందు చేస్తాయి. 560 ఎకరాల విస్తర్ణంలో సువిశాలంగా ఉండే ఈ జలాశయం ప్రస్తుతం 382 ఎకరాల విస్తీర్ణంలో మాత్రమే మిగిలి ఉంది. సుమారు రెండు వందల ఎకరాల మేర ఆక్రమణలకు గురైంది.. మిగిలిన చెరువును పూర్తిస్థాయిలో పరిరక్షించి, ఇందులో పూడికతీత. గుర్రపుడెక్క తొలగించి, నీటి సామర్థ్యాన్ని పెంచాలని ప్రభుత్వం నిర్ణయించింది. చెరువులో ఒక మీటర్ డెప్త్ తో ఒక లేయర్ మట్టి తొలగిస్తే ఇప్పుడున్న నీటి సామర్థ్యానికంటే అదనంగా 50 మెట్రిక్ క్యూబిక్ ఫీట్స్ పెరుగుతుందని భావిస్తున్నారు.టిఎంసి నీటిని అందులో నిలుపుకొనే సామర్థ్యం పెరిగే అవకాశం ఉంటుంది.

## ఉత్తరదిశ రీజినల్ రింగ్‌రోడ్‌కు టెండర్ల పిలుపు

### గిమ్మపూర్ నుంచి యాదాద్రి వరకు

### నాలుగు లైన్ల ఎక్స్‌ప్రెస్ రహదారి

**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణంకోసం ఉత్తరం వైపు రోడ్డుకోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని నేషనల్‌హైవే అథారిటి టెండర్ ప్రక్రియ చేపట్టింది. నాలుగులైన్ల ఎక్స్‌ప్రెస్‌వేకి కేంద్రం టెండర్ పిలిచింది. సంగారెడ్డిలోని గిమ్మాపూర్ నుంచి యాదాద్రివరకు టెండర్ పిలిచింది. మొత్తంగా నాలుగు పార్ట్స్‌గా రోడ్డునిర్మాణం పనలు చేపట్టడానికి టెండర్ ప్రక్రియను రూపొందించారు. 5,555కోట్ల రూపాయల పనులను రెండు సంవత్సరాలలో పూర్తిచేయాలనే లక్ష్యంతో ఈ టెండర్ ప్రక్రియను ఆరంభించారు. సంగారెడ్డి జిల్లా గిమ్మాపూర్-రెడడ్డిపల్లి వరకు 34.518 కిమి రెడ్డిపల్లి నుంచి ఇస్లాంపూర్ గ్రామం వరకు 26కి,మి, ఇస్లాంపూర్ నుంచి ప్రజ్ఞాపూర్‌వరకు 23 కి.మి సిద్దపేట జిల్లా ప్రజ్ఞాపూర్ నుంచి యాదాద్రి వరకు 4కిమి మొత్తం 161.5 కిమి నిడివిగల రోడ్డు నిర్మాణంకు టెండర్ ఖరారు చేసే పనిలో కేంద్రం ఉంది.హైదరబాద్ నగరం తెలంగాణ అభివృద్ధికి రీజినల్ రింగ్‌రోడ్డ ఎంతగా ఉపయోగపడుతుంది. హైదరాబాద్‌కు 40కి.మి దూరం న ఉంచి ఆర్ఆర్ఆర్ రోడ్డు నిర్మిస్తున్నారు. ఉత్తరభాగంలో సంగారెడ్డి -తూప్రాన్, -గజ్వేల్, చౌటుప్పల్ వరకు మొత్తం 161 కిమి మేరకు నిర్మించనున్నారు. ఈ భాగాన్ని మొత్తం ఆరు ప్యాకేజిల్లో నిర్మించనున్నారు. ఇందుకు 1940 హైక్టార్ల భూమి అవసరం అవుతుందని అధికారులు గుర్తించారు.

# మన్మోహన్ మరణాన్ని రాజకీయం చేస్తోన్న కాంగ్రెస్

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 28:** మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణాన్ని కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేయడం నిరుత్సాహపరిచిందని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలపై బిజెపి ప్రభుత్వం ఆయనను ఆవమానించిందని, మన్మోహన్‌సింగ్ అంత్యక్రియలు అధికారిక శ్మశాన వాటికలో చేయకుండా... నిగంబోధ్‌ఘాట్ వద్ద జరిపిందని కాంగ్రెస్ వర్గాలు ఆరోపిస్తున్నారు. దీనిపై స్పందించిన కిషన్‌రెడ్డి... కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు.

ఈ సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ స్మారక చిహ్నం కోసం స్థలం కేటాయించబడుతుందని, ఇది మాజీ ప్రధాను లందరికీ నిబంధనల ప్రకారం జరుగుతుందని హోం మంత్రి అమిత్‌షా.... కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు, మన్మోహన్ కుటుంబసభ్యులకు తెలియజేసినప్పటికీ, కాంగ్రెస్ తన పొలిటికల్ గేమ్‌లను కొనసాగిస్తుందని మండిపడ్డారు. అలాగే కాంగ్రెస్ పార్టీ వారి రాజవంశానికి చెందని మాజీ ప్రధాన మంత్రులైన డాక్టర్ మన్మోహన్‌సింగ్,పీవీ నరసింహారావు,ప్రణబ్ ముఖర్జీ లాంటి వారిని నిరంతరం మోసం చేసి, అవమానించిందని చరిత్ర చెబుతోందని విమర్శలు చేశారు. కాంగ్రెస్ ఆయన మరణానికి సంతాపం వ్యక్తం చేస్తున్నప్పుడు, మన్మోహన్‌సింగ్ తన సొంత పార్టీ చేతిలో చవిచూసిన అవమానాలను మనం విస్మరించకూడదని, మన్మోహన్‌సింగ్ వారసత్వానికి ఈ సంతాపం కంటే ఎక్కువ అర్హత ఉందని పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు

## తెలంగాణలోని కులగణనపై స్పష్టతనివ్వండి

### తప్పుడు సమాచారం ఇచ్చే వారిపై చర్యలు తీసుకోవాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్ (ముషీరాబాద్), డిసెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల గణన ఎంత వరకు అయింది, ఎప్పుడు ముగుస్తుంది అనే విషయాలపై ప్రభుత్వం స్పష్టత నివ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం దోమలగూడలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఏఐసీసీ సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణలో జరుగుతున్న కులగణన దేశవ్యాప్తంగా జరగాలంటూ ఒక తీర్మానం ప్రవేశపెట్టాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కులగణన 98శాతం పూర్తయిందంటూ ముఖ్యమంత్రి ప్రకటించటం హాస్యాస్పదంగా ఉందని, ఏ ప్రాతిపదికన 98శాతం కులగణన పూర్తి అయిందని ప్రకటించారని ప్రశ్నించారు. రాష్ట్రంలో కులగణన 60శాతం కూడా పూర్తి కాకుండా 98శాతం పూర్తి అయిందంటూ ముఖ్యమంత్రి ప్రకటించారంటే అధికారులు ఎవరో ప్రభు త్వానికి తప్పుడు సమాచారం అందిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి తప్పుడు లెక్కలు చూపిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కులగణన పూర్తి స్థాయిలో జరిగిన తరువాతనే అసెంబ్లీలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు.

**మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి నివాళులు**

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ చిత్ర పటానికి బీసీ సంఘాల నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం ఒక గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు.

# పౌర సరఫరాల కార్పొరేషన్ హమాలీల సమ్మె సైరన్

**రాష్ట్రవ్యాప్తంగా 187 గోదాముల్లో ఎగుమతి, దిగుమతిపై ప్రభావం**

**ఉద్యోగ భద్రత కోసం 3,600 మంది హమాలీలు పట్టు**

**కూలీరేటు కొత్త ఒప్పందానికి జిఒ విడుదలకు డిమాండ్**

**జనవరి 1నుంచి స్టేజ్-1, స్టేజ్-2 గోదాముల ముందు నిరసనలు**



**హైదరాబాద్, డిసెంబరు 28, ప్రభాతవార్త:** పౌర సరఫరాల కార్పొరేషన్ గోదాముల్లో రాష్ట్రవ్యాప్తంగా పనిచేసే హమాలీలు, నైట్‌వాచ్‌మెన్, ఇతర ఉద్యోగులు నూతన సంవత్సరం ఆరంభం నుంచి సమ్మెబాట పట్టను న్నారు. హమాలీ కూలీరేటు రూ.26 నుంచి రూ.29కి పెంచుతూ ఐదునెలల క్రితం ఒప్పందం కుదిరినా ఇప్పటికీ అమలుచేయక పోవడం తో పౌర సరఫరాల కార్పొరేషన్ స్టేజి-1స్టేజి-2కు చెందిన 187 గోదా ముల్లో పనిచేసే 3600మంది హమాలీలు ఇరత ఉద్యో గులు సమ్మెసైరన్ మోగించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డిఎంలను కలిసి సమ్మె నోటిసులు అందించారు. హమా లీలు, చేట, వాచ్‌మెన్ ఉద్యోగులను ఎఫ్‌సిఐ, సిడబ్ల్యుసి గోదా ముల్లో పనిచేసే వారిని నాల్గవతరగతి ఉద్యోగులుగా ఆయా కార్పొ రేషన్‌లు గుర్తించినట్లు తమను కూడా గుర్తించాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. హమాలీలకు భవిష్యత్ నిధి ఖాతాలు కూడా సివిల్ సప్లయ్ కార్పొరేషన్ నిర్వహిస్తూనే ఉంది. అంతేకాదు సంవత్సరానికి రెండు జతల బట్టలు,బోనస్ ఇస్తున్నారు, కానీ ఉద్యోగభద్రత కల్పించకపోతే దినదినగండంగా మారిందని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. ఎఫ్‌సిఐ, సిడబ్ల్యుసి గోదాములు ఉన్నట్లుగానే మండలాలలో, జిల్లా కేంద్రాలలో సివిల్‌సప్లయ్ గోదాములు నిర్మించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. రోజురోజుకు ధరలు పెరుగుతున్నా హమాలీ చార్జీలు పెంచడానికి సివిల్‌సప్లయ్ కార్పొరేషన్ ఉదాసీనంగా ఉండటం కార్మికులకు ఆగ్రహం తెప్పించింది. హమాలీ చార్జీ పెంపుకోసం సివిల్‌సప్లయ్ కమీషనర్ డిఎస్ చౌహాన్ సమక్షంలో రెండు దఫాలుగా చర్చలు జరిగాయి. అన్ని యూనియన్లను పిలిచి కూలీ రేట్లు రూ.26 నుంచి 29 రూపాయలుగా ఒప్పందం కుదుర్చుకున్నారు. పెంచిన మూడు రూపాయల జివోను విడుదల చేయడంలో రాష్ట్రప్రభుత్వం ఎందుకో ఏమో తాత్సరం చేస్తున్నది. కార్మికులు అనేకసార్లు కమిషనర్‌ను కలిసి జిఒ విడుదల చేయాలని కోరారు. దీనితో గత్యంతరం లేక సమ్మెబాట పడుతున్నారు. సివిల్‌సప్లయ్ కార్పొరేషన్ గోదా ముల నుంచి సరుకు దిగుమతి, ఎగుమతి నెలకు రెండు విడతలో దిగుమతి ఎగుమతి చేస్తారు. ప్రతి నెల 1 నుంచి 10 వరకు సరకులు గోదాముల నుంచి లిఫ్ట్ చేస్తారు. అదే విధంగా నెల చివరి రోజుల్లో 25నుంచి 30రోజుల్లో అన్‌లోడ్ అప్‌లోడ్ కార్యక్రమాలు చేస్తారు. సివిల్‌సప్లయ్ కార్మికులు సమ్మెచేస్తే చౌకధరల దుకాణాలకు వెళ్లే సరుకులు ముఖ్యంగా బియ్యం సకాలంలో ఆయా చౌకధరల దుకాణాలకు,ప్రభుత్వవసతిగృహాలకు, మధ్యాహ్న భోజనం పథకం అమలుకు అందుబాటులో ఉంచడం కష్టతరంగా మారనున్నది. రాష్ట్రంలో అనేక జిల్లాలో డిఎంను కలిసి సమ్మె నోటీసులు ఇచ్చారు. ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య సివిల్‌సప్లయ్ కార్పొషన్ అధికారులువెంటనే స్పందించి వెంటనే కూలీ చార్జీలు పెంచాలని ఆయన కోరారు. కరీంనగర్ జిల్లా మేనేజర్‌కు ఆయన సమ్మె నోటిసు ఇచ్చారు. ఆయన వెంట నాయకులు ఎం.అంజయ్య, రాజయ్య, బాలరాజు, సంతోష్‌కుమార్,సంపత్, ఎ.మల్లయ్య, శ్రీధర్, కనుకయ్య లు కూడా పాల్గొన్నారు. సివిల్‌సప్లయ్ శాఖకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్థలాలలో గోదాములు కట్టాలని వారు డిమాండ్ చేశారు. గిడ్డంగులను అద్దెకు తీసుకోవడం వల్ల కార్పొరేషన్‌కు నష్టం వస్తున్నదని వారు వివరించారు. ఇఎస్ఐ ఆసుప్రతిలో వైద్య సదుపాయాలు కల్పించాలని సివిల్‌సప్లయ్ హామాలీలు, నైట్‌వాచ్‌మెన్‌లు డిమాండ్ చేస్తున్నారు. ప్రధానరోడ్లను ఆనుకొని దాదాపు సివిల్‌సప్లయ్ కార్పొరేషన్ స్థలాలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయని వాటిలో పెట్రోల్‌బంకులు, గ్యాస్‌బంకులు, గ్యాస్ ఏజన్సీలు ఏర్పాటు చేస్తే నిరుద్యోగ సమస్యకు తమ కార్పొరేషన్ నుంచి కొంత మేరకు పరిష్కారంలభిస్తుందని హామాలీలు సమ్మె కారణాలలో ఇదొకటి ఎత్తిచూపుతున్నారు. జనవరి 1నుంచి ఆయాగోదాముల ముందు నిరసన శిబిరాలు ఏర్పాటు చేసుకొని ఆందోళనకు సమాయత్తం అవుతున్నారు.

## వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో.. టాప్-5లో హారిక, రౌనక్



**ఢిల్లీ:** ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్ షిప్‌లో భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. ఓపెన్‌విభాగంలో భారత్ నుండి 9 మంది గ్రాండ్ మాస్టర్లు, మహిళల విభాగంలో 8 మంది క్రీడాకారిణులు ఈ మెగా ఈవెంట్‌లో పోటీపడుతున్నారు. న్యూయార్క్‌లో తొలి రోజు ఓపెన్ విభాగంలో 5 రౌండ్ గేమ్‌లు, మహిళల విభాగంలో 4 రౌండ్ గేమ్‌లు జరిగాయి. ఐదు రౌండ్లు ముగిశాక ఓపెన్ విభాగంలో భారత గ్రాండ్ మాస్టర్ రౌనక్ సాధ్వాని 4 పాయింట్లతో ఐదో స్థానంలో ఉన్నాడు. భారత్‌కే చెందిన ఇరిగేశి అర్జున్ 4 పాయింట్లతో 12వ ర్యాంక్‌లోను, ప్రణవ్ 3.5 పాయింట్లతో 32వ ర్యాంక్‌లోను ప్రజ్ఞా ప్రజ్ఞానంద 3 పాయింట్లతో 56వ ర్యాంక్‌లోను, దీప్తాయన్ ఘోష్ 3 పాయింట్లతో 69వ ర్యాంక్‌లోను, హర్ష భరతకోటి 2 పాయింట్లతో 108వ ర్యాంక్‌లో, అరవింద్ చిదంబరం 2 పాయింట్లతో 120వ ర్యాంక్ కార్తీక్ వెంకటరామన్ 1.5 పాయింట్లతో 144వ ర్యాంక్‌లో, 1.5 పాయింట్లతో 156వ ర్యాంక్లో ఉన్నారు. ప్లేయర్ల పాయింట్లు సమంగా ఉంటే మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకులను వర్గీకరిస్తున్నారు. హెల్గీ గ్రేటర్సన్ (ఐస్లాండ్), అలీరెజా ఫిరూజా (ఫ్రాన్స్), షాంగ్లీలు (చైనా)లపై గెలిచిన రౌనక్, సామ్యూల్ సెవియన్ (అమెరికా), రేరాబ్సన్ (అమెరికా)లతో గేమ్‌లను డ్రా చేసుకున్నాడు. డేవిడ్ బ్రాడ్‌స్కయ్ (అమెరికా), విక్టర్ బోలోగన్ (మాల్డోవా), ఫిడేల్ జిమెనెజ్ (అమెరికా), ఎల్తాజ్ సఫార్లీ (అజర్ బైజాన్)లపై గెలిచిన అర్జున్ సామ్యూల్, సెవియన్ (అమెరికా) చేతిలో ఓడిపోయాడు. కాగా మహిళల విభాగంలో నాలుగు రౌండ్ల తర్వాత తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ద్రోణవల్లి హారిక 3.5 పాయింట్లతో నాలుగో ర్యాంక్‌లో నిలిచింది. ఇనా అగ్‌రెస్ట్ (స్వీడన్), నటాలియా జుకోవా (ఉక్రెయిన్), ఉల్వియా ఫతాలియెవా (అజర్‌బైజాన్)లపై నెగ్గిన హారిక, టియోడోరా ఇన్‌జాక్ (సెర్బియా)తో గేమును డ్రా చేసుకుంది. భారత్‌కే చెందిన వైశాలి 3 పాయింట్లతో 15వ ర్యాంక్‌లో, వంతిక అగర్వాల్ 2.5 పాయింట్లతో 35వ ర్యాంక్‌లో, కోనేరు హంపి 2.5 పాయింట్లతో 38వ ర్యాంక్‌లో, సాహితి వర్షిణి 2 పాయింట్లతో 57వ ర్యాంక్‌లో, నూతక్కి ప్రియాంక 2 పాయింట్లతో 61వ ర్యాంక్‌లో, దివ్య దేశ్‌ముఖ్ 2 పాయింట్లతో 70వ ర్యాంక్‌లో, పద్మిని రౌత్ 1.6 పాయింట్లతో 78 ర్యాంక్‌లో ఉన్నారు.







కీలక బాక్సింగ్ డే టెస్టు..

## తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 358

**ఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీ నాలుగో మ్యాచ్‌లో ఎట్టకేలకు టీమిండియా ఫాలో ఆన్ ప్రమాదం నుండి బయటపడింది. మెల్‌బోర్న్‌లో మూడో రోజు శనివారం నితీష్, వాష్టింగ్టన్ సుందర్‌ల వీరోచిత ఇన్నింగ్స్ ఆధారంగా టీమిండియా ఆస్ట్రేలియాపై పునరాగమనం చేసింది. ఓ దశలో ఫాలో ఆన్ ప్రమాదంలో పడిన భారత్ జట్టు అనూహ్యంగా 116 పరుగుల వెనుకంజలో నిలిచేలా చేశారు. దీంతో శనివారం నాడు ఆట ముగిసే సమయానికి టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు నష్టానికి 358 పరుగులు చేసింది. క్రీజులో నితీష్‌రెడ్డి 105 పరుగులతో, మహ్మద్ సిరాజ్ 2 పరుగులతో నాటౌట్‌గా ఉన్నారు. మరో రెండు రోజుల ఆట మిగిలి ఉంది. ఇక ఓవర్‌నైట్ స్కోరు 5 వికెట్లు నష్టానికి 164 పరుగులతో భారత్ మూడో రోజు ఆట ప్రారంభించింది. రిషబ్ పంత్ 6 పరుగులు, రవీంద్ర జడేజా 4 పరుగులు చేసి తమ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లారు. తొలి సెషన్‌లో 28 పరుగుల వద్ద రిషబ్ ఔట్ కాగా, 17 పరుగుల వద్ద రవీంద్ర జడేజా ఔటయ్యారు. ఆ సమయంలో ఇండియా స్కోరు 7 వికెట్లు నష్టానికి 221 పరుగులుగా ఉంది. ఇక్కడ నుండి నితీష్‌రెడ్డి, వాషింగ్టన్ సుందర్ 8వ వికెట్‌కు 285 బంతుల్లో 127 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడం ద్వారా ఫాలో ఆన్‌ను తప్పించారు. 162 బంతుల్లో 50 పరుగులు చేసి సుందర్ ఔటయ్యాడు. ఆస్ట్రేలియా తరపున పాట్ కమిన్స్ 3 వికెట్లు, స్కాట్ బోలాండ్ 3 వికెట్లు తీశారు. నాథన్ లియాన్ 2 వికెట్లు దక్కించుకున్నాడు. కాగా ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 474 పరుగులు చేసింది. ఫలితంగా ఆస్ట్రేలియా 116 పరుగుల స్కోరుతో ఆధిక్యంలో కొనసాగుతోంది.

## క్రికెట్‌లో కాంట్రవర్సీ

ఆట

### విమర్శల నిర్ణయాలు

### వివాదాల్లో ప్లేయర్లు





**ఢిల్లీ:** క్రికెట్ వందల కొద్దీ వికెట్లు, అంటే టన్నుల కొద్దీ పరుగులు, కళ్లు చెదిరే ఫీల్డింగ్ విన్యాసాలు, అరుదైన రికార్డులు. ఇవి మాత్రమే కాదు, క్రికెట్‌లో అనేక రకాల వివాదాలు కూడా ఉంటాయి. ఈ ఏడాదిలో క్రికెట్‌లో ఉత్కంఠ భరితమైన మ్యాచ్‌లతో పాటు కొన్ని కాంట్రవర్సీలను కూడా అందించింది. అటు అభిమానులు, ఇటు ఎక్స్‌పర్ట్‌లు తెగ చర్చించేసుకున్న టాప్ 5 వివాదాల గూర్చి తెలుసుకుంటే బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టుల జాబితా నుంచి శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్‌ను తప్పించి సంచలన నిర్ణయం తీసుకుంది. గత సీజన్‌లో రంజీ ట్రోఫీకి వారు గైర్హాజరవడం వల్ల బీసీసీఐ ఆగ్రహించింది. అయితే నేషనల్ క్రికెట్ అకాడమీ రాబోయే దేశీయ సీజన్ కోసం తమ హై పెర్ఫార్మెన్స్ మానిటరింగ్ ప్రోగ్రామ్‌లో ఇద్దరు ఆటగాళ్లను చేర్చింది. విమర్శకులు ఈ చర్యను తప్పుబట్టారు. మినహాయించిన ఆటగాళ్లకు అకస్మాత్తుగా ఎందుకు ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రశ్నించారు. అలాగే 2024 టీ20 ప్రపంచ కప్‌లో దక్షిణాఫ్రికాపై భారత్ విజయం సాధించింది. సూర్యకుమార్ యాదవ్ బౌండరీ లైన్ అందుకున్న సూపర్ క్యాచ్‌తో మ్యాచ్ మలుపు తిరిగింది. ఈ క్యాచ్ అందుకునే క్రమంలో సూర్యకుమార్ రోప్‌ని టచ్ చేశాడా? లేదా? అని థర్డ్ అంపైర్ చాలా యాంగిల్స్‌లో టెస్ట్ చేశాడు. చివరికి అవుట్ అని ప్రకటించాడు. అయితే సూర్యకుమార్ యాదవ్ రోప్‌కి తగిలాడని, భారత్‌కు ప్రయోజనం చేకూర్చేలా నిర్ణయం ఉందనే ఆరోపణలు వినిపించాయి. ఇక కీలక మ్యాచ్‌లో డెసిషన్ రివ్యూ సిస్టమ్ నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. ఆస్ట్రేలియన్ ఉమెన్స్ ప్లేయర్ ఫోబ్ లిచ్‌ఫీల్డ్ ఎల్‌బీడబ్ల్యూగా అవుట్ అయింది. అంపైర్ అవుట్ ఇచ్చాక, ఆమె రివ్యూ కోరింది. లెగ్ స్టంప్ వెలుపల బంతి పిచ్ అయిందని థర్డ్ అంపైర్ అవుట్ కాదని ప్రకటించాడు. అయితే లిచ్‌ఫీల్డ్ బాల్ ఆడేముందు స్టాన్స్ మార్చిందని, ఆమె రైట్ హ్యాండ్ బ్యాటింగ్ ఆడినట్లు పరిగణించాలని భారత ప్లేయర్లు వాదించారు. అంపైర్ వ్యవహరించిన తీరుపై పెద్ద ఎత్తున చర్చలు నడిచాయి. కాగా ఐపీఎల్ మాజీ కమీషనర్ లలిత్ మోదీ షాకింగ్ పాడ్‌కాస్ట్‌తో క్రికెట్ ప్రపంచాన్ని షేక్ చేశారు. చెన్నై సూపర్ కింగ్స్ యజమానులు అంపైర్ నిర్ణయాలను తారుమారు చేయడం, బంతులను మార్చడం, వేలంలో రిగ్గింగ్ చేయడం వంటి అనైతిక పద్ధతులను అనుసరించినట్లు ఆరోపించారు. ఈ ఆరోపణలు తీవ్ర చర్చలకు దారితీశాయి. కొందరు లలిత్ వ్యాఖ్యలను నిరాధారమైనవని కొట్టిపారేశారు. మరికొందరు పూర్తి విచారణకు డిమాండ్ చేశారు. మరో సంఘటనలో 2024లో ఐపీఎల్ అభిమానులకు హార్దిక్ పాండ్య టార్గెట్ అయ్యాడు. దాదాపు ప్రతి మ్యాచ్‌లో పాండ్యపై ముంబయి ఫ్యాన్స్ వ్యతిరేకత వ్యక్తం చేశారు. ముంబయి ఇండియన్స్‌కి తిరిగి రావడానికి గుజరాత్ టైటాన్స్‌ను వదిలేశాడనే పుకార్లు వినిపించాయి. రోహిత్ శర్మ ఉండగా కెప్టెన్సీ తీసుకోవడం వివాదాస్పమైంది. ఈ తీరు ముంబయి అభిమానులకే కాదు, ఐపీఎల్ అభిమానులకు కూడా నచ్చలేదు.



## కబడ్డీ లీగ్ టైటిల్ పోరుకు రెడీ

### అర్హత సాధించిన హరియానా, పాట్నా

**ఢిల్లీ:** ప్రొ కబడ్డీ లీగ్ (పికేఎల్)-2024 టైటిల్ పోరుకు రంగం సిద్ధమైంది. సెమీ ఫైనల్స్ ముగిసిన అనంతరం టైటిల్ పోరులో ఏఏజట్లు ఉన్నాయనేది తేలిపోయింది. సెమీఫైనల్స్‌లో హరియాణా స్టీలర్స్ వరుసగా రెండో సారి ఫైనల్‌కు దూసుకెళ్లింది. పూణేలో జరిగిన తొలిసెమీఫైనల్లో హరియాణా స్టీలర్స్ 28-25 పాయింట్ల తేడాతో యూపీ యోధాన్‌ను ఓడించింది. తాజా సీజన్లో తిరుగులేని ఆధిపత్యంతో గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచిన హరియాణా స్టీలర్స్ సెమీస్‌లోనూ అదేజోరు కొనసాగించింది. ఆద్యంతం హోరాహోరీగా సాగిన పోరులో తొలి అర్ధభాగం ముగిసేసమయానికి హరియాణా 12-11తో ముందంజలో నిలిచింది.

ద్వితీయార్థంలో ప్రత్యర్థిని ఆలౌట్ చేసి ఒత్తిడితోకి నెట్టి చివరి వరకూ దాన్ని కొనసాగించిన స్టీలర్స్ తుది పోరుకు చేరింది. హరయాణా తరపున శివమ్ పతారె 7 పాయిం ట్లు, వినయ్ 6 పాయింఉట్లు సాధించారు. రాహుల్ సత్పా ల్ 5 పాయింట్లుతో ట్యాక్లింగ్‌లో అదరగొట్టాడు. ఓవరరాల్‌గా ఈ మ్యాచ్లో స్టీలర్స్ 15 రెయిడ్ పాయింట్లు సాధించగా, యూపీ యోధాస్ 18 రెయిడ్ పాయింట్లు ఖాతాలో వేసుకుంది. అయితే డిఫెన్స్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన స్టీలర్స్ ప్రత్యర్థిని ఒకేసారి ఆలౌట్ చేయడంతో పాటు, మరో రెండు ఎక్స్‌ట్రా పాయింట్లు సాధించి ముందంజ వేసింది. యూపీ యోధాస్ తరఫున స్టార్ రెయిడర్ గగన్‌గౌడ 10 పాయింట్లతో పోరాడగా, భవానీ రాజ్‌పుత్, హితేశ్ చెరో 5 పాయింట్లు సాధించారు. కాగా రెండోసెమీ ఫైనల్లో మూడు సార్లు చాంపియన్ పట్నా పైరెట్స్ 32-28 పాయింట్ల తేడాతో మరో మాజీ చాంపియన్ దబంగ్ ఢిల్లీపై గెలుపొందింది. ఆధిక్యం చేతులు మారుతూ సాగిన పోరులో ఆఖర్లో ఒత్తిడిని అధిగమించిన పైరేట్స్ విజయతీరానికి చేరింది.





## టెస్టులో జింబాబ్వే జోరు

### అఫ్ఘానిస్థాన్ మ్యాచ్‌లో 586 పరుగులు

**ఢిల్లీ:** అఫ్ఘానిస్థాన్‌తో జరుగుతున్న తొలి టెస్టులో రెండో రోజు కూడా జింబాబ్వే జోరే కొనసాగింది. దీంతో ఆ జట్టు తమ టెస్టు చరిత్రలో అత్యధిక స్కోరు నమోదు చేసింది. కెప్టెన్ క్రెయిగ్ ఇర్విన్ (176 బంతుల్లో 104; 10 ఫోర్లు), బ్రియాన్ బెనెట్ (124 బంతుల్లో 110 నాటౌట్; 5 ఫోర్లు, 4 సిక్స్‌లు) సెంచరీలతో మొత్తం మూడు శతకాల మోత మోగింది. తొలిరోజు ఆటలో సీన్ విలియమ్స్ సెంచరీ సాధించాడు. ఓవర్‌నైట్ స్కోరు 4 వికెట్లు నష్టానికి 363 పరుగులతో రెండో రోజు ఆట కొనసాగించిన జింబాబ్వే తొలి ఇన్నింగ్స్‌లో 135.2 ఓవర్లలో బారీగా 586 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. 2001లో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టులో జింబాబ్వేచేసిన 9 వికెట్ల నష్టానికి 563 పరుగుల స్కోర్ ఇప్పటి వరకూ అత్యధిక పరుగులు కాగా, ఇప్పుడు దాన్ని సవరించింది. ఓవర్‌నైట్ బ్యాటర్లలో విలియమ్స్ ఎంతోసేపు నిలువలేదు. ఇర్విన్ తర్వాత వచ్చిన బెనెట్‌తో ఇన్నింగ్స్‌ను నడిపించాడు. ఈ క్రమంలో ఇద్దరు సెంచరీలు పూర్తిచేసుకున్నారు. టెయిలెండర్లు న్యూమన్ న్యామ్‌హురీ (26; 2 ఫోర్లు, 1 సిక్స్), ముజరబని (19; 1 ఫోర్, 1 సిక్స్) చేసిన పరుగులతో జింబాబ్వే అత్యధిక స్కోరు సాధించింది. అఫ్ఘానిస్థాన్ బౌలర్లలో ఘజన్ఫర్ 3, నవీద్ జద్రాన్, జహీర్ ఖాన్, జియావుర్ రహ్మాన్ తలా 2 వికెట్లు తీశారు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన అఫ్ఘానిస్థాన్ ఆట ముగిసే సమయానికి 30 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 95 పరుగులు చేసింది. ఓపెనర్లు సిదిఖుల్లా అతల్ (3), అబ్దుల్ మాలిక్ (23; 1 ఫోర్) నిష్క్రమించగా, రహ్మా త్ షా (49 బ్యా టింగ్; 5 ఫోర్లు, 1 సిక్స్), కెప్టెన్ హష్మతుల్లా షాహిది(16 బ్యాటింగ్; 3 ఫోర్లు) క్రీజులో ఉన్నారు. అఫ్ఘాన్ ఇంకా 491 పరుగులు వెనుకబడిఉంది.

## వాణిజ్యం


## బంగారానికి పెరిగిన డిమాండ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** నిఫ్టీ, ఎస్‌అండ్ పీ 500 ఇండెక్స్ కంటే ఎక్కువ రాబడి ఈ ఏడాది బంగారం అందించింది. మార్కెట్ నిపుణుల లెక్కల ప్రకారం దాదాపు 27 శాతం రాబడితో ఈ ఏడాదిని ముగించనుంది. బంగారం వినియోగం పెరగడంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న భౌగోళిక పరిస్థితులు దీనికి కారణంగా చెప్పవచ్చు. 2024వ సంవత్సరం బంగారానికి బాగా కలసి వచ్చింది. మరి 2025లో ఈ మార్కెట్ మరింత పెరగవచ్చనే అంచనాలు నెలకొన్నాయి. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత ఊహించిన విధంగానే డాలర్ బలపడింది. దీంతో నవంబర్ నుంచి బంగారానికి కొంతమెరుపువచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలోని మూడో త్రైమాసికంలో బులియన్ మొత్తం డిమాండ్ వంద బిలియన్ డాలర్లను దాటింది. 2010 తర్వాత 2024లోనే బంగారం ధర బాగా పెరిగింది. ఈ లోహానికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. దానికి పలుకారణాలున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా కొన్ని దేశాలలో యుద్ధాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఒక దేశంపై మరొకటి దాడులు చేసుకుంటున్నాయి ఇజ్రాయెల్ - ఇరాన్, ఉక్రెయిన్ - రష్యాల మధ్య జరుగుతున్న యుద్ధాలతో భయాందోళనలు కలుగుతున్నాయి. అలాగే సిరియాలో బషర్ అల్ అసద్ పాలన పతనంతో రాజకీయ గందరగోళం నెలకొంది. ఇలాంటి సమయంలో బంగారంపై పెట్టుబడులు పెట్టడమే సురక్షితమని ప్రజలు భావిస్తున్నారు. వివిధదేశాలకు చెందిన సెంట్రల్‌బ్యాంకులు ఈ యేడాది బంగారాన్ని బాగా కొనుగోలు చేశాయి. అలాగే యూఎస్ ఫెడరల్ రిజర్వ్ బ్యాంకు రేటు తగ్గింపులు కూడా బంగారాన్ని ఆకర్షణీయంగా మార్చాయి. ద్రవోల్బణం నుంచి రక్షణ కోరుకునే పెట్టుబడిదారులు బంగారం కొనుగోలుకు ఆసక్తి చూపారు. ఈ యేడాది అక్టోబర్ 30వ తేదీన బంగారం ఔన్సు ధర ఆల్ టైమ్ గరిష్ట స్థాయి 2788.54 డాలర్లకు చేరింది. వచ్చే యేడాది ఈధర మరింత పెరుగుతుందనే అంచనాలు ఉన్నాయి. 2025 డిసెంబర్ నాటికి 30,000డాలర్లకు చేరుతుందని చెబుతున్నారు. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (డబ్ల్యూజీసీ) అంచనాల ప్రకారం, ఆసియాలోని ఈక్విటీలు, రియల్‌ఎస్టేట్ నుంచి వచ్చే యేడాది బంగారానికి పోటీ ఎదురవుతుంది.



## మార్కెట్‌కు తొలి ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ కారు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్స్ వచ్చే యేడాది జనవరిలో తన ప్రీమియం ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ కారు సైబర్ స్టర్‌ను విడుదల చేయడానికి సన్నాహాలు పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో ఈ కారు ప్రత్యేకతలు, ఫీచర్లను వెల్లడించింది. మంచి డ్రైవింగ్ అనుభూతి కలిగేలా కొత్త కారును రూపొందించారు. దీని పనితీరు, పరిధి. ఇతర అంశాల గురించి తెలుసుకుందాం. దేశంలోనే అత్యంత ఖరీదైన ఎలక్ట్రిక్ కారుగా సైబర్ స్టర్ ఎంజీ ఉంటుందని భావిస్తున్నారు. ఇప్పటికే ఈకంపెనీ నుంచి జేఎస్ ఈవీ, కామెట్ ఈవీ, విండ్సర్ ఈవీ కార్లు విడుదలైన సంగతి తెలిసిందే. వీటి జాబితాలో కొత్తగా సైబర్ స్టర్ చేరనుంది. దేశంలోని ఎంజీ కంపెనీకి చెందిన డీలర్ షిప్‌ల ద్వారా మాత్రమే ఈ కారు విక్రయాలు జరుగుతాయి. ఇందు కోసం 12 ప్రధాన నగరాల్లో 12 కొత్త, ప్రత్యేకమైన లగ్జరీ షోరూమ్‌లను ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. సైబర్ స్టర్ కార్లను ప్రారంభంలో పరిమిత సంఖ్యలోనే సరఫరా చేస్తారు. ఎంజీ ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ కారు ప్రత్యేకతల విషయానికి వస్తే ఈవీ వెనుక ఐదు లింక్ ఇండిపెండెంట్ సస్పెన్షన్, ఫ్రంట్ డబుల్ విష్ బోన్, ఏరో డైనమిక్ కమ్ బ్యాక్ డిజైన్ తో ఆకట్టుకుంటోంది. అలాగే దేశంలో సీజర్ డోర్లు కలిగిన మొట్టమొదటి ఎలక్ట్రిక్ కారు ఇదే కావడం విశేషం. భద్రత కోసం డ్యూయల్ రాడార్ సెన్సార్లు, యాంటీ పించ్ మెకానిజం ఏర్పాటు చేశారు. ఈ ఓపెన్ టాప్ స్పోర్ట్స్ కారు పొడవు 4,533ఎంఎం, వెడల్పు 1,912 ఎంఎం, ఎత్తు 1,328 ఎంఎం, వీల్ బేస్ 2,689 ఎంఎం ఉంటాయని సమాచారం. ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ కారు ప్రీమియం సెగ్మెంట్‌లో సైబర్ స్టర్ అత్యంత శక్తివంతంగా ఉంటుందని భావిస్తున్నారు. దీనిలో 77 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఏర్పాటు చేశారు. ఇది సన్నగా ఆకట్టుకునేలా ఉంటుంది. దీన్ని ఒక్కసారి పూర్తిగా ఛార్జింగ్ చేస్తే 570 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. కారు ముందు, వెనుక చక్రాలపై డ్యయల్ ఎలక్ట్రిక్ మోటారును అమర్చారు. దీని నుంచి 503 బీహెచ్ పీ శక్తి, 710 ఎన్ఎం టార్కు విడుదల అవుతుంది. గంటకు 200 కిలోమీటర్ల కంటే ఎక్కువ గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు.



## థర్డ్ పార్టీ యాప్స్‌తో చెల్లింపులకు ఓకే!


**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** యూపీఐ లావాదేవీల విషయంలో భారత్ దూసుకుపోతోంది. రోజురోజుకు యూపీఐ చెల్లింపు వ్యవస్థ మరింత మెరుగు పడుతోంది. ఈ యూపీఐ చెల్లింపుల విధానంలో ఆర్బీఐ కీలక మార్పులు చేసింది. ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్ (పిపిఐ)లను అందిస్తున్న కంపెనీల వాలెట్లలో ఉన్న మొత్తాన్ని ఇక నుంచి థర్డ్ పార్టీ మొబైల్ అప్లికేషన్లను వినియోగించి చెల్లింపులు చేసుకునే విధానంమార్పులు చేసింది. ఈ మేరకు ఆర్బీఐ ఓ సర్క్యులర్ జారీ చేసింది. కేవైసీ చేసుకున్న వినియోగదారులు ఈ థర్డ్ పార్టీ యాప్స్ నుంచి లావాదేవీలు చేసుకోవచ్చని ఆర్బీఐ తెలిపింది. సాధారణంగా కొంత డబ్బును ప్రీపెయిడ్ చెల్లింపు సాధనాల్లో (పిపిఐలు) ముందుగా డిపాజిట్ చేయవచ్చు. వాటిని వాలెట్లు లేదా ప్రీపెయిడ్ కార్డులు అని పిలుస్తారు. మీరు వాటి ద్వారా యుపిఐ, ఆన్‌లైన్ లావాదేవీలకు చెల్లింపులు చేయవచ్చు. మీ బ్యాంక్ ఖాతాతో సంబంధం లేకుండా పిపిఐ డబ్బును ఖర్చు చేసుకునే వెలుసుబాటు ఉంటుంది. ప్రస్తుతానికి, ఈ చెల్లింపులను పీపీఐ ప్రొవైడర్ నుండి యూపీఐ ద్వారా చేయవచ్చు. ఇప్పటి నుండి ఈ పీపీఐలను ఏదైనా యూపీఐ యాప్‌కి లింక్ చేసుకుని లావాదేవీలు జరుపుకోవచ్చని ఆర్బీఐతెలిపింది. వాలెట్, యూపీఐ యాప్ వేర్వేరు కంపెనీల యాజమాన్యంలో ఉన్నప్పటికీ, వినియోగదారులు తమ వాలెట్‌లను యూపీఐ యాప్‌కి కనెక్ట్ చేయవచ్చు. అంటే వాలెట్‌లోని మొత్తాన్ని వినియోగదారు ఇతర యూపీఐ అప్లికేషన్‌లలో కూడా ఉపయోగించవచ్చు. ఉదాహరణకు.. మీరు మీఫోన్‌పే, పేటీఎంవాలెట్‌లో ఒక మొత్తాన్ని డిపాజిట్ చేశారని అనుకుందాం. ఇంతకుముందు,కంపెనీలు ఉపయోగించినప్పుడు మాత్రమే ఈ మొత్తాన్ని చెల్లింపుల కోసం ఉపయోగించుకునేందుకు అవకాశం ఉండేది. ఇప్పుడు మీరు మీ ఫోన్‌పే వాలెట్‌లోని డబ్బుతో చెల్లించడానికి ఇతర యుపిఐ యాప్‌లను ఉపయోగించవచ్చు. ఇది డిజిటల్‌గా చెల్లించేటప్పుడు వినియోగదారులకు కొత్త సౌలభ్యాన్ని అందిస్తుంది. ముఖ్యంగా గిఫ్ట్ కార్డ్‌లు, మెట్రో రైల్ కార్డ్‌లు, డిజిటల్ వాలెట్‌లను ఉపయోగించే పీపీఐ వినియోగదారులు మరింత ఉపయోగకరంగా ఉంటుంది.





## వచ్చే యేడాదిలో భారత్ ఎగుమతులకు కొత్త అవకాశాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** భారత్ ఎగుమతులు భవిష్యత్తులో మరింత వేగంగా పెరగనున్నాయని నిపుణులు భావిస్తున్నారు. ముఖ్యంగా అధిక విలువైన మెషినరీ, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో సామర్థ్యాన్ని పెంచుకుంటున్న నేపథ్యంలో అంతర్జాతీయ సవాళ్లను అధిగమించి అవకాశాలను భారత్ అందిపుచ్చుకోగలదని వారు చెబుతున్నారు. ప్రపంచ అనిశ్చితి, ఇతరసంఘర్షణలు ఉన్నప్పటికీ, 2025లో దేశం నుంచి ఎగుమతులు గణనీయంగా పెరగనున్నాయి. వచ్చే నెలలో అమెరికాలో కొత్త ప్రభుత్వం చైనా, మెక్సికో, కెనడాలపై అధిక సుంకాలను విధిస్తే, ఆ అవకాశాలను భారతీయ ఎగుమతిదారులు అందిపుచ్చుకుని ప్రయోజనం పొందవచ్చు. అలాగే రష్యా- ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ప్రయత్నిస్తే ఎర్ర సముద్ర సంక్షోభం ఓ కొలిక్కి రావొచ్చు. తద్వారా రవాణాలో ఉన్న ఇక్కట్లు తొలగుతాయి. ప్రపచం సరఫరా మెరుగుపడి, వ్యాపారులకు షిప్పింగ్ ఖర్చులు తగ్గుతాయి. ఇదే సమయంలో అదనపు సుంకాలు ఎగుమతిదారులపై ప్రభావం చూపుతున్నాయి. భారతీయ వస్తువులపై మన ప్రభుత్వం తరహాలోనే సుంకాలు విధిస్తున్నట్లు ట్రంప్ ధోరణి ఎగుమతి రంగంపై ఒత్తిడి కలిగించవచ్చు. మరో వైపు యూరోపియన్ యూనియన్ గ్రీన్ రెగ్యులేషన్స్, కార్బన్ బోర్డర్ అడ్జస్ట్‌మెంట్ మెకానిజం (సిబిఎఎం),అటవీ నిర్మూలన చట్టాలు కూడా ఎగుమతి ఖర్చుల పెంపు, స్వేచ్ఛావాణిజ్య చర్చలను క్లిష్ట తరం చేయనున్నాయి. అంతర్జాతీయంగా వివిధ సవాళ్ల ఉన్నప్పటికీ అధిక విలువైన రంగాల మద్దతుతో భారత్ ఎగుమతుల రంగంలో తన సత్తాను చాటుందని థింక్ ట్యాంక్ గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్ వ్యవస్థాపకుడు అజయ్ శ్రీవాస్తవ చెప్పారు.





## పిఎం సహాయనిధికి పోటెత్తిన విరాళాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** కోవిడ్ మహమ్మారి తర్వాత పీఎం సహాయనిధికి విరాళాలు పోటెత్తాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో పీఎం సహాయనిధికి రూ.912 కోట్ల విరాళాలు వచ్చాయి.స్వచ్ఛందవిరాళాలుగా రూ.909.64 కోట్లు, విదేశీ విరాళాలుగా రూ.2.57 కోట్లు వచ్చాయి. విరాళాలతో పాటు, వడ్డీ ఆదాయంగా రూ.170.38 కోట్లు కూడా పీఎం కేర్స్‌కు ముట్టాయి. ఇందులో రూ.154 కోట్లు సాధారణ ఖాతాలపై వడ్డీ ద్వారా, విదేశీ విరాళాల ఖాతా నుంచి 16.07కోట్లు వచ్చాయి. ఇంకా రూ.225 కోట్లు రీఫండ్‌ల రూపంలో వచ్చాయి. కేంద్రం సహా ఇతర రాష్ట్రాలు నిర్వహించే ప్రభుత్వ ఆస్పత్రులకు 50 వేల మేడ్ ఇన్ ఇండియా వెంటిలేటర్లు అందజేయడంతో రూ.202 కోట్లు రీఫండ్‌లుగా వచ్చాయి. రూ.439కోట్లు పంపిణీ కాగా.. 2022-23ఆర్థిక సంవత్సరంలో పీఎం సహాయనిధి నుంచి అవసరాలకోసం మొత్తం రూ.439 కోట్లను పంపిణీ చేసింది. పిల్లల కోసం రూ.346 కోట్లు, 99,986 ఆక్సిజన్ కాన్సంట్రేటర్ల సేకరణకు రూ.91,87కోట్లు.. రీఫండ్‌లపై రూ.1.51కోట్లు, ఇతర ఛార్జీలరూపంలో రూ.24 వేలు ఖర్చయ్యాయి. 2022-23 ఆర్థిక సంవత్సరం చివరినాటికి బ్యాలెన్స్‌రూ.6,284 కోట్లుగా ఉంది. ఇది 2021-22 ఆర్థిక సంవత్సరం చివరినాటికిరూ.5,416 కోట్లతోపోలిస్తే 16శాతం ఎక్కువ. 2020-21 చివరినాటికి రూ.7,014 కోట్లు,2019-20 చివరి నాటికి రూ.3,077 కోట్లుగా పీఎం సహాయనిధి ముగింపు బ్యాలెన్స్ ఉంది. మొత్తంమీద పీఎం సహాయనిధికి 2019-20నుండి2022-23వరకు ఇలా నాలుగేళ్లలో మొత్తం రూ.13,605కోట్లు విరాళాలు అందాయి. స్వచ్ఛంద విరాళాలు రూ.13,067 కోట్లు కాగా.. విదేశీ విరాళాలు రూ.538 కోట్లుగా ఉన్నాయి.





## ఈ యేడాదిలో లగ్జరీ కార్ల విక్రయాలు రయ్..రయ్

**ముంబై, డిసెంబరు 28:** దేశంలో లగ్జరీ కార్లపై మోజు పెరుగుతోంది. రూ.50 లక్షలకు పైబడి ప్రీమియం మోడల్ విక్రయాలు ఈ ఏడాది మెరుగైన వృద్ధిని నమోదు చేశాయి. 2024లో గంటకు సగటున ఆరు కార్లు చొప్పున అమ్ముడయ్యాయి. ఐదేళ్ల క్రితం గంటకు రెండు చొప్పున మాత్రమే లగ్జరీ కార్ల అమ్మకాలు జరగ్గా.. నేడు అవి రెండు రెట్లు పెరిగాయి. సంపన్నులు పెరగడం, అభిరుచులు మారడం ఇందుకు కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. దీంతో మరిన్ని కొత్త మోడల్స్‌ను తీసుకొచ్చేందుకు కార్ల కంపెనీల తయారీ ఆలోచన చేస్తోంది. 2020లో దేశీయంగా ప్రీమియం విక్రయాలు 20,500గా నమోదయ్యాయి. 2021లో ఆ సంఖ్య 28,600కు చేరగా, 2022లో 38వేలు, 2023లో 48 వేలుగా నమోదయ్యాయి. 2024లో ఈ సంఖ్య తొలి సారిగా 50వేల మార్కు దాటొచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఇందులో మెర్సిడెస్ బెంజ్ అత్యధిక మార్కెట్ వాటాతో ముందు వరుసలో నిలిచింది. 2024లో సుమారు 20 వేల యూనిట్ల మార్కును అందుకోబోతోంది. ఈ కేలెండర్ సంవత్సరం తొలి 9 నెలల్లోనే 13శాతం వృద్ధితో 14,379 వాహనాలను ఈ సంస్థ విక్రయించింది. బీఎండబ్ల్యూ 5శాతం వృద్ధితో తొలి 9 నెలల్లో 10,556 కార్లను విక్రయించింది. సప్లయ్ చైన్ అవరోధాల మూలంగా ఆడియా ఇండియా సంస్థ.. విక్రయాల్లో 15 శాతం క్షీణత నమోదు చేసింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.